ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
కర్నూలు fb.com/vaartha
Published from Kurnool, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
1-8-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 183 పేజీలు: 10+4 వెల: 6.50


అసెంబ్లీ ఎన్నికల్లోను మనదే విజయం: సోనియా

పూజా ఖేద్కర్‌పై యుపిఎస్‌సి వేటు

5లో

## వలంటీర్ వ్యవస్థ ఇక ప్రక్షాళన

**వేతనం రూ. 10 వేలకు పెంచే దిశలో చర్యలు**

**స్కిల్ డెవలప్‌మెంట్‌పై ప్రభుత్వం దృష్టి**


**విజయవాడ, జులై31,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో వాలంటీర్ల వ్యవస్థను ప్రక్షాళను చేసే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ఎన్డీఎ ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. నూతన తరహాలో వాలంటీర్ల వ్యవస్థను తీసుకుని రావాలని సిఎం చంద్రబాబు అభిప్రాయపడుతున్నారు. ఈ వ్యవస్థను తమ ప్రభుత్వం కొనసాగిస్తుందని, వాలంటీర్ల వేతనాన్ని రూ.10వేలకు పెంచుతూ నిర్ణయం తీసుకుంటామని చంద్రబాబు ఎన్నికల సమయంలో ప్రకటించారు.ఆ నిర్ణయాన్ని అమలు చేసే దిశలో ప్రభుత్వం చర్యలను ప్రారంభించింది.వాలంటీర్ల సేవలను మరింత సమర్ధవంతంగా వినియోగించుకోవాలని చంద్రబాబు సర్కారు భావిస్తోంది. వాలంటీర్ల కెపాసిటీ బిల్డింగ్, స్కిల్ డెవలప్‌మెంట్ మీద ప్రభుత్వం దృష్టి సారిస్తోంది. వాలంటీర్లలో పిజి చేసిన వాళ్లు 5 శాతం ఉండగా, డిగ్రీ చేసిన వాళ్లు 32 శాతం డిప్లొమా చేసిన వాళ్లు 2 శాతం ఇంటర్ పూర్తి చేసిన వాళ్లు 47 శాతం 10 వ తరగతి చదివిన వారు 13 శాతం ఉన్నట్టు గుర్తించారు. వయస్సుల వారీగా చూస్తే 20 నుంచి 25 మధ్యలో వయస్సు ఉన్నవారు 25శాతం 26 నుంచి 30 వయస్సు ఉన్నవారు 34 శాతం 31 నుంచి 35 ఏళ్ల మధ్య 28 శాతం మంది వాలంటీర్లు ఉన్నట్లు తెలిసింది. వాలంటీర్లకు స్కిల్ ట్రైనింగ్ ఇచ్చి సామర్ధ్యాలను పెంచాలని కొత్త సర్కారు ప్రణాళికలను రచిస్తోంది. వాలంటీర్ల స్కిల్స్ పెంచి వీరి ద్వారానే >>2

## పారిశ్రామిక అభివృద్ధికి 5 పాలసీలు

**4 ప్రాంతాల్లో కొత్త పారిశ్రామిక క్లస్టర్లు**

**గత ప్రభుత్వ విధానాలతో పరిశ్రమలు తిరోగమనం**

**ప్రోత్సాహకాలు పెంచే యోచన: సిఎం చంద్రబాబు**



**విజయవాడ,జులై31,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రాన్ని పారిశ్రామీకరణ దిశలో బలపర్చేందుకు అయిదు నూతన పాలసీలకు రూపకల్పన చేస్తున్నట్లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. 4 ప్రాంత్రాలల్లో కొత్త ఇండస్ట్రీయల్ క్లస్టర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు.పరిశ్రమల శాఖపై సిఎం చంద్రనాయుడు సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో గత పదేళ్లకాలంలో పెట్టుబడుల కోసం వివిధ సంస్థలతో ఒప్పందాలు చేసుకోన్నట్లు సమావేశంలో సిఎం చంద్రబాబు వెల్లడించారు.తెలుగుదేశం ప్రభుత్వం గతంలో అధికారంలో ఉన్న సమయంలో రూ.15లక్షల కోట్లు పెట్టుబడులపై ఒప్పందాలు చేసుకున్నామన్నారు.తమ ప్రభుత్వం అనంతరం వచ్చిన ప్రభుత్వం అనుసరించి విధానాల కారణంగా పారిశ్రామికవేత్తలు వెనక్కి వెళ్లిపోయారన్నారు. పారిశ్రామిక వేత్తలను ఇబ్బందులు పెట్టడం,. రాజకీయ వేధింపులుకు గురి చేయడంతో చాలా కంపెనీలు పెట్టుబడుల ఒప్పందాలను రద్దు చేసుకున్నాయన్నారు. కొత్త కంపెనీలు కుడా రాలేదని సిఎం తెలిపారు. మళ్లీ పారిశ్రామిక వేత్తల్లో నమ్మకం కలిగించాల్సిన అవసరం ఉందన్నారు.పారిశ్రామిక అవసరాల కోసం తీసుకున్న భూములను కుడా ఇతర అవసరాలకు వినియోగించారని సిఎం చంద్రబాబుకు సమావేశంలో అధికారులు వివరించారు.
వివిధ ప్రాంతాల్లో పరిశ్రమల కోసం సేకరించిన భూముల్లో 1,382 ఎకరాలను ఇళ్ల స్థలాల కోసం అంటూ తీసుకున్నారన్నారు.పేదలకు ఇచ్చేందుకు అవసరమైన స్థలం సేకరించి ఇవ్వాల్సి ఉండగా, పరిశ్రమలకు ఇచ్చే స్థలాలు ఇచ్చారని వివరించారు. పరిశ్రమలకు ప్రోత్సాహకాల కోసం గత తెలుగు దేశం ప్రభుత్వ హయాంలో 66శాతం ప్రోత్సాహకాలు ఇచ్చే అంశాన్ని పరిశీలిద్దామన్నారు.తద్వారా పెట్టుబడులకు ఆస్కారం ఏర్పడుతుందని అభిప్రాయపడ్డారు. 2014-19 కాలంలో 54 ఇండస్ట్రియల్ పార్కుల ద్వారా 14,125 ఎకరాలు అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు.2019-2024 మధ్య కేవలం 31 పార్కులు అందుబాటులోకి తెచ్చారన్నారు. ఇలాంటి పరిణామాలతో పారిశ్రామికవేత్తలు,పెట్టుబడిదారుల నమ్మకం కోల్పోయారని సిఎం అన్నారు. ఇప్పటికే పనులు ప్రారంభించిన ప్రాజెక్టులను వేగవంతం >>2

## రోడ్ల అభివృద్ధికి ప్రైవేటు భాగస్వామ్యం



**బిఒటి, పిపిపి పద్ధతిలో నిర్మాణానికి చర్యలు**


**తొలుత రద్దీ అధికంగా ఉండే రోడ్ల అభివృద్ధి**

**12,592 కి.మీ మేర రోడ్ల పునరుద్ధరణ అవసరం: సిఎం చంద్రబాబు**

**విజయవాడ, జులై31 ,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో రహదారుల అభివృద్ధి అన్ని విధాలుగా చర్యలు చేట్టాలని నిర్ణయం తీసుకున్నామని సిఎం చంద్రబాబునాయుడుస్పష్టం చేసారు.ఈ దిశలో ప్రైవేటు భాగస్వామ్యాన్ని తీసుకోవాలనుకుంటున్నామని, అంటే బివోటి , పిపిపి తదితర పద్దతుల్లో రోడ్లు నిర్మించాలని భావిస్తున్నట్లు తెలిపారు. వాహన రద్దీ అధికంగా ఉన్న రాష్ట్ర రహదారుల విస్తరణ, పునరుద్ధరణపై కూటమి ప్రభుత్వం దృష్టి సారించింది. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్య విధానంలో విస్తరించడంపై కసరత్తు చేస్తోందన్నారు. రహదారులు, భవనాల శాఖపై సిఎం చంద్రబాబు సమక్షంలో జరిగిన సమీక్షలో రాష్ట్ర రహదారుల అభివృద్ధికి ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు.
రాష్ట్రవ్యాప్తంగా 12,592 కి.మీ. మేర రాష్ట్ర రహదారులు ఉన్నాయి. వీటిలో ఏటా సగటున 2,500 కి.మీ మేర పునరుద్ధరణ చేయాలి. అంటే గత ఐదేళ్లలో కలిపి మొత్తం 12,592 కి.మీ, మేర పునరుద్ధరణ జరగాల్సి ఉంది. వైఎస్సార్సీ ప్రభుత్వం ఒక్క ఏడాది మాత్రమే 2,329 కి.మీ మేర పునరుద్ధరణ చేసి చేతులు దులిపేసుకుంది. ఇందుకు రూ.2 వేల కోట్ల బ్యాంకు రుణం తీసుకోగా దానిని చెల్లించేందుకు పెట్రోల్, డీజిల్‌పై లీటరుకు రూపాయి చొప్పున రహదారి అభివృద్ధి సెస్ విధించింది. ఈ రూపంలో ఏటా రూ.600 కోట్ల చొప్పున 2021 నుంచి వాహనదారులపై భారం వేసింది. గత ప్రభుత్వంలా కాకుండా ఆయా రహదారులను క్రమం తప్పకుండా ఏటా రెన్యువల్ చేయాలని కూటమి ప్రభుత్వం >>2

## రాష్ట్రంలో తగ్గిన నిత్యావసరాల ధరలు

**- మంత్రి నాదెండ్ల మనోహర్**



**విజయవాడ,జులై31,ప్రభాతవార్తప్రతినిధి:** నిత్యావసర వస్తువుల ధరలను అదుపులో తీసుకుని వచ్చేందుకు ఎపి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.బియ్యం, కందిపప్పు,స్టీమ్ బియ్యం ధరలను మరో దఫా తగ్గించాలని నిర్ణయించింది. ఈ మేరకు పౌరసరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ కీలక ప్రకటన చేసారు. బహిరంగ మార్కెట్లో కిలో కంది పప్పు రూ.160 ఉండగా, ఆ ధరను రూ.150కి తగ్గిస్తున్నట్లు మంత్రి స్పష్టం చేసారు.బియ్యం ధరను రూ.48 నుంచి రూ.47కి స్వల్పంగా తగ్గిస్తున్నట్లు తెలిపారు.తగ్గించిన ధరలను వెంటనే అమలులోకి వచ్చే విధంగా జిల్లాకలెక్టర్లు.జాయింట్ కలెక్టర్లు, >>2



బుధవారం పవన్ కల్యాణ్‌ను సన్మానిస్తున్న అటవీశాఖాధికారులు

## ఉపాధి హామీ పథకం పనిదినాలు పెంపు

**- డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్**

**విజయవాడ, జులై31, ప్రభాతవార్తప్రతినిధి:** ఉపాధి పథకం పరిధిలో అదనపు పనిదినాలు అమలు చేసేందుకు కేంద్రం అంగీకరించిందని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రత్వశాఖలను నిర్వహిస్తున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి పంపిన ప్రతిపాదన మేరకు 2024-25 ఆర్థిక సంవత్సరానికి గానూ లేబర్ బడ్జెట్‌ను 21.50 కోట్ల పనిదినాలకు పెంచడానికి కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ అంగీకరించిందని తెలిపారు. పెరిగిన పని దినాలవల్ల ఉపాధి హామీ పథకంలో పనిచేసే 54 లక్షల కుటుంబాలకు లబ్ధి చేకూరనుందని ఆయన చెప్పారు. లేబర్ మొదటి విడతగా 15 కోట్ల పని దినాలు మంజూరు చేయగా అవి జూన్ నెలాఖరుకే పూర్తయ్యినందున అదనపు పని దినాల కోసం ఈ ప్రతిపాదనలు పంపామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. ఢిల్లీలో కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఈ ప్రతిపాదనను అంగీకరించారని ఉపముఖ్యమంత్రి పవన్ తెలియజేస్తూ, ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి, కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.అదే విధంగా ఇప్పటి వరకు కూలీలకు చెల్లించాల్సిన బకాయిలను సత్వర విడుదలకు సమ్మతించారని ఉపముఖ్యమంత్రి పవన్ తెలిపారు. గ్రామీణాభివృద్ధిలో భాగంగా రోడ్లు అభివృద్ధికి ప్రాధాన్యతను ఇస్తున్నట్లు తెలిపారు.పవన్ కల్యాణ్‌ను నేడు అటవీశాఖ అధికారుల సంఘం కలుసుకుంది. వారు ఆయనను ఘనంగా సత్కరించారు.

## ఓటాన్ బడ్జెట్‌ను ఆమోదించిన గవర్నర్

**వివిధ రంగాలకు రూ. 1.29 లక్షల కోట్ల పద్దు**



**విజయవాడ, జులై31,ప్రభాతవార్తప్రతినిధి:** ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఆమోదించారు. ఆ మేరకు రూ.1.29లక్షల కోట్లతో ఓటాన్ అకౌంట్ బడ్జెట్ గవర్నర్ ఆమోదం తెలిపారు. నాలుగు నెలల కాల పరమితితో ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ఆర్డినెన్సు జారీ చేసారు.కొత్త ప్రభుత్వం వచ్చినందున పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టడానికి మరికొంత సమయం అవసరం అని గెజిట్‌లో పేర్కోన్నారు. ఆర్థికశాఖ,ఇతర శాఖలతో ఇంకా సమన్వయం చేసుకోవాల్సిన అవసరం ఉందని గెజిట్‌లో స్పష్టం చేసారు.40 విభాగాలకు సంబంధించి డిమాండ్లతో కూడిన బడ్జెట్ ఆర్డినెన్స్ జారీ చేసారు.మొత్తం 1.29లక్షల కోట్లు బడ్జెట్ ఆర్డినెన్సు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ జారీ చేసారు.ఆర్థిక సంవత్సరంలో వరుసగా రెండు సార్లు ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ఆర్డినెన్సు జారీ చేయడం విశేషం. 40 >>2

## కేబినెట్ భేటీ 7కు వాయిదా

**విజయవాడ, జులై31,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి మంత్రివర్గ సమావేశం ఆగస్టు7న నిర్వహించనున్నారు. మొదట ఈ సమావేశాన్ని ఈ నెల 2వ తేదీన నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు.అయితే తప్పని పరిస్థితుల్లో వాయిదా వేసారు.అయితే రేపు పెన్షన్లు పంపిణీకి సిఎం చంద్రబాబు సత్యసాయి జిల్లాకు వెళ్తున్నారు. ఉదయం 11గంటలకు సిఎం చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలోని మొదటి బ్లాక్‌లో ఈ సమావేశం జరుగుతుంది.ఈ సమావేశంలో మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, కేంద్ర ఆర్థికప్రణాళికలో రూ.15 వేలకోట్లు నిధులకేటాయింపు, అమరావతి, పోలవరం, ఇసుక,మద్యం పాలసీలు ఇతరంశాలపై లోతుగాచర్చించి కీలక నిర్ణయాలుతీసుకునే అవకాశం ఉంది.మంత్రి మండలి సమావేశం దృష్ట్యా ఆయా శాఖలనుంచి కీలక సమాచార దస్త్రాలను పంపించాలని ఎపి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ ఆదేశించినట్లు సమాచారం

## ఎటుచూసినా రోదనలే.. బాధితుల వేదనలే



**గుండె పగిలే గోడు.. బండల కింద పగిలిన గూడు..**

**200 దాటిన వయనాడ్ మృతులు**

**మరో 225 మంది ఆచూకీ గల్లంతు**

**సహాయక చర్యల్లో కేంద్ర, రాష్ట్ర బృందాలు**

**త్రివిధ దళాల సిబ్బంది కూడా రంగంలోకి**

**వయనాడు, జులై 31:** కొండచరియలు విరిగిపడిన వయనాడుజిల్లాలోని మూడు ప్రాంతాల్లో సహాయక చర్యలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఓపక్క మరికొన్ని రోజులపాటు భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణశాఖ హెచ్చరికలు ఉన్నప్పటికీ ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, వాయుసేన, ఆర్మీ, నావికాదళాలకు చెందిన సిబ్బంది రంగంలోకి దిగి సహాయక చర్యలను ముమ్మరంచేసారు. ఇప్పటివరకూ 190 మంది చనిపోయినట్లు ప్రభుత్వం అదికారికంగా ప్రకటించింది. మరో 225 మంది ఆచూకీ తెలియడంలేదని తేల్చింది. ఆర్మీ సిబ్బంది సహాయక చర్యల్లో ఇప్పటివరకూ వెయ్యి మందిని రక్షించి సురక్షిత స్థావరాలకు తరలించారని రాష్ట్రప్రభుత్వం ప్రకటించింది. 2018 వరదల తర్వాత ఇదే అత్యంత దారుణ మైన పరిస్థితి అని భారీ ప్రకృతి విలయం అని తేల్చి చెప్పింది. 2018 వరదల్లో >>2



## విజయనగరం జిల్లాలో హోంగార్డ్ ఘాతుకం

**ప్రేమికుల్ని బెదరించి ప్రియురాలిపై అత్యాచారం**

**వన్ టౌన్ ఎస్ఐ నంటూ బెదరింపులు**

**కేసు నమోదు చేసిన పోలీసులు**

**నెల్లిమర్ల (విజయనగరం జిల్లా) జులై 31 ప్రభాతవార్త :** విజయనగరం జిల్లా నెల్లిమర్ల మండల పరిధిలో దారుణం జరిగింది.జిల్లాలోని బొండపల్లి పోలీస్ స్టేషన్‌లో హోంగార్డుగా పనిచేస్తున్న ఎం.సురేష్ ఒంటరిగా ఉన్న ప్రేమికులను బెదిరించి యువతిపై అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ సంఘటన మంగళవారం మద్యాహ్నం జరగ్గా, సదరు బాధిత యువతి బుధవారం ఉదయం నెల్లిమర్ల పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు విజయనగరం డిఎస్‌పి ఆర్.గోవిందరావు దర్యాప్తు ప్రారంభించారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. జిల్లాకు చెందిన ఓ యువతి (22) తన ప్రియుడితో కలిసి విజయనగరం రూరల్ మండల పరిధిలోని కొండకరకాం గ్రామ పొలిమేరల్లోనికి వెళ్లారు. గ్రామానికి దూరంగా జనసంచారం లేని ప్రాంతంలో వారు ఉండడాన్ని గమనించిన బొండపల్లి పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న హోంగార్డు సురేష్ వారిని వెంబడించి దగ్గరకు వెళ్లి వారిని బెదిరించాడు. తాను విజయనగరం వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ ఎస్ఐనని చెబుతూ వారిని బెంబేలెత్తి ంచినట్లు పోలీసులు తెలిపారు.ఆయన బెదిరింపులకు భయపడిన సదరు యువకుడు అక్కడి నుంచి వెళ్లి పోగా, ఆ యువతిని నమ్మించి తన >>2



శిథిలాలనుంచి మృతదేహాలను వెలికి తీస్తున్న దృశ్యం

# బాధితుల వేదనలే

>> ఆనాడు సుమారు 500 మందికిపైగా మృతిచెందారు. ఇప్పటికీ పలువురు బురదలోను, కూలిపడిన ఇళ్ల శిథిలాలకింద చిక్కుకుని ఉన్నట్లు తేలింది. విలయం జరిగిన రోజు చీకటికారణంగాను, తీవ్రస్థాయి వాతావరణ ప్రతికూలతవల్ల నెమ్మదించినా బుధవారం ముమ్మరంగా గాలింపు చర్యలుచేపట్టారు. అదేవిధంగా కేంద్ర మంత్రి కురియన్ దెబ్బతిన్న వాయనాడు జిల్లాలోని మూడు ప్రాంతాల్లోను పర్యటించారు. కూలిపోయిన ఇళ్లలో వివిధ రకాలుగా పడి ఉన్న మృతదేహాలు గాలింపు సిబ్బందిని పలకరిస్తున్నాయి. ముండక్కై శివారు ప్రాంతంలో ఎక్కడ చూసినా ఇదే మృతదేహాల పరిస్థితి. ముండక్కయి, చూరల్‌మల, అత్తమల, నూల్‌పుజా ప్రాంతాల్లో ఇప్పటికీ దెబ్బతిన్న ప్రాంతాల్లోసహాయక చర్యలు కొనసాగుతూనే ఉన్నాయి. ఇప్పటికీ కొన్ని ప్రాంతాల్లో కొండచరియలు పడుతున్నట్లు అధికారులు చెపుతున్నారు. కూలిపోయిన చెట్లను తొలగిస్తూ పూర్తిగా శిథిలం అయిన గ్రామాల్లోని మృతదేహాలను వెలికితీసే పనిలో సిబ్బంది నిమగ్నం అయ్యారు. బాధితులు, మృతులు చనిపోవడానికి కారణం కొండచరియలు కూలిన సమయంలో ఎక్కువమంది గాఢనిద్రలోనే ఉన్నారు. అందువల్లనే ఎక్కువ మందిమరణానికి కారణం అయింది. చెట్లు కూలి పడ్డాయి. పెద్దపెద్ద బండరాళ్లు కిందికి దొర్లుకుంటూ వచ్చి ఇళ్లపై పడినట్లు ప్రత్యక్ష సాక్షులు చెపుతున్నారు. ఇరువఝింజి నదికి భారీ వరదలు సంభవించాయి. అనేక ఇళ్లల్లోనికి వరదనీరు చేరడం మరోవైపునుంచి చెట్లుకూలి ఇళ్లపై పడటం వంటి సంఘటనలతో ఆప్రాంతం మొత్తం స్మశానంగా మారిపోయింది. దైవమందిరాలు, మసీదులు అన్నీ కూడా నీటమునిగాయి. స్కూలుభవనం తీవ్రంగా దెబ్బతిన్నది. మొత్తం 45 సహాయక శిబిరాలు ఏర్పాటుచేసారు. వాయనాడులో ఉన్న శిబిరంలో 3069 మంది తలదాచుకుంటున్నారు. వాయనాడు, ఇడుక్కి, త్రిశూరు, పాలక్కడ్, మాలప్పురం, కోజికోడ్, కన్నూరు, కాసర్‌గాడ్‌జిల్లాలకు ఒకమోస్తరునుంచి భారీ వర్షాలు కురుస్తాయని ఆరెంజ్ హెచ్చరికలు జారీ అయ్యాయి. ఉత్తర కేరళలోని సతత హరితారణ్యాలతో అలరారే ఈ వాయనాడు జిల్లా ఇపుడు భారీ వర్షాలు వరదలకు అతలాకుతలం అయింది. మొత్తం 8.17 లక్షలమందికిపైగా ఉన్న ప్రజలకు ఇపుడు ఇళ్లులేక నిరాశ్రయులయ్యారు. దేశీయ గిరిజన కులాలకు చెందినప్రజలు ఎక్కువ ఉంటారు. తేయాకు, యాలకులు, రబ్బరుతోటల్లో పనిచేసే దినసర కూలీ కుటుంబాలు ఎక్కువమంది ఉంటారు. చూరల్‌మలలో జరిగిన కొండచరియలు విరిగిపడిన సంఘటనలో ఇపుడు సహాయక కార్యక్రమాలు మరింత ముమ్మరంచేసారు. బాధితులను కోజికోడ్, తలశ్శేరి ఆసుపత్రులకు తరలించారు.

కేంద్రమంత్రి కురియన్‌తోపాటే రెవెన్యూ మంత్రి కె.రాజన్, మంత్రులు మహ్మద్ రియాస్, ఎకె శశీంద్రన్, వి అబ్దుల్‌రహిమాన్, కె.కృష్ణకుట్టి, జిఆర్ అనిల్, రామచంద్రన్ కందనప్పల్లి, ఒఆర్ కెలు, ప్రత్యేక అధికారులు ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలకు మార్గనిర్దేశనంచేస్తున్నారు. ఈ మొత్తం పునరావాస సహాయక కార్యక్రమాలకు ప్రత్యేక అధికారిగా శీరం సాంబశివరావు నియమితులయ్యారు. చూరల్‌మల టెలిఫోన్ ఎక్చేంజి పరిధిలో నాలుగు కిలోమీటర్ల విద్యుత్ వైర్లు దెబ్బతిన్నట్లు అధికారులుప్రకటించారు. చూరల్‌మల, ముండక్కై ప్రాంతంలోప్రాథమిక అంచనాలకే మూడు కోట్ల విలువైన విద్యుత్‌వైర్లు దెబ్బతిన్నాయి. 3.5 కిలోమీటర్ల హైటెన్షన్ వైర్లు ఎనిమిది కిలోమీటర్లమేర లోటెన్షన్ వైర్లుదెబ్బతిన్నట్లు అధికారులు గుర్తించారు. వెయ్యి కుటుంబాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. మెప్పాడి ప్రభుత్వ ఆసుపత్రికి మాత్రం అత్యవసర విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. పునరావాస శిబిరాల్లో ఇప్పటివరకూ 7093 మంది ఆశ్రయం పొందుతున్నారు. మొత్తం 1726 కుటుంబాలు దెబ్బతిన్నాయి.

# 5 పాలసీలు

>> చేయాలని సిఎం చంద్రబాబు అన్నారు. తద్వారా ఏడాది కాలంలో రూ.లక్షకోట్లు పెట్టుబడులకు సంబంధించిన ప్రాజెక్టులు పూర్తి చేసి 1,36,260 మందికి ఉపాధి కల్పించాలన్నారు. ఉమ్మడి కృష్ణా జిల్లా మల్లవల్లి పారిశ్రామిక వాడలో భూములు రేట్లు తగ్గించి పెట్టుబడులకు ఊతం ఇవ్వాలని సిఎం చంద్రబాబు ఆదేశించారు. వైఎస్సార్సీ ప్రభుత్వం దీన్ని పూర్తిగా వివాదాల్లో నెట్టేసి నిర్వీర్యం చేసిందని సిఎం చంద్రబాబు అన్నారు. వచ్చే 100రోజుల్లో కొత్తగా 5 పాలసీలు తీసుకు రావాలని సిఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. నూతన ఇండస్ట్రియల్ పాలసీ, ఎంఎస్ఎంఇ పాలసీ. ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ, ఎలక్ట్రానిక్ ఐటీ అండ్ క్లౌడ్ పాలసీ, టెక్స్‌టైల్ పాలసీలు తీసుకుని రావాలన్నారు. అత్యుత్తమ పాలసీల ద్వారా పెట్టుబడుల ఆకర్షణకు అనువైన వాతావరణం కల్పించాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రాన్ని గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ ఎనర్జీ హబ్‌గా చేయాలనే లక్ష్యంతో పాలసీలు రూపొందించాలని అన్నారు. అదే విధంగా కొత్తగా నాలుగు పారిశ్రామిక కొత్తగా నాలుగు పారిశ్రామిక క్లష్టరుపై ప్రతిపాదనలు సిద్ధంచేసి కేంద్ర అనుమతులు పొందాలన్నారు. కుప్పం, మూలపేట, చిలమత్తూరు, దొనకొండ లేదా పామూరులో కొత్త క్లస్టర్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ మేరకు ప్రక్రియ ప్రారంభించాలని సిఎం చంద్రబాబు ఆదేశించారు. ఆయా క్లస్టర్లలో ఎలక్ట్రానిక్స్, ఫార్మా, ఫుడ్ ప్రాసెసింగ్, హార్డ్‌వేర్ సంస్థల ఏర్పాటుకు కృషి చేయాలని సిఎం చంద్రబాబు అన్నారు. కృష్ణపట్టణం, నక్కపల్లి, ఒర్వకల్లు, కొపర్తినోడ్స్ ప్రోగ్రెస్‌పై ముఖ్యమంత్రి చర్చించారు. నక్కపల్లిలో రూ.11,542 కోట్లుతో ఏర్పాటు చేసే బల్క్ డ్రగ్ పార్క్, రూ.60వేల కోట్లుతో ఏర్పాటు అయ్యే ఎన్‌టిపిసి గ్రీన్ హైడ్రోజన్ హబ్, ప్రస్తుతం చర్చలు జరుపుతున్న బిపిసిఎల్ ప్రాజెక్టుల స్థితిగతులపై అధికారులతో సిఎం చంద్రబాబు సమీక్షించారు.

# హోంగార్డ్ ఘాతుకం

>> ద్విచక్ర వాహనం ఎక్కించుకుని నెల్లిమర్లలో దించుతానని చెప్పి నెల్లిమర్లలో దించకుండా నెల్లిమర్ల దాటుకుని రామతీర్థం రూట్‌లోని టొంపలపేట గ్రామ సమీపంలో తుప్పల్లోనికి తీసుకుని వెళ్లి అత్యాచారానికి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. అత్యాచారం తర్వాత తిరిగి సదరు బాధిత యువతిని నెల్లిమర్ల తీసుకుని వచ్చి ద్విచక్ర వాహనంలో దించేసి ఈ వివరాలను రహస్యంగా ఉంచాలని లేదంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని మరో సారి హెచ్చరించాడు. దీంతో ఆమె తన స్వగ్రామానికి వెళ్లిపోయింది. బుధవారం ఉదయం ఈ సంఘటన వివరాలను తన ప్రియుడికి చెప్పడంతో వారిద్దరు కలిసి నెల్లిమర్ల పోలీస్ స్టేషన్ వచ్చి పిర్యాదు చేశారు. విషయం తెలుసుకున్న విజయనగరం డీఎస్పీ ఆర్.గోవిందరావుతో పాటు భోగాపురం రూరల్, దిశ పోలీస్ స్టేషన్ సిఐలు బివి వెంకటేశ్వరరావు, నాగేశ్వరరావు కేసు దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో నెల్లిమర్ల, పూసపాటిరేగ, డెంకాడ, దిశ పోలీస్ స్టేషన్ ఎస్ఐలు డి.రామగణేష్, సన్యాసినాయుడు, శ్యామలాదేవి సహకరిస్తున్నారు. నిందితుడు సురేష్ స్వస్థలం నెల్లిమర్ల మండలం చంద్రంపేట గ్రామం.

**ఆ హోంగార్డును విధుల నుంచి శాశ్వతంగా తొలగిస్తాం!: జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్**

మానభంగానికి పాల్పడిన హోంగార్డును విధుల నుంచి శాశ్వతంగా తొలగిస్తామని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ స్పష్టం చేశారు. నెల్లిమర్ల పీఎస్‌లో నమోదైన కేసుపై ఆయన తీవ్రంగా స్పందించారు. ఈమేరకు ఆయన బుధవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ ఈకేసుకు సంబంధించి దర్యాప్తులో భాగంగా పోలీసు అధికారులు, క్లూస్ టీం సంఘటనా స్థలానికి వెళ్లి కొన్ని సాంకేతిక పరమైన ఆధారాలు సేకరించాయని తెలిపారు. ఈ కేసులో నిందితుడైన హోంగార్డును ఇప్పటికే అరెస్టు చేశామని, రిమాండుకు తరలిస్తున్నామని తెలిపారు. ఈ కేసును ప్రాధాన్యతాంశంగా తీసుకుని త్వరలోనే అభియోగ పత్రం దాఖలు చేయడంతో పాటు నిందితుడికి శిక్ష పడేవిధంగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అనైతిక చర్యలకు పాల్పడినా, బాధ్యతా రహితంగా వ్యవహరించినా కఠిన చర్యలు తప్పవని ఎస్పీ వకుల్ జిందాల్ స్పష్టం చేశారు.

# ఆమోదించిన గవర్నర్

>> విభాగాలకు చెందిన డిమాండ్లు, గ్రాంట్లుకు ఆమోదం వచ్చే విధంగా ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ఆర్డినెన్సు జీఓ జారీ చేసింది. అన్న క్యాంటీన్ల నిర్మాణం, రోడ్లు మరమ్మత్తులు సహా కొన్ని అత్యవసర విభాగాలకు బడ్జెట్‌లో కేటాయింపులు చేయనున్నారు. రోడ్లు మరమ్మత్తులకు రూ.1100 కోట్లు మేర ఖర్చు అవవుతుందని అధికారులు అంచనా వేసారు. ఆగస్టు 15 నుంచి అన్నా క్యాంటీన్లు ప్రారంభించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతుంది.

కొన్ని కీలక పథకాలకు మ్యాచింగ్ గ్రాంట్లుకు నిధులు కేటాయించినట్లు సమాచారం. ఆర్థిక పరిస్థితిపై స్పష్టత వచ్చేందుకు మరో రెండు నెలలు సమయం పడుతుందని ప్రభుత్వం భావిస్తోంది. అందువలన సెప్టెంబరులో పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టాలని ప్రభుత్వం అభిప్రాయపడుతుంది.



మిజోరం గవర్నర్ హరిబాబు బుధవారం న్యూఢిల్లీలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌తో భేటీ దృశ్యం

# రాష్ట్రంలో ఒక్క రోజే 10వేల మంది ప్రభుత్వ ఉద్యోగులు పదవీ విరమణ

**విజయవాడ.జులై31,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో 62 ఏళ్ళు నిండటతో బుధవారం ఒక్కరోజే 10వేల మంది ప్రభుత్వ ఉద్యోగులు పదవి విరమణ చేసారు. గత ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులు పదవి విరమణ వయస్సును 60 నుంచి 62 కు పెంచింది. దీంతో జీవో రావడానికి రెండు, మూడు రోజుల్లో రిటైర్ అవుతారనుకున్న ఉద్యోగులకుమంచి ఊరట లభించింది. ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి జూన్ నెల వరకు లభించిన సమాచారాన్ని అనుసరించి 12వేల మంది రిటైర్ అయితే ఏకంగా జూలై నెలాఖరు అంటే నేడు 10వేల మంది రిటైరయ్యారు. వీరి సబ్‌ఆర్డినేట్ సిబ్బంది నుంచి రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులున్నారు. ఇక ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలు ఇతర ప్రభుత్వ విభాగాలు, కార్పోరేషన్‌ల్లో పదవి విరమణ వయస్సు 60గానే ఉంది. వారిలో అత్యధికంగా 2000 వరకు ఉద్యోగులు ఈ రోజు రిటైరైనట్లు సమాచారం.

# మైనింగ్‌లో దారుణాలు: సిఎం చంద్రబాబు

**విజయవాడ,జులై 31,ప్రభాతవార్తప్రతినిధి:** మైనింగ్‌శాఖపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు బుధవారం అధికారులతో సమీక్షను నిర్వహించారు. ప్రతిరోజు ఆయా శాఖ అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్షలు నిర్వహిస్తున్నారు. ఆయన ఇప్పటికే అధికారుల సమావేశంలో స్పష్టం చేసినట్లు ఒక్కోశాఖపై 40 నిమిషాలు దగ్గర దగ్గరగా సమీక్ష నిర్వహిస్తున్నారు. ఈ సమావేశాలో 20నిమిషాలకుపైగా అధికారుల సమాచారాన్ని తీసుకుంటున్నారు. ఈ రోజు పలు సమీక్షలో భాగంగా సీఎం చంద్రబాబు ఐదేళ్ళలో మైనింగ్ శాఖ కార్యకలపాలు, ఆదాయ వ్యవహారాలపై సమీక్షించారు. మైనింగ్ శాఖ ఆదాయం 2014-19 మధ్య 24 శాతం వృద్ధి సాధిస్తే, 2019-24 మధ్య 7శాతం మాత్రమే ఉందని అధికారులు నిర్ధారించారు. ఐదేళ్ళలో ఇసుక తవ్వకాల్లో ప్రైవేటు ఏజెన్సీతో ఒప్పందాలు, తద్వారా జరిగిన అక్రమాలు ,ప్రభుత్వానికి జరిగిన నష్టంపై సమీక్షలో ప్రధానంగా ప్రస్తావనకు వచ్చింది.

ఇసుక తవ్వకాల్లో ప్రైవేటు ఏజెన్సీలు ప్రభుత్వానికి రూ.1,025 కోట్లు చెల్లించలేదని అధికారులు తేల్చారు. దీనిపై కేసులు నమోదు చేసామని ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. మైనింగ్ శాఖలో అస్తవ్యవస్త విధానాల వల్ల తలెత్తిన సమస్యలపై సీఎం చంద్రబాబు అధికారుల నుంచి వివరాలు తీసుకున్నారు.

# ఇక ప్రక్షాళన

>> మరిన్ని సేవలు ప్రజలకు అందించేలా ప్లాన్ చేస్తోంది. పరిమిత సంఖ్యతోనే వాలంటీర్ల వ్యవస్థ కొనసాగించాలని ఎన్డీఏ ప్రభుత్వ యోచిస్తున్నట్లు తెలుస్తోంది, వచ్చే క్యాబినెట్ సమావేశంలో దీనిపై ఒక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ప్రస్తుతం ప్రభుత్వ లెక్కల్లో 1,53,908 మంది వాలంటీర్లు ఉన్నటు తెలిసింది. ఈ ఏడాది మార్చి మే కాలంలో 1,09,192 మంది వాలంటీర్లు రాజీనామా/తొలగింపు జరిగింది. ప్రస్తుతమున్న వారితో నెలకు రూ.10 వేల గౌరవ వేతనం చెల్లించాలంటే ఎంత మేరకు ఖర్చు అవుతుందనే అంశంపై ప్రభుత్వం లెక్కలేస్తోంది. వాలంటీర్ల గౌరవ వేతనం నిమిత్తం ఏటా రూ.1848కోట్ల ఖర్చు అవుతుందని అంచనా వేసినట్లు సమాచారం. రాజకీయాల కతీతంగా ప్రతిభ ఆధారంగానే వాలంటీర్లను ఎంపిక చేయాలని చూస్తోంది. గతంలో ఉన్న వాలంటీర్లను వారి పనితీరుపై ఉన్న నివేదికల ఆధారంగా కొనసాగించాలనే దిశలో ప్రభుత్వం ఉన్నట్లు సమాచారం.

THE GOVERNMENT OF BODOLAND
Results of 31/07/2024
M.R.P. ₹.2/-

SINGAM SERIES Dr No:5
1st Prize Rs.100000/- 823094
2nd Prize Rs.7000/- 67870
3rd Prize Rs.3500/-
02162 05473 15557 32585 38644
40269 42027 43439 61950 72263
4th Prize Rs.200/-
0567 0947 1570 1694 5653
7777 8185 8936 9459 9581
5th Prize Rs.100/-
2362 2928 4311 4824 6006
6059 7737 7786 8944 9181
6th Prize Rs.50/-
0157 1283 3959 5596 7178 8532
0176 1342 4013 5643 7214 8577
0412 1464 4022 5663 7300 8802
0476 1530 4140 5743 7485 8819
0483 1603 4173 5957 7564 8848
0503 2165 4236 5965 7637 8885
0515 2224 4307 5968 7734 9006
0516 2385 4386 6139 7770 9134
0589 2906 4426 6488 7912 9475
0591 2950 4643 6532 7947 9521
0611 3126 4655 6584 7953 9567
0741 3391 4660 6670 8017 9644
0876 3460 4796 6693 8233 9670
0894 3513 4932 6736 8294 9672
0981 3582 5125 6796 8414 9695
1052 3588 5274 6800 8469
1131 3642 5321 6988 8523

KUIL SERIES Dr No:5
1st Prize Rs.100000/- 080665
2nd Prize Rs.7000/- 96240
3rd Prize Rs.3500/-
08080 16971 37110 50662 67564
71475 75347 76616 84932 85089
4th Prize Rs.200/-
0393 1230 1923 2648 5774
6684 8073 8116 9088 9235
5th Prize Rs.100/-
0025 3237 3825 4804 6496
6646 6796 6829 7201 9132
6th Prize Rs.50/-
0303 2244 3358 5304 7243 8599
0512 2314 3493 5376 7265 8608
0534 2438 3632 5507 7370 8618
0619 2526 3695 5529 7442 8651
0844 2684 3738 5544 7478 8677
0954 2740 4039 5628 7536 8773
1063 2754 4636 5700 7591 9044
1070 2781 4682 5811 7623 9107
1224 2784 4729 5918 7716 9391
1352 3033 4883 5938 8039 9450
1445 3072 4908 6477 8078 9454
1604 3094 4958 6591 8185 9525
1609 3131 5003 6725 8347 9691
1799 3167 5035 6915 8498 9927
1960 3177 5069 6937 8508 9948
2091 3241 5145 7069 8556
2124 3257 5228 7188 8596

ROSA SERIES Dr No:5
1st Prize Rs.100000/- 483422
2nd Prize Rs.7000/- 32757
3rd Prize Rs.3500/-
14489 34079 56152 57971 58306
59885 61655 72910 76636 95270
4th Prize Rs.200/-
0934 1432 1492 2732 3009
5431 6648 7083 8209 8294
5th Prize Rs.100/-
1534 1685 3275 3393 4264
4703 6302 7094 7159 7595
6th Prize Rs.50/-
0208 1538 3640 4926 7291 8720
0378 1576 3672 5254 7469 8797
0459 1788 3681 5494 7535 8906
0547 1945 3966 5773 7577 9198
0620 2025 4054 5835 7660 9324
0688 2355 4188 5878 7880 9327
0708 2375 4194 5986 7915 9521
0743 2455 4272 6104 7994 9658
0983 2954 4318 6201 8106 9694
0998 2968 4327 6335 8182 9742
1017 2995 4549 6365 8271 9795
1037 3035 4573 6509 8410 9827
1127 3251 4625 6813 8491 9854
1186 3270 4701 6866 8561 9877
1255 3392 4793 6978 8573 9881
1368 3447 4815 7088 8631
1448 3503 4890 7178 8638

DEAR SERIES Dr No:5
1st Prize Rs.100000/- 772616
2nd Prize Rs.7000/- 47093
3rd Prize Rs.3500/-
00096 12872 23493 30963 57558
58563 63787 74426 88378 90757
4th Prize Rs.200/-
1223 1808 1847 2901 3441
6768 8689 9158 9683 9798
5th Prize Rs.100/-
0653 2239 3671 3944 4529
6246 6819 6903 7154 7956
6th Prize Rs.50/-
0010 1792 3491 5047 6442 8050
0042 1814 3542 5055 6559 8085
0129 2079 3585 5109 7027 8227
0720 2095 3653 5170 7066 8311
0845 2157 3679 5196 7189 8354
0862 2163 3684 5280 7210 8672
1014 2228 3692 5324 7219 8676
1146 2398 3799 5388 7397 8761
1200 2407 3876 5432 7530 8849
1201 2769 3896 5485 7586 9031
1249 2856 3898 5580 7598 9076
1263 2918 4377 5598 7697 9175
1306 3030 4481 5905 7773 9180
1500 3243 4718 5980 7832 9301
1518 3303 4821 6049 7984 9666
1582 3317 4896 6328 7995
1678 3435 4908 6393 8046

THANGAM SERIES Dr No:5
1st Prize Rs.100000/- 562340
2nd Prize Rs.7000/- 41903
3rd Prize Rs.3500/-
09475 13713 22600 32018 34452
38414 39302 61710 89187 98491
4th Prize Rs.200/-
0410 1246 1318 1412 1882
2402 4090 4556 8477 8795
5th Prize Rs.100/-
0267 0321 2225 4124 4663
5090 7142 8094 8662 9078

NALLANERAM SERIES Dr No:5
1st Prize Rs.100000/- 172918
2nd Prize Rs.7000/- 63358
3rd Prize Rs.3500/-
05856 06927 33264 38965 40089
43399 47526 79325 88353 98060
4th Prize Rs.200/-
0138 1664 2914 3751 3764
5000 5795 8271 8677 9556
5th Prize Rs.100/-
2377 3509 3777 4401 4899
7302 7577 8280 8654 9568

THE GOVERNMENT OF BODOLAND
Results of 31/07/2024
M.R.P. ₹.2/-

KUMARAN SERIES Dr No:5
1st Prize Rs.100000/- 975130
2nd Prize Rs.7000/- 32199
3rd Prize Rs.3500/-
00644 20520 24456 56998 57873
59378 60869 70851 80452 89332
4th Prize Rs.200/-
0710 1502 3273 6099 6356
7051 8278 9269 9445 9640
5th Prize Rs.100/-
0246 0494 0816 1550 2653
2994 5129 5140 5919 6901
6th Prize Rs.50/-
0122 1805 3618 4826 6296 8364
0163 1885 3838 5011 6372 8531
0410 1930 3954 5164 6739 8566
0553 2054 3982 5363 6766 8598
0640 2060 4104 5553 6923 8805
0735 2090 4113 5567 6941 8899
0833 2144 4143 5568 6999 9046
0892 2248 4242 5646 7075 9107
0901 2537 4248 5670 7089 9213
0943 2545 4290 5677 7288 9292
1092 2656 4328 5823 7386 9326
1290 2760 4382 5853 7395 9597
1328 3062 4420 5872 7565 9722
1415 3090 4471 5881 7694 9769
1476 3165 4496 5888 7933 9772
1653 3327 4684 5948 8062
1801 3458 4743 6210 8289

VISHNU SERIES Dr No:5
1st Prize Rs.100000/- 246219
2nd Prize Rs.7000/- 71755
3rd Prize Rs.3500/-
08842 36189 39275 43534 56979
66759 79688 83485 87279 90963
4th Prize Rs.200/-
1213 1232 3129 3286 4579
5707 7227 7520 9181 9759
5th Prize Rs.100/-
0962 2323 2744 4234 4326
5975 7197 7423 8451 9869
6th Prize Rs.50/-
0074 1554 3945 5549 6812 8222
0174 1565 4063 5669 6877 8641
0477 1799 4111 5681 6897 8673
0495 1888 4127 5734 6926 8870
0620 2117 4140 5912 7247 9029
0657 2125 4322 6005 7252 9261
0678 2306 4447 6079 7290 9277
0720 2500 4480 6167 7314 9541
0736 2504 4545 6220 7315 9549
0774 2587 4684 6266 7341 9556
0886 2975 4783 6272 7460 9618
0972 2978 4822 6293 7579 9638
1009 3134 4865 6334 7641 9761
1065 3171 4878 6469 7674 9812
1124 3672 5240 6488 7854 9905
1253 3847 5390 6513 8054
1354 3888 5431 6803 8059

SWARNALAXMI SERIES Dr No:5
1st Prize Rs.100000/- 169603
2nd Prize Rs.7000/- 93546
3rd Prize Rs.3500/-
14269 25118 25328 25553 36876
47362 58302 69177 71699 82819
4th Prize Rs.200/-
2062 2928 3398 4275 5758
6253 6615 6988 8244 9758
5th Prize Rs.100/-
1723 3290 4274 5587 6704
8114 8685 8894 8965 9238
6th Prize Rs.50/-
0048 1768 2775 4458 6242 8047
0174 1773 2803 4613 6279 8191
0323 1814 2867 4946 6330 8421
0374 1930 2968 5007 6382 8440
0418 1957 3049 5029 6418 8452
0450 1998 3107 5095 6502 8637
0643 2122 3176 5105 6554 8874
0687 2142 3185 5219 6579 8987
0708 2243 3194 5244 6680 9182
0710 2268 3218 5260 6685 9438
0725 2271 3234 5262 6820 9557
0795 2336 3749 5335 6925 9784
0881 2517 3920 5432 6950 9864
1415 2543 3957 5490 7466 9928
1493 2553 4092 5540 7637 9930
1579 2719 4215 5835 7786
1736 2760 4251 6019 7842

LION SERIES Dr No:5
1st Prize Rs.100000/- 292570
2nd Prize Rs.7000/- 81383
3rd Prize Rs.3500/-
13176 13930 24126 24610 35492
46321 57371 57851 68583 79697
4th Prize Rs.200/-
1934 3369 3636 4881 5461
5977 7581 8051 9727 9964
5th Prize Rs.100/-
2471 2820 5685 5687 5704
7026 7286 8540 9407 9662
6th Prize Rs.50/-
0167 2420 4187 5787 6749 8248
0408 2566 4194 5856 6838 8312
0451 2617 4202 5888 7034 8402
0603 2771 4470 5966 7308 8548
0835 2794 4495 6075 7386 8641
1331 2889 4675 6134 7450 8710
1394 2967 4685 6136 7488 9025
1473 3008 4777 6172 7571 9045
1522 3081 4785 6293 7599 9191
1553 3396 4827 6388 7749 9208
1556 3464 5064 6391 7791 9241
1688 3539 5082 6393 7903 9335
2064 3698 5084 6423 8022 9465
2157 3716 5340 6625 8061 9934
2222 3941 5444 6628 8094 9982
2307 4025 5485 6664 8108
2331 4082 5713 6686 8113

6th Prize Rs.50/-
0039 1437 2581 5602 7268 8919
0102 1453 2745 5784 7281 8975
0170 1556 2864 5913 7486 8982
0294 1580 3041 6025 7620 8985
0407 1703 3070 6162 7660 9211
0454 1716 3312 6220 7876 9215
0505 1754 3619 6232 7967 9223
0618 1798 3636 6424 7983 9335
0711 1861 3691 6751 8047 9387
0746 1913 4196 6892 8086 9523
0756 1990 4971 6909 8309 9560
0910 2056 5013 6923 8316 9673
1071 2084 5111 6925 8342 9678
1100 2354 5191 7028 8584 9737
1209 2371 5319 7083 8608 9901
1243 2534 5426 7225 8816
1435 2556 5454 7234 8880

6th Prize Rs.50/-
0057 2017 3657 5245 7194 8358
0165 2039 3769 5504 7364 8710
0232 2051 3803 5688 7369 8717
0482 2062 3882 5769 7372 8754
0522 2089 3895 5866 7384 8772
0668 2160 3946 5869 7470 8860
0803 2305 4082 6061 7515 9262
0920 2457 4390 6180 7590 9271
1110 2513 4435 6356 7605 9296
1326 2561 4530 6501 7798 9320
1343 2616 4565 6618 8065 9392
1501 2719 4876 6746 8068 9535
1634 2892 4878 6788 8124 9717
1953 3411 4898 6833 8181 9783
1955 3515 5031 6838 8278 9832
1980 3537 5140 6994 8288
1985 3580 5172 7033 8309

# ప్రైవేటు భాగస్వామ్యం

>> భావిస్తోంది. ప్రస్తుత ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ గతంలో ఆర్అండ్‌బీ ముఖ్య కార్యదర్శిగా ఉన్నప్పుడు ఆయన నేతృత్వంలో రహదారుల అభివృద్ధికి ఓ నివేదిక రూపొందించారు. గనులు, రవాణాశాఖల ద్వారా ప్రభుత్వానికి వచ్చే రాబడిలో చెరో 10 శాతం చొప్పున రహదారుల అభివృద్ధికి కేటాయించాలని సూచించారు. అలాగైతే అన్ని రహదారులను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయొచ్చని 2018-19 లో నివేదిక రూపొందించారు. ఇప్పుడీ నివేదిక అంశాన్ని కూడా త్వరలో సిఎం వద్ద జరిగే సమావేశంలో ప్రస్తావించే అవకాశం ఉందని తెలుస్తోంది. సిఎం చంద్రబాబు ఆదేశాలను అనుసరించి అధికారులు వీటిపై పలు ప్రతిపాదనలు సిద్ధంచేస్తున్నారు. ముఖ్యంగా వాహన రద్దీ ఎక్కువగా ఉన్న రోడ్లను ఎంపికచేసి, వాటిని 7-10 మీటర్ల మేర విస్తరించేందుకు ప్రతిపాదిస్తున్నారు. టెండర్లు పిలిచి, గుత్తేదారులకు ఆయా రహదారుల విస్తరణతోపాటు కొంతకాలం నిర్వహణ కూడా అప్పగించనున్నారు. ఇందుకయ్యే వ్యయాన్ని గుత్తేదారు టోల్ రూపంలో వసూలు చేసుకునేందుకు వీలుకల్పించే అవకాశాలను పరిశీలిస్తున్నారు. ఒకవేళ విస్తరణకు అయ్యే వ్యయం మేరకు టోల్ వచ్చే అవకాశం లేకపోతే ఆ మిగిలిన మొత్తాన్ని వయబిలిటీగ్యాప్ ఫండ్ రూపంలో ప్రభుత్వం సర్దుబాటు చేసేలా చూడాలని భావిస్తున్నారు. రాష్ట్ర రాహదారుల్లో కొన్నింటి పునరుద్ధరణకు కూడా పిపిపి విధానం అమలుచేస్తే ఎలాఉంటుందనేది పరిశీలిస్తున్నారు. జాతీయ అనుసంధాన రహదారులు, ప్రధాన పట్టణాలు, నగరాలకు మధ్య రహదారుల విషయంలోను ప్రభుత్వం చర్యలు చేపట్టింది

**దళితులకు ఆర్థిక భద్రత కల్పించే కార్యక్రమాలు చేపట్టండి**

ఆర్థికంగా అత్యంత వెనుకబాటులో ఉండే దళిత వర్గాలకు ఆర్థిక భద్రత కల్పించే కార్యక్రమాలు రూపొందించాలని అధికారులకు సిఎం చంద్రబాబు నాయుడు సూచించారు. సోషల్ వెల్ఫేర్ శాఖపై ముఖ్యమంత్రి సచివాలయంలో రివ్యూ చేశారు. ఈ సందర్భంగా శాఖ పనితీరు, వివిధ పథకాల అమలుపై అడిగి తెలుసుకున్నారు. 2014 నుంచి 2019 మధ్య తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి, సివిల్ సర్వీస్ శిక్షణ కోసం ఎన్టీఆర్ విద్యోన్నతి పథకం, బెస్ట్ అవెయిలబుల్ స్కూల్స్, చంద్రన్న పెళ్లికానుక వంటి పథకాల ద్వారా వేల కుటుంబాలకు లబ్ధి చేకూరిందని అయితే తరువాత వచ్చిన వైఎస్సార్సీ ప్రభుత్వం ఈ పథకాలను నీరుగార్చిందని సిఎం అన్నారు. బడుగు, బలహీన వర్గాలను ఆర్థికంగా నిలబెట్టేందుకు ఉపయోగపడే వారిని పేదరికం నుంచి బయటపడేసే పథకాలను రద్దు చేయడం వల్ల ఆ వర్గానికి తీరని నష్టం జరిగిందని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో సోషల్ వెల్ఫేర్ శాఖకు కేటాయించిన నిధుల్లో 83 శాతం ఖర్చు చేస్తే వైఎస్సార్సీ ప్రభుత్వంలో కేవలం 67 శాతం మాత్రమే నిధులు ఖర్చు చేశారని అధికారులు వివరించారు. రోజువారీ కష్టంపై బతికే, అత్యంత పేదరికంతో ఉండే ఈ వర్గానికి మళ్లీ ఊతంగా నిలవాల్సిన అవసరం ఉందని వారిని పేదరికం నుంచి బయల పడేసేందుకు అవసరమైన కార్యక్రమాలు రూపొందించాలని సిఎం అన్నారు. విద్య, ఉపాధి అవకాశాల ద్వారా వారి జీవితాల్లో మార్పులు తేవచ్చని సిఎం అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి, అధికారులు పాల్గొన్నారు.

**ఇన్నర్‌రింగ్ రోడ్డు ప్రతిపాదనను పరిశీలిస్తున్న ప్రభుత్వం**

ఎపి రాజధాని అమరావతిపై దృష్టి సారించిన ప్రభుత్వం తాజాగా మరో కీలక ప్రతిపాదనలను పరిశీలిస్తోంది. ఆ దిశలో సిఎం చంద్రబాబు ఆదేశాలకు అనుగుణంగా అధికార యంత్రాంగం నగరానికి శోభను తీసుకుని వచ్చే రీతిలో ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మాణం అంశంపై దృష్టి సారించింది. విజయవాడ తూర్పు బైపాస్‌కి ఎడంగా, కనీసం 20 కిలో మీటర్లు దూరం నుంచి ఇన్నర్ రింగ్ రోడ్డు వెళ్లే విధంగా ఎలైన్‌మెంట్ సిద్ధం చేయనుంది. ఇందుకు సంబంధించి భూసేకరణ విధానంలోను మార్పుల దిశగా యోచన చేస్తోంది. టిడిపి 2014-19 మధ్య అధికారంలో ఉన్న సమయంలో సుమారు 180 కిలో మీటర్లు అమరావతి రింగ్‌రోడ్డుతో పాటు సుమారు 97.5కిలో మీటర్లు పొడవైన ఇన్నర్‌రింగు రోడ్డు ప్రతిపాదనలు సిద్ధం చేసారు. అమరావతి, విజయవాడ చుట్టూ, తాడేపల్లి., మంగళగిరిలతో పాటు, ఉమ్మడి కృష్ణా. గుంటూరు జిల్లాల పరిధిలోని పలు గ్రామాలు ఐఆర్ఆర్ లోపలికి వచ్చేలా ప్లాన్స్ సిద్ధం చేసారు. తరువాత ఈ అంశాలకు అనంతరం వచ్చిన ప్రభుత్వం బ్రేక్ వేసింది. కొత్త ప్రభుత్వం తిరిగి ఐఆర్ఆర్‌పై దృష్టి పెట్టింది.

# నిత్యావసరాల ధరలు

>> అర్డీవోలు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

స్థానికం ఉండే మిల్లర్లు, హాల్‌సెల్, రిటైల్ వ్యాపారులను సమన్వయం చేసుకుని ధరలను నియంత్రించే దిశలో చర్యలు చేపట్టాలన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నిత్యావసర వస్తువులను తగ్గించడం ఇది రెండవ పర్యాయం. ప్రస్తుతం బియ్యం, కందిపప్పు ధరలను అదుపులో చేసిన ప్రభుత్వం ఉల్లి, టమోటో, మంచినూనె చింతపండు ధరలను తగ్గించి విక్రయించే దిశలో చర్యలు తీసుకుంటుంది. ప్రజలు నిత్యావసర వస్తువుల కొనుగోలుకు ఇబ్బంది పడకుండా, వారికి ఆర్థిక భారం తగ్గించే దిశలో కార్యచరణ చేపట్టింది.

## వారం - వర్జ్యం

తేది : 01-08-2024, గురువారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆషాఢమాసం, దక్షిణాయనం,
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం,
ద్వాదశి మ.3.29
మృగశిర ఉ.10.23
వర్జ్యం రా.6.59-8.38
దు.ఉ.10.12-11.04,
2) మ.3.22-4.14
రాహుకాలం - మ.1.30-3.00

## వారఫలం

**మేషం :** ఆరోగ్యం పట్ల మెలకువ చాలా అవసరం. మాటల చాతుర్యంతో వ్యవహరించి పనులు పూర్తి చేస్తారు.

**వృషభం :** ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా వుండును. దీర్ఘకాలిక సమస్యలు కొంతవరకు తీరుతాయి.

**మిథునం:** భాగస్వామ్య వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. క్రయ విక్రయాలలో ప్రోత్సాహం లభిస్తుంది

**కర్కాటకం :** సంతానం అప్రయత్న కార్యసిద్ధి పొందుతారు. దూరప్రాంతాల నుండి శుభవార్తలు.

**సింహం :** జీవిత భాగస్వామి నుండి సహాయ సహకారాలు అందిస్తారు. తండ్రి నుండి ఆస్తి లాభం పొందుతారు.

**కన్య :** సన్నిహితుల నుండి ఆహ్వానాలు అందుతాయి. గృహ నిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి.

**తుల :** చాకచక్యంగా మాట్లాడి ముందుకు సాగుతారు. చేపట్టిన పనులు నిదానంగా పూర్తి చేస్తారు.

**వృశ్చికం:** స్థిరాస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. పెట్టుబడులకుతగిన లాభాలు పొందుతారు.

**ధనుస్సు:** ఆర్థిక వ్యవహారాలలో లాభాలు పొందుతారు. నూతన పనులకు శ్రీకారం చుడతారు.

**మకరం:** రుణాలు తీరి ఊరట చెందుతారు. భూవివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి.

**కుంభం :** వృత్తి, వ్యాపారాలలో అభివృద్ధి చెందుతారు. ఉద్యోగాలలో ఇంక్రిమెంట్లు పొందుతారు.

**మీనం :** రాజకీయ, కళారంగాల వారికి యోగదాయకం వుంటాయి. బాకీలు వసూలవుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# మచిలీపట్నం బీచ్‌కి జాతీయ స్థాయి గుర్తింపు

## గనులు, భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర



మంగినపూడి బీచ్‌ను పరిశీలిస్తున్న గనులు, భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర

**విజయవాడ,జూలై 31,ప్రభాతవార్త ప్రతినిధి:** మచిలీపట్టణం(బందరు)కు మణిహారంలా నిలిచే మంగినపూడి తీరాన్ని దేశంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతాలకు పోటీగా అభివృద్ధి చేస్తామని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ అథారిటీ ప్రతినిధి కిరణ్ తో కలిసి మంగినపూడి బీచ్ సందర్శించారు. వసతులు, రక్షణ చర్యలు గురించి పర్యాటకులను అడిగి తెలుసుకున్నారు. గతంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో బీచ్‌లో అనేక అభివృద్ధి పనులు చేయకపోగా ఉన్న పనుల్ని కూడా నాశనం చేశారు. మట్టి అమ్ముకుని బీచ్ పరిసరాలను నాశనం చేశారు. తీర ప్రాంతంలో విధ్వంసం సృష్టించారు. కూటమి అధికారంలోకి వచ్చాక మంగినపూడి బీచ్ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాలికలు రూపొందిస్తున్నాం అన్నారు. త్వరలోనే ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో బీచ్ పరిసరాల్లో సదుపాయాలు కల్పిస్తాం అన్నారు. అవసరమైన మేరకు హోటల్స్, రెస్టారెంట్స్, బీచ్ డెవలప్మెంట్ కార్యక్రమాలకు శ్రీకారం పడతాం, భద్రతతో కూడిన ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పాటు చేస్తామని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ఐదేళ్ల జగన్ పాలనలో పర్యాటకాన్ని పడకేయించారు. అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ అథారిటీతో కలిసి వసతులు కల్పిస్తాం దేశంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతాలకు పోటీగా మంగినపూడి బీచ్ అభివృద్ధి చేస్తామని స్పష్టం చేసారు.

# భక్తుల సౌకర్యార్థం డిజిటల్ సదుపాయం, పొదుపునకు సోలార్ విధానం



**శ్రీకాళహస్తి,జూలై 31 ప్రభాతవార్త** తిరుపతి జిల్లాలో వెలసిన పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో రాబోవు రోజుల్లో భక్తుల సౌకర్యార్థం డిజిటల్ టిక్కెట్లు కొనుగోలుతో పాటు ఆన్ లైన్ సదుపాయం కల్పిస్తున్నామని అలాగే దేవస్థానానికి విద్యుత్ బిల్లు తడిసిమోపెడంత వస్తుందని పొదుపు దృష్ట్యా సోలార్ సిస్టంను అమలుకు చర్యలు తీసుకుంటున్నామని శాసనసభ్యుడు బొజ్జల వవెంకటసుధీర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన ఆలయ పరిపాలనా భవనంలో అధికారులతో సమీక్షించారు.

వివిధ అంశాలకు సంబంధించి అభివృద్ధికి సంబంధించి సమీక్షించారు. మాస్టర్ ప్లాన్ అమలుకు సంబంధించిన అవరోధాలను అమలుకు సంబంధించిన అంశాలను ఇంజనీరింగ్ విభాగం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. దేశ విదేశాల్లో శ్రీకాళహస్తీశ్వరుని ప్రాశస్త్యం మెరుగుపడేలా అధికారులుసిబ్బంది పని

### శ్రీకాళహస్తీశ్వరాలయంలో సమూల మార్పులు - శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి

చేయాలని సూచించారు. ఇక్కడ పని చేసే వారిలో భక్తి భావం ఉండాలి తప్ప వ్యాపారధోరణి ఉండరాదన్నారు. భక్తుల్ని భగవంతులుగా చూసినపుడు ఆయనే మనకు సకల సంపదల వరాలిస్తాడని గుర్తించాలన్నారు. శ్రీకాళహస్తీ శ్వరుడు భోళాశంకరుడు మొకరిల్లిన వారికి వరాలిచ్చే దేవుడని గుర్తించుకోవాలని సునిశితంగా హెచ్చరించారు. శ్రీకాళహస్తీశ్వ రాలయానికి సంబంధించి కొందరు భక్తుల్ని మోసం చేస్తున్నట్లు ఆరోపణలు వెలుగు చూస్తున్నాయి. అయితే ఈ మోసాలను అరికట్టడానికి దేవస్థానం త్వరలో డిజిటల్ విధానాన్ని అమలు పరచుటకు నివేదికలు రూపొందిస్తున్నట్లు వివరించారు. టిక్కెట్లను కూడా డిజిటల్ విధానంలో అమలుకు సూచించామన్నారు.

రేణిగుంట విమానాశ్రయం లోనే భక్తులు సేవా,పూజా టిక్కెట్లు కొనుగోలు చేసుకునేందుకు 'ప్రత్యేక కౌంటర్ల ఏర్పాటుకు' చర్యలు తీసుకుంటున్నామని సుధీర్‌రెడ్డి వివరించారు. విమానం దిగుతూనే సేవల టిక్కెట్లు కొనుగోలు చేసి నేరుగా దేవస్థానంకు వచ్చి పూజలు జరుపుకునే విధంగా సమాచారాన్ని కల్పిస్తున్నట్లు వివరించారు. ప్రస్తుతం శ్రీకాళహస్తీశ్వ రాలయంలో రోజుకు రాహుకేతుదోష నివారణ పూజలు 5 నుంచి 10 వేల లోపల జరుగుతున్నాయని వాటిని 50వేలకు పెంచుటకు అవసరమైన వేదికను రూపొందిస్తున్నట్లు తెలిపారు.

# ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను కలిసిన సుగాలీ ప్రీతి తల్లి పార్వతి



ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు తమ సమస్యను వివరిస్తున్న సుగాలీ ప్రీతి తల్లి పార్వతి కుటుంబసభ్యులు

**విజయవాడ,జూలై31,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించి సుగాలీ ప్రీతిపై అత్యాచారం. దారుణ హత్య ఘటనల్లో తమకు న్యాయం జరుగలేదని ఆమె తల్లి పార్వతి ఆవేదన వ్యక్తం చేసింది. సీబీఐ ఎంక్వరీ జీవోకే పరిమితమైనట్లు తెలిపింది. పార్వతి ఈ విషయంపై ఉప ముఖ్యమంత్రిపవన్ కళ్యాణ్‌ని కలిసి వినతి పత్రం అందించారు. తమ అమ్మాయి సుగాలీ ప్రీతిపై అఘాయిత్యానికి పాల్పడి హత్య చేసిన కేసును సీబీఐకి అప్పగిస్తూ గత ప్రభుత్వం జీవో ఇచ్చింది. అయితే సీబిఐ వరకూ కేసు వెళ్లలేదు అని సుగాలీ ప్రీతి పార్వతి కన్నీటి పర్యంతమవుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి వినతి పత్రం అందించారు. మంగళగిరిలో పవన్ కళ్యాణ్ ని తన కుటుంబంతో కలసి వినతి పత్రం ఇచ్చి ఆవేదన వ్యక్తం చేశారు. తమ బిడ్డకు జరిగిన అన్యాయం మరే ఆడ బిడ్డకు జరగకుండా చూడాలని కోరారు. సీబీఐ దర్యాప్తు ప్రారంభించేలా చర్యలు, తీసుకోవాలని ఎన్నోసార్లు విజ్ఞప్తి చేసినా స్పందన రాలేదన్నారు. ఈ కేసు విషయంలో తమకు న్యాయం చేయాలని కోరారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పందిస్తూ సుగాలీ ప్రీతి కేసు విషయంలో ఆమె తల్లి పార్వతి పోరాటానికి అండగా నిలుస్తానని స్పష్టం చేసారు. ఈ విషయంపై పోలీసు అధికారులతో మాట్లాడతానని తెలిపారు. ఈ కేసుపై తన అవగాహన ఉందన్నారు, గత ప్రభుత్వ చిత్తశుద్ధిలోపానికి సుగాలీ ప్రీతి ఉదాంతం ఉదాహరణ అన్నారు. ఈ కేసును తాను చాలా సీరియస్ తీసుకుంటానన్నారు. తప్పకుండా సుగాలీ ప్రీతి కుటుంబానికి న్యాయం చేస్తానని ఆమె తల్లికి పవన్ తెలిపారు.

# నందిగాం గురుకులంలో విద్యార్థిని ఆత్మహత్య

**శ్రీకాకుళం, జూలై 31 ప్రభాతవార్త** శ్రీకాకుళం జిల్లా నందిగాం అంబేద్కర్ గురుకులంలో ఇంటర్ విద్యార్థిని ఉరి వేసుకుని బుధవారం ఆత్మహత్యకు పాల్పడింది. కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం సీఈసీ చదువుతున్న అక్షిత (16) అనే విద్యార్థిని వసతి గృహం కిటికీకి చున్నీతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది ఆమెది కొత్తూరు మండ లం పారాపురం కొత్తూరు సమీపంలో మహా సింగి గ్రామం కాగా వసతి గృహం మరుగు దొడ్ల సమీపంలో ఆత్మహత్య చేసుకుంది. వెం టనే పోలీసులకు సమాచారం అందించగా పోలీ సులు వచ్చి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఇంటర్నేషనల్ స్టూడెంట్ సెల్ డైరెక్టర్‌గా పద్మావతి

## - ఉమెన్స్ స్టడీస్ డైరెక్టర్‌గా పద్మజ - కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్స్‌గా శివప్రసాదరావు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జూలై 31,ప్రభాతవార్త :** వరి ్సటీలోని ఇంటర్నేషనల్ స్టూడెంట్ సెల్ (ఐఎస్‌సి) నూతన ఇన్‌చార్జీ డైరెక్టర్‌గా ప్రొఫెసర్ పి.పదా ్మవతి (జువాలజీ), ఉమెన్స్ స్టడీస్ సెంటర్ ఇన్‌చార్జీ డైరెక్టర్‌గా డాక్టర్ ఈ.వి.పద్మజ(హిస్టరీ)లు నియమితు లయ్యారు. ఈ మేరకు బుధవారం ఇన్‌చార్జీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కె.గంగాధరరావు నియామక ఉత్తర్వులు అందజేశారు. అలాగే కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ (సిఈ) గా ఆలపాటి శివప్రసాద ్రావును నియమించారు. తమపై నమ్మకంతో పదవీ బాధ్యతలు అప్పగించిన విసి ప్రొఫెసర్ గంగాధరరావుకు, రెక్టార్ ప్రొఫెసర్ కె. రత్న షీలామణి లకు ధన్యవాదాలు తెలిపారు. యూనివరి ్సటీ అభివృద్ధికి కృషిచేస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో నూతన రైలు మార్గాలకు తుది భూ సేకరణ సర్వే

## - రైల్వే బోర్డుకు ప్రతిపాదనలు..



**గుంతకల్లు రైల్వే, జులై 31 ప్రభాతవార్త** విభజిత తెలుగు రాష్ట్రాల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని రైల్వే శాఖ వివిధ ప్రాంతాలను కలుపుతూ నూతన రైలు మార్గాలను నిర్మించేందుకు శ్రీకారం చుట్టింది.

**పురోగతిలో ఉన్న రైలు మార్గాల సర్వేలు** : దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలో పురోగతిలో ఉన్న తుది భూ సేకరణ సర్వేపురోగతిలో ఉన్న రైలు మార్గాల వివరాలు ఇలా ఉన్నాయి. ముద్దనూరు- పులివెందుల- ముదిగుబ్బ-సత్యసాయి ప్రశాంతి నిలయం (పుట్టపర్తి)ల మధ్య 110 కిలోమీటర్లు, కర్నూలు-అనంతపురం జిల్లాలోని ఎర్రగుడి-గుత్తియార్డ్‌ల మీదుగా 12 కి.మీల రైల్ ఓవర్ రైల్ (ఆర్‌ఓఆర్) నిర్మాణపు పనులు, ఓబుళవారిపల్లి-గుంతకల్లు మధ్య 256 కిలోమీటర్ల మేర మూడు,నాల్గవ రైలు మార్గాలను, గుంతకల్లు-వాడి మధ్య 230 కిలోమీటర్ల మర మూడవ, నాల్గవ రైలు మార్గాలను, గుంతకల్లు-బళ్లారిల మధ్య 50 కిలోమీటర్ల మూడవ, నాల్గవ రైలు మార్గాలను, సూలేహళ్లి-షాహాబాద్‌ల మధ్య 13 కిలోమీటర్లు, హద్దినగుడు-బళ్లారి కంటోన్మెంట్‌ల మధ్య 50 కిలోమీటర్లు, మల్లప్పగేట్ నుంచి (ముంబై-చెన్నై ప్రధాన రైలు మార్గాల మీదుగా ) పడమటి గుంతకల్లు మధ్య 10 కిలోమీటర్ల మేర ఫ్లైఓవర్ (రైలు ఓవర్ రైల్) నిర్మానానికి సంబంధించి సమగ్రసర్వేను నిర్వహించి రూ.204.55 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టేందుకు రైల్వే బోర్డుప్రతిపాదనలు పంపారు. ఓర్వకల్లు, హుస్సే నాపురం, బుగ్గానిపల్లి సిమెంట్ నగర్‌లను కలుపుతూ దూపాడు-బేతంచెర్ల మధ్య 47.61 కిలోమీటర్ల నూతన రైలు మార్గం నిర్మించేందుకు రైల్వే శాఖ సన్నాహాలు చేస్తోంది.

**రైల్వే బోర్డుకు సమర్పించిన సర్వే నివేదికలు : గద్వాల-మాచర్ల మధ్య 184.2 కి.మీ నూతన రైలు మార్గం :** విష్ణుపురం (మాచెర్ల)- వినుకొండ-65.98 కి.మీల మధ్య నూతన రైలు మార్గం, జగ్గయ్య పేట టౌన (మాతంపల్లి)- మిర్యాలగూడల మధ్య 36.7 కి.మీల నూతన రైలు మార్గం, తెనాలి -రేపల్లె 33.85 డబ్లింగ్ లైన్ నిర్మాణానికి, నర్సా పూర్-మచిలీపట్నం మధ్య 73.99 కి.మీల నూతన రైలు మార్గానికి రూ.1540.62 కోట్ల రూపాయల వ్యయం తో, మహబూబ్‌నగర్-గుత్తి మధ్య 213.41కి.మీల డబుల్ లైన్ రైలు మార్గానికి, సింగరాయకొండ- కనిగిరి- 66.53 కి.మీల నూతన రైలు మార్గానికి కడప బైపాస్ లైన్ 5,885, ధర్మవరం- బళ్లారిల మధ్య 124.70 కి.మీటర్ల నూతన రైలు మార్గానికి సంబంధించిన సర్వేలను పూర్తి చేసి, పనులు చేపట్టేందుకు రూ.3557.92 కోట్ల రూపాయల అంచనాలతో ఆమోదం నిమిత్తం రైల్వే బోర్డుకు పంపినట్లు రైల్వే మార్గాల సమాచారం.


BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-II
1st Floor, Triveni Complex, Abids, At: Hyderabad

**O.A. No. 862 of 2023**

HDFC Bank Limited ...Applicant
And
M/s. New Sri Ramakrishna Agncies And Others ...Defendant(s)

**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**

To,
1. M/s New Sri Ramakrishna Agencies, Represented by the Legal Heirs of Late Mr. Bomireddy Venkata Ramakrishna Reddy, A/20, 2-428-166, Balaji Complex, Nandyal, Kurnool, Andhra Pradesh State - 518501, E-Mail: newsriramakrishnaanndyal@gmail.com ...Defendant No. 1

Please take the summons in the above O.A. No. 862/2023 filed by the Applicant for Recovery of money of Rs. 10,32,68,802.14 PS against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in "Vaartha", Telugu Daily, Kurnool Edition newspaper and posted the matter in 10-09-2024.

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;
i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original application;
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other pending hearing and disposal of the application for attachment of properties;
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets of other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are hereby required to show cause on 10.09.2024 at 10.30 a.m. at Debts Recovery Tribunal–II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad-500001 in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.

Take notice that in case of default the Application will be heard and determined in your absence.

Given under my hand and seal of this Tribunal on this the 30th Day of July 2024.

(By order of the Court)
Debts Recovery Tribunal - II
Hyderabad.



BAJAJ FINSERV

**బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన**
**బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్**
**రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్ది, పూణె - 411035**

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు, నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్ జ్యువెలరీ "యథాతథంగా మరియు ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యువెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;
(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు & షరతులు") వెబ్‌లింక్ https://cms-assets.bajajfinserv.in/is/content/bajajfinance/bidder-tcpdf?scl=1&fmt=pdf పై క్లిక్ చేయాలి;
(c) నియమాలు & షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్‌టీ/ఆర్‌టీజీఎస్/బజాజ్ గోల్డ్ ఆక్షన్ యాప్) ద్వారా డిపాజిట్ చేయడానికి;
(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు
(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే గుర్తింపు & చిరునామాను తీసుకురావాలి.
(f) వేలం వేసే వేదిక వద్ద తమ చెల్లుబాటయ్యే గుర్తింపు మరియు చిరునామా ప్రూఫ్ తీసుకువెళ్లాలి వేలం వేసే తేదీ నాడు మధ్యాహ్నం 12 గంటలు తరువాత వేలం వేసే ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్స్ అనుమతించబడరు.
(g) ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) చెల్లింపు తరువాత కూడా నిర్దేశించబడిన టైమ్ పరిమితి లోగా పాల్గొనని బిడ్డర్స్ ను తిరస్కరించడానికి లేదా అనుమతించడానికి బ్రాంచ్ మేనేజర్/వేలందారుకు హక్కు గలదు.

నన్ను స్కాన్ చేయండి

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత (లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యువెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీ పై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

(10-08-24) అనకపల్లి - భార్గవి ప్లాజా; PBV8SGL7914455, 7942969, 7971401, 8016361, 8030286, 8057038, 8129374, 8171694. గుంటూర్ - అరుండేల్‌పేట్; PEK1SGL7762106, 7818833, 7818451, 7829572, 7971852, 8041897, 8090810. హిందూపూర్ - ధన లక్ష్మి రోడ్; PEG4SGL7760870, 7929146, 8135365, 8156711. నెల్లూరు; P468SGL7791402, 7791698, 7784147, 7791557, 7830129, 7857418, 7928946. రైల్వే - కోడూరు నేతాజీ రోడ్; PW04SGL7792106, 7829450, 7844736, 7844574, 8023544, 8169749. రాజమండ్రి - దేవీ చౌక్; P467SGL7755968, 7829422, 7875537, 7957507, 8087983, 8149665. తిరుపతి - తిలక్ రోడ్; PMB9SGL7759505, 7820538, 7822867, 7835428. వైజాగ్ - హెచ్‌బీ కాలనీ; PI58SGL7775323, 7900956, 8063723, 8093721, 8130808, 8131845, 8147360. (12-08-24) భీమవరం - ప్రకాష్ చౌక్; PEG7SGL7775290, 7790299, 7819862, 7915553, 8094911, 8121896. గుంటూర్ - కొత్తపేట; P73FSGL7906828, 7932565, 7954603, 7956521, 7965452, 8106250, 8107132, 8107424. నెల్లూరు - నవాబ్‌పేట్; PXB4SGL7192148, 7376390, 7390338, 8014224, 8108679, 8117218, 8125847, 8136235. పీలేరు - కడప రోడ్; PEG3SGL7892548, 7936544, 7958128, 8106158, 8163575, 8171777. శ్రీకాకుళం - రామలక్ష్మణ జంక్షన్; P525SGL7761554, 7761374, 7768944, 8022262, 8069632. శ్రీకాళహస్తి - మైన్ రోడ్; PX96SGL7507502, 7627662, 7660772, 7847853, 7885790, 8000994, 8042375. తుని - సినిమా రోడ్; P6I3SGL7762947, 7790657, 7791495, 7856849, 7953312, 8068783, 8158915, 8167893. విజయవాడ - గవర్నర్‌పేట్; PMB7SGL7837486, 7837906, 8064128, 8108468, 8119629. విజయవాడ - గురునానక్ కాలోనీ; PA76SGL7661317, 8080843, 8080698, 8080548, 8080151. (13-08-24) అమలాపురం - మైన్ రోడ్; P5T2SGL7770327, 7792638, 7787054, 7816163, 7835145, 7841904, 7971452, 8015960, 8022261. అనంతపూర్ - సుభాష్ రోడ్; P567SGL7806162, 7837264, 7917570, 7932664, 7932053, 7953970, 7952847, 7993263, 8000371, 8091069, 8104073, 8175052. కడప - భాగ్యనగర్ కాలనీ; P583SGL7842024, 7880753, 7887644, 7887874, 7939346, 8000241, 8025078, 8055458, 8055912. కాశీబుగ్గ - కేటీ రోడ్; P6X9SGL7783913, 7801240, 7956842, 7966307, 8091037, 8138994, 8138812, 8150849. నెల్లూరు - వేదయపాలెం; PXB5SGL7783964, 7808441, 7808804, 7808223, 7808637, 7941415, 7940854, 7941178, 7979603, 8001825, 8055148, 8054624, 8091920, 8094399, 8152446, 8176112. ఒంగోలె అద్దంకి - బస్ స్టాండ్ సెంటర్; P564SGL7775717, 7791828, 7875782, 7888221, 7888018, 7940205, 7936415, 7940060, 7939813, 8000415, 8160412. తిరుపతి - ఆర్‌సీ రోడ్; PNB2SGL7049713, 7902660, 7915452, 7956533, 7970361, 7992634, 8102256, 8149793. వైజాగ్ - మర్రిపాలెం; PI94SGL7756813, 7816613, 7943363, 7943208, 7973124, 7970096, 7996502, 7999316, 8006374, 7999648. వైజాగ్ - కొత్త గాజువాక; PI53SGL7719278, 7758208, 7758402, 7757954, 7784795, 7878618, 7877903, 7989425, 7995796, 8107269, 8120223, 8122386, 8135254, 8169303. (14-08-24) ఏలూరు - వసంత్ మహల్ స్ట్రీట్; PEG8SGL7760146, 7812712, 7850005, 8041749, 8061537, 8091442, 8148870. కాకినాడ - జగన్నాయిక్‌పూర్; P469SGL7761304, 7814925, 7904726, 8024418, 8041532, 8083475, 8108116, 8108257, 8131614, 8142915. మదనపల్లె - ఎన్‌టీఆర్ సర్కల్; P6Q8SGL7485109, 7495478, 7606016, 7744719, 7744878, 7760776, 7794248, 7835140, 7847935, 7894816, 7928819, 7954606, 7954337, 7995599, 7996129, 8035557, 8105797, 8122315, 8151989, 8152176, 8174434, 8174227. సూళ్లూర్‌పేట - పాండు రంగ స్ట్రీట్; PBW7SGL7776350, 7784161, 7814477, 7856365, 7860720, 7877864, 7940106, 7943663, 7938674, 7940387, 7937137, 7966589, 7996117, 7996376, 8006514, 8021649, 8022228, 8081758, 8144197, 8170906. తాడిపత్రి - యల్లనూర్ రోడ్; P6F5SGL7812541, 7855383, 7855907, 7960148, 8003685, 8025049, 8028081, 8040667, 8050374, 8049795, 8104163, 8100258, 8107955, 8122005, 8120980, 8145919, 8143575. తెనాలి - గాంధీ చౌక్; P5L0SGL7807249, 7807521, 7807616, 7807146, 7800134, 7807339, 7816186, 7814197, 7848244, 7991352, 8080954. తిరుపతి - బైరాగి పట్టెడ; PMB8SGL7468260, 7905777, 7918876, 7919232, 7919045, 7919361, 7918711, 7942531, 8000446, 8000659. విజయవాడ - భవానీపురం; PMB1SGL7843402, 7861870, 7860489, 7890324, 7893881, 7889417, 7891664, 7895226, 7942760, 8030285, 8053947, 8172636. వైజాగ్ - కంచర పాలెం; PI54SGL7537033, 7770306, 7788963, 7799545, 7836685, 7913597, 7933392, 8000806, 8014283, 8024404, 8083054, 8132358, 8161606, 8175703, 8176517, 8170770. (16-08-24) చీరాల - సంత బజార్; P6R9SGL7759475, 7754833, 7774838, 7863305, 7880368, 7886178, 7902481, 7927563, 7927923, 7957784, 7994818, 7995928, 7996220, 7994492, 8133641. గుడివాడ; P563SGL6282590, 7872999, 7892426, 7917474, 7991193, 7991426, 8001300, 8055380, 8104208, 8117524, 8133952, 8148575. తణుకు - వేల్పూరు రోడ్; P6I4SGL7759306, 7755151, 7804023, 7819746, 7821696, 7813562, 7820596, 7816152, 7955342, 7953487, 8151251. విజయవాడ - చిట్టి నగర్; PMB3SGL7776125, 7793628, 7806264, 7837390, 7837100, 7837255, 7891168, 8014252, 8017598, 8017432, 8022280, 8120422. (17-08-24) విజయవాడ - సత్యనారాయణపురం; PMB4SGL7834837, 7918550, 7912525, 7918637, 7919008, 7918448, 7918800, 7912421, 8079944, 8082755, 8082597, 8082168, 8092574. వైజాగ్; P408SGL7760564, 7761253, 7757324, 7776456, 7774073, 7785799, 7785407, 7786699, 7786527, 7789906, 7791942, 7786265, 7819976, 7813895, 7820271, 7818837, 7814204, 7818219, 7819093, 7827816, 7829542, 7833017, 7846725, 7845820, 7846272, 7849877, 7848996, 7847234, 7847439, 7863394, 7861744, 7859420, 7864567, 7859554, 7861457, 7861399, 7861999, 7881283, 7878090, 7877478, 7881806, 7881509, 7876253, 7877815, 7887155, 7886786, 7887360, 7887530, 7888167, 7887893, 7887761, 7887658, 7887996, 7903478, 7916018, 7918553, 7918453, 7939925, 7939700, 7940679, 7936933, 7956129, 7956046, 7956355, 7956825, 7955869, 7981042, 7979746, 7978153, 7978003, 7990317, 8006522, 8011647, 8043467, 8038186, 8051104, 8050006, 8082371, 8082580, 8081052, 8091177, 8112592, 8111303, 8111041, 8106427, 8102737, 8111100, 8110348, 8124002, 8123865, 8123688, 8136711, 8132309, 8144570, 8148562, 8143517, 8146422, 8149264, 8173833, 8169799, 8173627, 8173415. విజయనగరం - పోర్ట్ ఏ జీ రోడ్; P470SGL7457343, 7481442, 7703955, 7770612, 7803099, 7829209, 7829960, 7851320, 7876965, 7895506, 7888100, 7904679, 7899851, 7973056, 7995233, 8031717, 8061716, 8117694, 8173332. (20-08-24) విజయవాడ - అజిత్ సింహ్ నగర్; PLB9SGL7757945, 7801930, 7830100, 8089232. విజయవాడ - ఎలూరు రోడ్; PMB2SGL7820814, 7838139, 7844525, 7889694, 8005480, 8174270. వైజాగ్ - పెందుర్తి; PI92SGL7763112, 7773292, 7837346, 7872069, 7886610, 7929613, 7959585, 7953438, 7966845, 7977787, 8002979, 8056035, 8048077, 8093037, 8092857, 8093856, 8102469, 8119331, 8119600, 8118773, 8129159, 8135638, 8136941, 8136033, 8149666, 8148423, 8161012, 8161837, 8161370, 8156202, 8172298, 8167836. వైజాగ్ - రవీంద్ర నగర్; PI95SGL7758407, 7754440, 7770120, 7806519, 7904532, 7991413, 8003145, 8010771, 8030849, 8038971, 8047999, 8047944, 8054223, 8065094, 8068683, 8123391, 8123687, 8169894, 8174208. (21-08-24) జంగారెడ్డిగూడెం - ఏలూరు మైన్ రోడ్; PU29SGL7774005, 7817559, 7818105, 7832107, 7834599, 7844995, 7880615, 7954778, 7966485, 7981899, 7989267, 8001683, 8077461, 8075452, 8119197, 8145455, 8149015, 8145271, 8143079, 8156869. మార్కాపూర్; PW03SGL7268576, 7438097, 7966954. నరసారావుపేట్ - అరుండేల్‌పేట్; P6W7SGL7193670, 7384429, 7411331, 7595431, 7608196, 7791180, 7851860, 7860493, 7932260, 7932507, 7940417, 7940742, 7941011, 7940907, 7995742, 8037871, 8037478, 8037294, 8041567, 8036970, 8081349, 8083477, 8089595, 8089071, 8101433, 8124984. రాయచోటి - బంగ్లో రోడ్; PBW4SGL7794348, 7799421, 7842002, 7842195, 7863001, 7861248, 7889877, 7899458, 7916829, 7928041, 7929124, 7925544, 7939405, 7939884, 7956878, 7969521, 7969316, 7976951, 7989273, 7993140, 8012803, 8029719, 8049178, 8064073, 8101897, 8109738, 8118556, 8129643, 8128945, 8135964, 8150307, 8149856, 8147152, 8164167, 8162127, 8157163, 8161469, 8173205. శృంగవరపు - కోట; P25WGOL7801372, 7800978, 8149965. విజయవాడ - మొఘల్‌రాజ్‌పురం; P409SGL7762022, 7783951, 8148675. విజయవాడ - రామవరపాడు; PMB5SGL7858808, 7941530. వైజాగ్ - డాబాగార్డెన్స్; PI55SGL7762520, 7969126, 8147014. వైజాగ్ - గోపాలపట్నం; PB91SGL7156803, 7464497, 7799446, 7799057, 7818069, 7821956, 7815037, 7821409, 7833367, 7881249, 7879122, 7880801, 7880605, 7881439, 7889507, 7905837, 7927739, 8006659, 8042128, 8050359, 8051760, 8050725, 8051558, 8051441, 8051677, 8050481, 8094492, 8136767, 8129959, 8133645. వైజాగ్ - పాత గాజువాక; PB47SGL7770280, 7772340, 7785129, 7786945, 7787039, 7804585, 7804812, 7815385, 7814761, 7832452, 7846526, 7844402, 7849439, 7879558, 7890414, 7890658, 7899354, 7915810, 7994457, 8009569, 8009688, 8022974, 8030349, 8048062, 8050368, 8056467, 8107545, 8117899, 8147637, 8162148, 8156044, 8155940, 8170400. (22-08-24) గూడూర్; P5N7SGL7928695, 7928406, 8027933. కర్నూల్ - గాంధీ నగర్; PBW2SGL7758907, 7758555, 7758824, 7759007, 7758275, 7758734, 7758096, 7758408, 7930929, 8011673, 8078477, 8159165. విజయవాడ - ఇబ్రాహింపట్నం; PMB6SGL7758289, 7787369, 7857925, 7877792, 7879544, 7879972, 7877703, 7878092, 7877966, 7879813, 7877887, 7877590, 7955318, 8027429, 8049938, 8080748, 8090394, 8087783, 8111205, 8121508, 8144646, 8164749, 8163739, 8164275, 8164662. వైజాగ్ - అక్కయ్యపాలెం; PI90SGL7786420, 7958290, 7966006, 8020590, 8026631, 8063281, 8111410, 8159442, 8159582, 8173245, 8174158. వైజాగ్ - మధురవాడ; PI93SGL7759101, 7764504, 7775769, 7776986, 7775901, 7792714, 7793273, 7793015, 7793111, 7821862, 7864505, 7903273, 7914184, 7925805, 7926277, 7954652, 7958805, 7958429, 7958359, 7958908, 7960444, 7958219, 8022720, 8034903, 8054381, 8101070, 8119122, 8123406, 8136691, 8136429, 8136928, 8145206, 8171414. వైజాగ్ - పెద్దవాల్తైర్; PI56SGL7899836, 7929355, 7931963, 7928769, 7994604, 7994245, 7993393, 8002678, 8001966, 8002470, 8017647, 8016449, 8016137, 8017326, 8024355, 8095028, 8131137, 8151762, 8157823. (23-08-24) నంద్యాల్ - శ్రీనివాస్ నగర్; P4J5SGL7774067, 7773547, 7877417, 7872172, 7902843, 7903109, 7980186, 7979816, 8009913, 8027270, 8035679, 8054104, 8079302, 8092505, 8119362, 8150052, 8147555, 8157348, 8157435. నెల్లూరు - కనకమహల్ సెంటర్; P19ISGL7470243, 7506907, 7759639, 7807714, 7808147, 7808492, 7822477, 7844772, 7859732, 7859411, 7855703, 7885769, 7899214, 7937887, 7954506, 7965770, 8010890, 8029786, 8026177, 8104376, 8135563, 8145860, 8155981, 8175522, 8173263. తిరుపతి; P442SGL7768219, 7771506, 7790888, 7814210, 7822677, 7813430, 7858177, 7889103, 7889865, 7889655, 7889439, 7890084, 7893127, 7892905, 7888776, 7893417, 7893572, 8000757, 8052595, 8088765, 8130505. వైజాగ్ - ద్వారకానగర్; PI52GOL7762418, 7793529, 7801451, 7805851, 7805362, 7806005, 7819071, 7836246, 7875167, 7889138, 7895576, 7900184, 7908346, 7931727, 7932209, 7932420, 7939466, 7938341, 7938191, 7958436, 7965984, 7982102, 7977662, 7981988, 7994713, 7999714, 8012398, 8010911, 8011197, 8038952, 8053035, 8071041, 8109567, 8106426, 8121551, 8122803. వైజాగ్ - కూర్మన్నపాలెం; PI57SGL7771501, 7800369, 7800568, 7817838, 7818198, 7905577, 7904942, 7914411, 7919490, 7954754, 8016071, 8016168, 8038417, 8041398, 8043327, 8041596, 8053307, 8068870, 8062219, 8105486, 8106485, 8123030, 8136420, 8150211, 8142950, 8160016, 8156409, 8172853, 8169064.

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

వార్త

మహత్తర కార్యాలను సాధించలేగాని, వాటి మంచిచెడులను గురించి చర్చించరాదు.

-ఫిలిప్ మాసింగర్

# ఉన్మాదానికి అంతమెప్పుడు?

భారతదేశం సంస్కృతీ సంప్రదాయాలకు పుట్టినిల్లుగా పరిఢవిల్లే ఎంతో గొప్పగా చెప్పుకుంటూనే ఉంటాం. కానీ సమాజంలో పూజ్యనీయురాలైన మహిళల రక్షణవిషయంలో చెప్పుకోదగ్గ గౌరవ మర్యాదలతో ప్రవర్తించలేకపోతున్నాం. చట్టం తన పని తాను చేసుకుపోతుందని పాలకులు ఎంతగా చెప్తున్నా చట్టాలు కానీ, అధికారులు కానీ తమను ఏమీ చేయలేరనే ధీమాతో మహిళలపై నేరాలు అంతకంతకు పెరిగిపోతున్నాయి. వాస్తవంగా చదువు సంధ్యలు పెరిగేకొద్దీ విజ్ఞానం ఆర్జించే కొద్దీ మనుషుల ప్రవర్తనలో మార్పు రావాలి. సభ్యతా సంస్కారం మరింత పెరగాలి. దుర దృష్టవశాత్తు అందుకు విరుద్ధంగా తిరోగమనిస్తున్నామేమో ననిపిస్తున్నది. ఈరాష్ట్రం,ఆరాష్ట్రమని కాదు దేశవ్యాప్తంగా మహిళలపై అత్యాచారాలు, హత్యలు, వేధింపులు నిరాటంకంగా కొనసాగుతున్నాయి. మొన్న మహారాష్ట్రలో జరిగిన సంఘటన పరిశీలిస్తే హృదయం ద్రవించకమానదు. మహారాష్ట్రలోని సింధుదుర్గ్ జిల్లాలో అమెరికాకు చెందిన యాభైయేళ్ల మహిళను గుర్తుతెలియని వ్యక్తులు నిర్మానుష అటవీ ప్రాంతంలో చెట్టుకు ఇనుప గొలుసుతో కట్టివేసివెళ్లిపోయిన సంఘటన దేశవ్యాప్తంగా కలకలం రేపింది. ఆమె ఎన్నో రోజులు తిండి, నీరు లేక నీరసించి ప్రాణం పోయే చివరి దశలో ఉండగా పశువుల కాపరులు చూడడంతో వారు పోలీసులకు సమాచారంఇచ్చారు. పోలీసులు రంగంలోకి దిగి మృత్యువుతో పోరాడుతున్న ఆమెను హుటావుటిగా గోవా వైద్యకళాశాల ఆస్పత్రికి తరలించి చికిత్సకు ఏర్పాట్లు చేశారు. రెండు రోజులైనా ఇంకా ఆమె మాట్లాడే పరిస్థితిలో లేదు. అయితే తన పేరు లలితా కయీకుమారి అని తనను తన మాజీ భర్తే ఇలా అడవిలోకి తీసుకొచ్చి చెట్టుకు కట్టివేసి వెళ్లాడని గత నలభైరోజులుగా ఆహారం తీసుకోలేదని,ఒక కాగితంపై రాసి చూపించినట్లు పోలీసులు పేర్కొన్నారు. మహిళ రాసిన నోట్ ఆధారంగా పోలీసులు ఆమె మాజీ భర్తపై కేసు నమోదు చేశారు. ఆమె బాగా నీరసించి ఉండడంతో వాగ్మూలం ఇచ్చే పరిస్థితిలో లేదని, ఆరోగ్యం మెరుగుపడిన తర్వాత వాగ్మూలాన్ని అధికారికంగా నమోదు చేస్తామని పోలీసులు చెప్పారు. ఏదిఏమైనా మరో, ఒకటి రెండు రోజులు ఆ పశువుల కాపరులకు ఆమె కన్పించకపోతే ఆమెప్రాణం అనంతవాయువుల్లో కలిసిపోయి ఉండేది. ఏవైన జంతువులు ఆమె శరీరాన్ని భక్షించి ఉంటే ఆధారాలు కూడా లేకుండాపోయేవి. అదృష్టవశాత్తు ఆ పశువుల కాపరులు అటు వెళ్లి చూడడంతో ఈసంఘటన వెలుగులోకి వచ్చింది. ఇక తెలంగాణలో మొన్న ఢిల్లీ నిర్భయ ఘటన తలపించేలా దారుణం జరిగింది. కదులుతున్న ఒకప్రైవేట్ బస్సులో మహిళపై ఆ వాహన డ్రైవర్లలో ఒకడు అత్యాచారానికి పాల్పడ్డాడు. సోమవారం రాత్రి ముప్పై ఐదు మంది ప్రయాణికులతో ఆదిలాబాద్ జిల్లా నిర్మల్ నుంచి హైదరాబాద్ మీదుగా ప్రకాశం జిల్లా పామూరుకు బయ ల్దేరిన బస్సులో తొమ్మిదేళ్ల కూతురు తోసహా ఇరవైఏడేళ్ల మహిళ బస్సుఎక్కింది. అర్థరాత్రి పన్నెండు గంటల ప్రాంతంలో ప్రయాణికులంతా గాఢనిద్రలో ఉన్న సమయంలో బాలికతో కలిసి నిద్రిస్తున్న మహిళపై డ్రైవర్ అత్యాచారానికి యత్నించాడు. నిద్రలో నుంచి లేచిన ఆమె షాక్‌లో నుంచి తేరుకునేలోపే నోట్లో బెడ్‌షీట్లు కుక్కి అరవకుండా చేసి అత్యాచారానికి పాల్పడ్డాడు. తనకు జరిగిన ఘోరాన్ని తోటి ప్రయాణికులతో చెప్పుకుని వారి సహాయంతో డైల్ 100కు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం ఇచ్చింది. అప్రమత్తమైన పోలీ సులు ఆ బస్సును చేజ్ చేసి హైదరాబాద్‌లోని తార్నాక మెట్రో స్టేషన్ వద్ద పట్టుకున్నారు. కానీ అప్పటికే నిందితుడు మెట్టుగూడ చౌరస్తాలో బస్సులో నుంచి దూకి పారిపోయినట్లు ప్రయాణికులు చెప్పారు. బస్సును సీజ్ చేశారు. వైద్యపరీక్షల నిమిత్తం బాధితురాలిని గాంధీ ఆస్పత్రికి తరలించారు. నిందితుడిని మంగళవారం అదుపు లోకి తీసుకున్నట్లు తెలుస్తున్నది. ఇక హైదరాబాద్‌లోని ఒక సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని సామూహిక అత్యాచారానికి గురైంది. బాల్యస్నేహితుడని నమ్మి వచ్చిన ఆమెను బలవంతంగా మద్యం తాగించి అపస్మారక స్థితిలో ఉండగా ఆ స్నేహితుడితోపాటు మరొకరిని పిలిపించి అత్యాచారం చేయించినట్లు ఆమె పోలీసు స్టేషన్‌లో సోమవారం రాత్రి ఫిర్యాదు చేసింది. ఇక నల్గొండ జిల్లాలో శాలిగౌరారం మండలం శాలి లింగోటం గ్రామంలో సోమవారం మానసిక దివ్యాంగురాలిపై ఒక దుండగుడు లైంగిక దాడికి పాల్పడిన సంఘటన చోటుచేసుకున్నది. ఇంట్లో ఎవరూ లేని సమయంలో తెలిసిన యువకుడే ఈ అఘాయిత్యానికి పాల్పడినట్లు ఆ యువతి తల్లిదండ్రులతో కలిసి పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఇక ఒక యువతిని నమ్మించి లైంగిక దాడికి పాల్పడి విదేశాలకుపారిపోతున్న నిందితుడిని హైదరాబాద్ మహంకాళి పోలీసులు అరెస్టు చేసి మంగళవారం రిమాండ్‌కు తరలించారు. ఇలాంటి సంఘటనలు ఎన్నో చోటుచేసుకుంటున్నాయి. కులాంతర ప్రేమ పెళ్లిళ్లపై జరుగుతున్న అమానుషత్వంలో ఎందరో యువతీ యువకులు తమకు తాముగా ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. అలాగే ప్రేమ వివాహాల పేరుతో జరుగుతున్న మోసాలు అన్నీఇన్నీ కావు. వేధింపుల గూర్చి చెప్పక్కర్లేదు. ఈ విషసంస్కృతి పెరిగిపోతుందనేందుకు పోలీసుల రికార్డులే అద్దంపడుతున్నాయి. నిర్భయ చట్టం కూడా ఏమీ చేయలేకపోతున్నది. ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర పాలకులు చట్టాలు చేసి చేతులు దులుపుకోకుండా ఆచరణకు త్రికరణశుద్ధిగా ప్రయత్నం చేయాలి.

అధికారం నిలుపుకోలేనివారు వేరొకరిపై అధికారం చూపడం భావ్యంకాదు.



ఆస్కార్‌వైల్డ్

ఓ మర్రిగింజ మహావృక్షమైనట్టే, చిత్తశుద్ధితో చేసే చిన్న సత్కార్యం మహా ఫలితాలను ఇస్తుంది.



కె. స్టాన్‌స్లీ

# ప్రజావాక్కు



## కులగణన చేపట్టాలి

ఫిబ్రవరి 16 తారీఖునాడు అసెంబ్లీ సమావేశంలో బిసి కులగణనపై బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని ఉద్దేశించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించిన తీరు ఆయన మాటల్లోనే, పాలితులను పాలకులను చేయడమే మా ధ్యేయం, రాష్ట్రవ్యాప్తంగా సామాజిక ఆర్థిక,విద్యా,ఉపాధి రాజకీయ అవకాశాల కల్పన కోసం ఇంటింటి సర్వే నిర్వహిస్తామని, బిసి కులగణనకు అసెంబ్లీలో ప్రత్యేక బిల్లు అవసరం లేదని, గతంలోనూ ప్రత్యేకబిల్లు లేకుండానే కులగణన చేశారని ముఖ్యమంత్రి చెప్పారు. 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు ప్రతి పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలో బిసిలకు రెండు చొప్పున 34 స్థానాలు కల్పిస్తామని పిసిసి అధ్యక్షుని హోదాలో ప్రగల్భాలు పలికి కేవలం 22 సీట్లు కేటాయించి ఆయనకు బిసిలపై ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు.

-బూర్గుపల్లి కృష్ణయాదవ్, హైదరాబాద్

## ఆక్సిడెండ్స్‌ను నివారించాలి

ఇటీవలకాలంలో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడిపే వారివల్ల ఈఆక్సిడెంట్స్ జరుగుతున్నాయి. అలాగే మైనర్స్ వాహనాలు నడిపే తరుణంలో కూడా ఈ ఆక్సిడెంట్లు అధికంగా జరుగుతున్నాయి. వీటి నివారణకు ప్రభుత్వం ఎన్ని చర్యలుతీసుకున్నా ఫలితం కనిపించడం లేదు. మరిన్ని సిసి కెమరాలు ఏర్పాటు చేయాలి. ఉన్న వాటిని ఎప్పటికప్పుడు పరిశీలించాలి. ట్రాఫిక్ పోలీసుల ఉద్యోగాలు పెంచాలి. రాత్రి పగలు నిఘాపెట్టాలి. మరిన్ని నూతన చట్టాల్ని కూడా ప్రవేశపెట్టాలి. భారీజరిమానాలు విధించాలి. అప్పుడు ప్రమాదాల తీవ్ర తగ్గుతుంది. ప్రజల ప్రాణాలకు భద్రత కలుగుతుంది.

-శిష్టి శేషగిరి, సికింద్రాబాద్

## ఓటర్ల జాబితా సక్రమంగా ఉండాలి

ఒకే కుటుంబంలోని ఓట్లన్నీ ఒకేరాజీవ్ గృహకల్ప కాలనీలోని ఇంటి నెంబర్ క్రమసంఖ్య ఆధారంగా ఒకే వార్డులో ఓట్లు ఉండేలా చర్యలు తీసుకొని ఓటర్ల జాబితా సవరణ చేసి స్థానిక సంస్థలైన చింతకుంట పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలనిగతంలో వినతిపత్రంఅందించారు. ఈసారి జరిగే స్థానిక సంస్థల ఎన్నికలలో ఒకే ఇంటి నెంబర్ ఒకే భూత్‌లోఒకే వార్డులో వచ్చేలా చర్యలు తీసుకోవాలి.

-సింగు. లక్ష్మీనారాయణ, కొత్తపల్లి, కరీంనగర్‌జిల్లా

## క్షేత్రస్థాయి తనిఖీ తప్పనిసరి

ఒక శాసనసభ్యుని ఆకస్మిక తనిఖీలో ఓ ఉద్యోగి విధి నిర్వహణను పక్కన పెట్టి సెల్‌ఫోన్‌లో పబ్జి ఆడుకుంటూ దొరికిపోయాడు. అలాగే హంద్రీ నివా ప్రాజెక్టు అధికారులను నీటిని విడుదల చేయమని వారం రోజుల క్రితం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినాస్పందించలేని జలవనరుల శాఖమంత్రి వాపోతున్నారు. ఇక పోలీసులైతే యధావిధిగా నేరగాళ్లకు, అరాచక శక్తులకు సహాయసహకారాలుఅందిస్తున్న వార్తలుపత్రికల్లో వస్తున్నాయి. కాలుష్య నియంత్రణ మండలి, గనుల శాఖ రెవెన్యూ కార్యాలయాల్లో ఫైళ్లు దగ్ధం వార్తలు విస్తు గొలుపుతున్నాయి. కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా ప్రభుత్వ యంత్రాంగంలో మార్పు కానరావడం లేదు. ప్రభుత్వ ఉద్యోగుల్లో అన్ని స్థాయిల్లో జవాబుదారీతనం లోపించింది. ఈ నేపథ్యంలో మంత్రులు, ప్రజాప్రతినిధులు ఆదేశాలతో సరిపెట్టక, ప్రభుత్వ కార్యాలయాలను తరచూ తనిఖీ చేయాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## వ్యవసాయ శాఖ అప్రమత్తం కావాలి

ఎగువ రాష్ట్రాల్లో ,రాష్ట్రంలో విస్తారంగా కురుస్తున్న వర్షాలతో రాష్ట్రంలోవ్యవసాయకార్యకలాపాలు ఊపందుకున్నాయి. అయితే వ్యవసాయశాఖ రైతులకు విత్తనాలు, ఎరువులు సరఫరాలో ఎటువంటి లోపాలు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి. ముఖ్యంగా రాయలసీమ, ఉత్తరాంధ్ర, నాగార్జున సాగర్ ఆయకట్టులోరైతులకు విత్తనాలు,ఎరువులతోపాటు సాగునీటి సరఫరా,పంటల ఎంపికలో ప్రత్యేక శ్రద్ధ అసవరం. అదునులో విత్తనం,నీరు,ఎరువుపడకుంటే రైతుపడినకష్టం వృదా అవుతుంది.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

## క్రమశిక్షణ అవసరం

తరగతి నాలుగు గోడల మధ్య దేశ భవిష్యత్తు నిర్మాణం జరుగుతుంది అని అంటారు. ఇటీవల సస్పెన్షన్‌కు గురైన ఇంగ్లీష్ టీచర్ చర్య సరియైనదే అయినప్పటికీ ఒకరు చేయాల్సిన పని వేరేవాళ్లు చేసినట్లు ఉంది. చిత్రవిచిత్ర వేషధారణలతో ప్రభుత్వ పాఠశాలలకు నేటితరం విద్యార్థిని విద్యార్థులు వస్తూ ఉన్నారు. ఈ విద్యార్థి విద్యార్థులే పాఠశాలలకు లేదా కార్పొరేట్ పాఠశాలలకు వెళ్లేటప్పుడు ఆ పాఠశాలల నిబంధనలకు అనుగుణంగా దుస్తులు వేషభాషలు మార్చుకుంటూ క్రమశిక్షణతో మెలుగుతూ ఉన్నారు. లోపం ఎక్కడుందో ఇప్పటికైనా అర్థం చేసుకోవాలి..

-వీరగంట భాస్కర్‌రావు, బొబ్బిలి

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# ప్రమాదం అంచున సింగరేణి!

**రాష్ట్రంలో సింగరేణి ప్రధానమైన ప్రభుత్వరంగ సంస్థ, ఇది లక్షలాది కార్మికులతో లాభాలు ఆర్జిస్తూ ముందు కు నడుస్తుంది. ఈ సింగరేణి సమస్య కేవలం ఆ ప్రాంత ప్రజల అభివృద్ధితో మాత్రమే ముడిపడి లేదు. దానితోపాటు కొనుగోలు శక్తి పెంచేందుకు ఇది ఉపయోగకరంగా ఉంది. విద్య, ఉపాధి సంస్కృతిపరంగా పెనవేసుకొని అభివృద్ధికి దోహదపడే సంస్థ. ఇంత ప్రాముఖ్యత కలిగిన సింగరేణి సంస్థను వేలం పాటలను నిర్వహించడం ద్వారా ప్రైవేటీక రించడం ఎంత మాత్రం తగదు. ప్రైవేటీకరణ వల్ల ఆ సంస్థతోపాటు లక్షలాది కార్మిక కుటుంబాల మనుగడే ప్రశ్నార్థకంగా మారుతుంది. వాస్తవంగా ప్రభుత్వమే పూను కొని సింగరేణి బొగ్గుతవ్వకాలు జరిపితే ఉత్పత్తి కారుచౌకగా లభిస్తుంది. విద్యుత్ ఉత్పత్తి కూడా ధారాళంగా, చౌవకగా లభిస్తుంది. దానితో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు అదనపు ఆదాయం మెండుగా సమకూరుతుంది.**

డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్

ఇప్పుడు కేంద్రంలో బిజెపి, తెలంగాణ రాష్ట్రంలో మొన్నటి దాకా బిఆర్‌ఎస్, నేడు కాంగ్రెస్ పార్టీల పేరు మాత్రమే వేరు. కానీ వారి లక్ష్యం కార్యాచరణ మాత్రం ఒకటే. ఇక్కడ అన్నిపార్టీల లక్ష్యం ప్రభుత్వరంగ సంస్థలను తెగనమ్మడం, కార్పొరేట్ సెక్టార్‌కు ఊడిగం చేసి వారికి లాభాలు సమకూర్చి తరించటం. గతంలో కార్మికుల సంక్షేమం, వారి భద్రత కోసం పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా ప్రభుత్వరంగ సంస్థలకు కొన్ని ఉత్పత్తులను రిజర్వు చేయడం కోసం కేంద్ర ప్రభుత్వం అనేక ఉపయోగకరమైన చట్టాలు చేసింది. కానీ 1990 తర్వాత ప్రభుత్వ విధానాల్లో మౌలికంగా మార్పు వచ్చింది. సరళీకరణ, ప్రైవేటీకరణ, ప్రపంచీకరణ, ఆర్థిక విధానాలతో, మార్కెట్ల అన్వేషణతో మొదలైంది. గాట్ ఒప్పంద నియమాలు, వరల్డ్ బ్యాంక్ ఆర్థిక నియమాల నియంత్రణ, ఇంటర్ నేషనల్ మానిటరీ ఫండ్ రుణాలు, వాటి అనువర్తిత నియమాలు, పివి నరసింహారావు, మన్మోహన్‌సింగ్ అమలు చేసిన ఆర్థికనియమ, నిబంధనలే ఆ తరువాత బిజెపి ప్రభుత్వం కూడా అనుసరిస్తూ వస్తుంది. పార్టీలు, సిద్ధాంతాలు, పార్టీ గుర్తులు మాత్రం వేరు. అనుసరించే ఆర్థిక విధానం ఒక్కటే. చంద్రబాబు ఈ ఆర్థిక విధానాలను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అత్యంత వేగంగా అమలు చేశారు. వరల్డ్ బ్యాంకు, ఐఎంఎఫ్ సంస్థలకు దేశంలో బ్రాండ్ ఎంబాసిడర్‌గా సిఇఓ పేరు పొందారు. వీరి జెండాలు కేంద్రంలో కానీ, రాష్ట్రాలలో కానీ వేర్వేరు. కానీ అజెండా మాత్రం ఒక్కటే. ఈ నేపథ్యంలోనే సింగరేణి ప్రైవేటీకరణ సమస్యను చూడాలి. మొదటి కాప్టివ్ మైనింగ్ పేరుతో కోల్ ఇండియా, సింగరేణి నుంచి కోల్ కొనకుండా తానే ఉత్పత్తి చేసుకొనేందుకు అవకాశం కల్పించింది. ఆ తర్వాత నెమ్మదిగా సాధారణ బొగ్గు తవ్వకాల్లో కూడా ప్రైవేట్ సంస్థలకు చొరబాటుకు దారి చూపి ఆపై వెసులుబాటు కల్పించింది. లీజ్ ఒప్పంద విధానాల్లో సులభతరంగా మార్పులు చేసింది. కేంద్రంలో మోడీ ప్రభుత్వం గత పదేళ్లుగా దూకుడుగా ప్రైవేటీకరణ విధానాలను అమలు చేస్తుంది. అందులో భాగంగా సింగరేణిలో 2021లో మరో దుర్మార్గ చట్టాన్ని తీసుకొచ్చింది. బొగ్గువేలం పాటలో నెగ్గిన వారికి ఎలాంటి కండిషన్లు లేకుండా ఆ చట్టం పూర్తి స్వేచ్ఛను ఇచ్చింది. కార్మికుల భద్రత, సంక్షేమం, పర్యావరణ సంరక్షణ మొదలైన సమస్యను ఏమైనప్పటికీ ఇవేవీ ముఖ్యంకాదు. వారికి కేవలం లాభాలు దండుకోవటమే లక్ష్యం. రాష్ట్రంలో సింగరేణి ప్రధానమైన ప్రభుత్వరంగ సంస్థ, ఇది లక్షలాది కార్మికులతో లాభాలు ఆర్జిస్తూ ముందుకు నడుస్తుంది. ఈ సింగరేణి సమస్య కేవలం ఆ ప్రాంత ప్రజల అభివృద్ధితో మాత్రమే ముడిపడి లేదు. దానితోపాటు కొనుగోలు శక్తి పెంచేందుకు ఇది ఉపయోగకరంగా ఉంది. విద్య, ఉపాధి సంస్కృతిపరంగా పెనవేసుకొని అభివృద్ధికి దోహదపడే సంస్థ. ఇంత ప్రాముఖ్యత కలిగిన సింగరేణి సంస్థను వేలం పాటలను నిర్వహించడం ద్వారా ప్రైవేటీక



రించడం ఎంత మాత్రం తగదు. ప్రైవేటీకరణ వల్ల ఆ సంస్థతోపాటు లక్షలాది కార్మిక కుటుంబాల మనుగడే ప్రశ్నార్థకంగా మారుతుంది. వాస్తవంగా ప్రభుత్వమే పూనుకొని సింగరేణి బొగ్గుతవ్వకాలు జరిపితే ఉత్పత్తి కారుచౌకగా లభిస్తుంది. విద్యుత్ ఉత్పత్తి కూడా ధారాళంగా, చౌవకగా లభిస్తుంది. దానితో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు అదనపు ఆదాయం మెండుగా సమకూరుతుంది. కార్మికుల, ప్రజల ప్రాధాన్యతను పక్కనపెట్టి బొగ్గుబ్లాకును వేలం వేయడం దారుణం. ఒకరి వ్యాపార ప్రయోజనాల కోసం, బడా కార్పొరేట్ల లాభాల కోసం లక్షలాది కార్మికుల, వారిపై ఆధారపడ్డ ఇతర ప్రజల పొట్టలు కొట్టడం దారుణం. ఈ దురాగతాన్ని వామపక్షాలతోపాటు ఇతర విపక్షాలు కూడా ఉమ్మడిగా అడ్డుకోవాలి. పాలకుల విధానాల వల్ల కోల్ ఇండియా, సింగరేణికి ఎలాంటి హక్కులు లేకుండా మిగతా వాటి లాగానే వేలం పాటలో పాల్గొనాలి. యూపిఎ ప్రభుత్వ కాలంలో కోల్ ఇండియా 10 శాతం వాటాలు అమ్మితే, కేంద్రప్రభుత్వం మరో 29 శాతం వాటాలను అమ్మింది. క్రమంగా వాటికున్న హక్కులను నిర్వీర్యం చేయడం, తెలంగాణ వరప్రదాయని సింగరేణిని కార్పొరేట్ల చేతుల్లో పెట్టడం దాని లక్ష్యంగా ఉంది. ఆ విధానాలకు వ్యతిరేకంగా 2003లో సింగరేణి 15 రోజులపాటు సమ్మె చేసింది. ఆ తర్వాత అనేక పోరాటాలు జరిగాయి. అయినా పాలకులు పెడచెవిన పెడుతున్నారు.మోడీ ప్రభుత్వం నగరీకరణ పేరుతో, ప్రైవేట్ వాళ్లకు విపరీత రాయితీలు ఇచ్చింది. బొగ్గు దిగుమతుల మీద సుంకం రద్దు చేసింది. వీటితోపాటు దేశంలో బొగ్గు వినియోగించే సంస్థలన్నీ 10 శాతం దిగుమతి చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వం నిబంధనలు కూడా విధించింది. ఆ విధంగా దిగుమతుల రూపంలో బొగ్గు కొనేందుకు అవకాశం కల్పించింది. దీంతో టన్ను బొగ్గు రూ. 3,500 నుంచి రూ.4000కి ఇచ్చే సింగరేణి బొగ్గును కాదని అనివార్యంగా ఎపి ప్రభుత్వం గతంలో టన్నుకు రూ.18వేల రూపాయలు చొప్పున ఏడు లక్షల టన్నుల బొగ్గు దిగుమతి ఒప్పందం చేసుకుంది. అలాగే సింగరేణికి రాష్ట్ర ప్రభుత్వం జెన్‌కో, ఎన్‌టిపిసి, రూ.30వేల కోట్ల బకాయిపడ్డాయి. అయినా సింగరేణి లాభాల్లోనే ఉన్నదన్న విషయాన్ని మర్చిపోవద్దు. విద్యుత్ ఉత్పత్తిలోనూ ప్రైవేట్ శక్తుల ప్రయోజనాలనే ప్రభుత్వం చూస్తుంది. తద్వారా ఛార్జీలు పెరుగుతాయి. ప్రభుత్వ ఖజానా మీద కూడా ప్రభావం ఉంటుంది. గోదావరి నదీ పరివాహక ప్రాంతంలో సింగరేణి సంస్థ సొంత ఖర్చులతో అనేక ప్రాంతాల్లో సర్వే చేసి బొగ్గు బ్లాక్‌లను గుర్తించింది. ఆపై బొగ్గు ఉత్పత్తిని కూడా చేపట్టింది. 'శ్రావణ పల్లి'లో కూడా ఆ రకంగానే బొగ్గు తవ్వకాలు చేపట్టాలి. కానీ వేలం పాటల ద్వారా దక్కించుకోవాలని ప్రభుత్వం నిర్దేశిస్తుంది. గత ప్రభుత్వం కూడా ఇదే బాటలో నడిచి వేలం పాట ద్వారానే ప్రైవేట్ వారికి ఇచ్చేశారు. దీనివల్ల సింగరేణికి పని లేకుండాపోతుంది. క్రమంగా సింగరేణి నష్టాల్లోకి జారుకుంటుంది. వేలాన్ని రద్దు చేయాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. సింగరేణిని ఎట్టి పరిస్థితుల్లో ప్రైవేటీకరించబోమని ఒకవైపు కేంద్ర మంత్రి చెపుతూనే మరోపక్క వేలం పాటలు పెట్టడం ఎందుకు? ఇది ప్రజలను పక్కదారి పట్టించడం కాదా! రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి పరిరక్షణ కోసం కేంద్రప్రభుత్వంపై తీవ్రంగా ఒత్తిడి తేవాలి. ప్రస్తుత రాష్ట్ర శాసనసభ సమావేశాల్లో ఏకగ్రీవ తీర్మానం చేయాలి. ●

# వానకాలం వ్యాధుల పట్ల జర జాగ్రత్త!

మోటె చిరంజీవి

ఎంతోకాలంగా ఎదురు చూసిన రుతుపవనాలు వచ్చాయి. వేసవితాపం నుండి ఉపశమనం పొందినప్పటికీ కురిసే వర్షం ఆహ్లాదకరంగా ఉన్నప్పటికీ రుతుపవనాల నుండి మనల్ని మనం జాగ్రత్తగా రక్షించుకోవడం చాలా ముఖ్యం. వర్షం మీకు మీ కుటుంబానికి తీవ్రమైన ఆరోగ్య ప్రమాదాలను కలిగించే వైరస్‌లు, అంటువ్యాధులను కూడా పుష్కలంగా తీసుకువస్తుంది. తేమతో కూడిన వాతావరణం, భారీవర్షాలు, గాలులతో కూడిన వాతావరణం అనేక అంటువ్యాధులను వ్యాప్తి చేస్తాయి. వర్షాకాలంలో మన రోగనిరోధక వ్యవస్థలు బలహీనపడతాయి. ఇది నీటి ద్వారా సంక్రమించే వ్యాధులు పెరగడానికి దారితీస్తుంది. వర్షాకాలంలో అనేక వైరస్‌లు,బ్యాక్టీరియా, ఇతర వ్యాధులు వచ్చే ప్రమాదం ఇతర సీజన్‌లతో పోలిస్తే రెట్టింపు అవుతుంది. పెరిగిన గాలితేమ, తేమబూజు, శిలీంద్రాలు, బ్యాక్టీరియాతో సహా సూక్ష్మజీవుల పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. అలాగే ప్రమాదకరమైన సూక్ష్మక్రిములు, అనేక రకాల వ్యాధుల వ్యాప్తికి దారితీస్తుంది. అనేక రుతుపవన వ్యాధులు ఆరోగ్యంపై గణనీయమైన ప్రతికూల ప్రభావాన్ని చూపే వరకు నిర్ధారణ చేయలేరు. ముందస్తుగా గుర్తించడం, కొన్ని ప్రాథమిక నివారణ, పరిశుభ్రత విధానాలు ఈకాలంలో సురక్షితంగా ఉంచుతాయి. కానీ ఈ సీజన్లో వ్యాధుల ప్రమాదం ఎక్కువ. వాస్తవానికి వర్షాకాలంలో తేమ చాలా ఎక్కువగా ఉంటుంది. దీనివల్ల బ్యాక్టీరియా, వైరస్‌లు వేగంగా పెరగడం ప్రారంభిస్తాయి. అటువంటి పరిస్థితిలో నీరు, ఆహారం, దోమల నుండి వ్యాధుల సంక్రమణ పెరుగుతుంది. వర్షాకాలంలో వేగంగా వ్యాప్తిచెందే వ్యాధులు కొన్ని ఉన్నాయి. ముఖ్యంగా పిల్లలే కొన్ని ఇన్ఫెక్షన్ల బారిన త్వరగా పడుతుంటారు.




అందుకే పిల్లలను వానాకాలంలో చాలా జాగ్రత్తగా చూసుకోవాల్సిన అవసరం ఉంది. వర్షాకాలంలో నీరు పేరుకుపోయి దోమలు ఎక్కువగా పెరుగుతాయి. దీనివల్ల మలేరియా, డెంగ్యూ, చికెన్‌గున్యా వంటి వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉంది. ఇవి దోమకాటు ద్వారా వ్యాపించే ప్రమాదకరమైన వ్యాధులు. వైరస్ ఇన్ఫెక్షన్లు, ఫంగల్ ఇన్ఫెక్షన్లు, బాక్టీరియల్ ఇన్ఫెక్షన్లు, పొట్ట ఇన్ఫెక్షన్లు, పాదాల ఇన్ఫెక్షన్లు వంటి వ్యాధులు కూడా ఈ కాలంలో చాలా సాధారణం. ఇవన్నీ వైరస్ సోకిన వ్యక్తి నుంచి మరొకరికి సులభంగా చేరే వైరల్ ఇన్ఫెక్షన్లు. ముఖ్యంగా పిల్లలకు ఇవి త్వరగా సోకుతాయి. జలుబు, ఫ్లూ, ఇన్ఫ్లూయేంజా, జ్వరం,గొంతునొప్పి, ఇతర గాలి ద్వారా వచ్చే ఇన్ఫెక్షన్లు కూడా వానాకాలంలో సీజన్లో పెరుగుతాయి. ఇవన్నీ అంటువ్యాధులు. నీటి ద్వారా వ్యాపించే వ్యాధులు వర్షాకాలంలో డయేరియా, కామెర్లు, హైపటైటిస్ ఎ, టైఫాయిడ్, కలరా, పొట్ట సంబంధిత ఇన్ఫెక్షన్లు నీటి ద్వారా వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. మురికినీటి వల్ల పైన చెప్పిన వ్యాధులు త్వరగా వస్తాయి. వానాకాలంలో న్యూమోనియా వంటి వ్యాధులు వేగంగా పెరుగుతాయి. వాస్తవానికి న్యూమోనియా ఉన్న బ్యాక్టీరియా, వైరస్‌లు గాలిలో ఉంటాయి. ఇది శ్వాస సమయంలో శరీరంలోకి చేరిపోతాయి. అలా పిల్లలకు త్వరగా సోకుతుంది. దీనివల్ల ఊపిరితిత్తులు గాలితో నిండిపోయి వాపు సమస్య కూడా వస్తుంది. డెంగ్యూ తదితర వ్యాధులు సోకినప్పుడు ఈ సీజన్లో పిల్లలకు ఆరోగ్యకరమైన ఆహారాన్ని ఇవ్వాలి. వర్షాకాలంలో వచ్చే జబ్బుల బారినపడి ఆస్పత్రుల చుట్టూ తిరగడం కంటే ముందే మేలుకొని జాగ్రత్తలు తీసుకోవడం మేలు. అన్ని విధాలుగా జాగ్రత్తలు పాటించినట్లయితే వివిధ వ్యాధుల నుండి మనల్ని మనం రక్షించుకోవచ్చు.

# ఇన్సూరెన్స్ ప్రీమియంకు పన్నురాయితీ అవసరం

జి.కిషోర్‌కుమార్

కేంద్ర ఆర్థిక మంత్రి బడ్జెట్‌ను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన సందర్భంలో బీమా పరిశ్రమకు సంబంధించిన కీలకమైన వివిధ అంశాలను ప్రస్తావించడం గమనార్హం. అంతర్జాతీయ బీమా మార్కెట్ పోకడలు, రాబోయే దశాబ్ద కాలంలో భారతదేశ ఇన్సూరెన్స్ మార్కెట్ వేగవంతంగా వృద్ధి చెందేందుకు ఉన్న అవకాశాలు, సాధారణ బీమా, వ్యవసాయ బీమా, ఇన్సూరెన్స్ పరిశ్రమ నియంత్రణా సంస్థగా ఉన్న 'ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ' బీమారంగానికి సంబంధించి తీసుకువస్తున్న అనేక నియంత్రణా మార్పుల గురించి ఆర్థిక సర్వేలో నివేదించారు. అంతర్జాతీయంగా ఆర్థిక వృద్ధిరేటు మందగమనంలో ఉండటం, ప్రస్తుతం నెలకొని ఉన్న ద్రవ్యోల్బణ పరిస్థితులు బీమా రంగానికి పలు సవాళ్లుగా నిలిచాయి. అధిక ద్రవ్యోల్బణం, కొవిడ్ విపత్తు వంటికారణాలు అంతర్జాతీయంగా పలు ఇన్సూరెన్స్ కంపెనీలరిజర్వ్ నిధులపై ప్రతికూల ప్రభావాన్ని చూపాయి. వస్తు ఉత్పత్తుల ద్రవ్యోల్బణం సేవల రంగానికి విస్తరించడంతో పరిస్థితి మరింత జటిలమైంది. ప్రపంచ బీమా మార్కెట్‌కు సంబంధించి, స్విస్‌రీ సంస్థ నివేదిక 2023 ప్రకారం ప్రీమియం ఆదాయం వృద్ధి రేటు 2021లో3.4శాతం ఉండగా,2022లో 1.1 శాతంగా ఉంది.సాధారణ బీమా పరిశ్రమ మాత్రం ప్రీమియం ఆదాయంలో 0.5 శాతం వృద్ధి నమోదు చేసింది. 2023వ సంవత్సరంలో ఆర్థిక వృద్ధిరేటు,పెరుగుతున్న మధ్యతరగతి, నూతన ఆవిష్కరణలు, నియంత్రణా వ్యవస్థల మద్దతు వంటి కారణాలతో భారతదేశ బీమా మార్కెట్ వృద్ధిని నమోదు చేసిందని ఆర్థిక సర్వే పేర్కొంది. 2023 ఆర్థిక సంవత్సరంలో జీవిత బీమా వ్యాప్తి మూడు శాతంగా, సాధారణ బీమా వ్యాప్తి ఒకశాతానికి పరిమితమైనది. బీమా సాంద్రతకు సంబంధించి జీవిత బీమా రంగంలో 2023 నాటికి 92యూఎస్ డాలర్స్‌గా సాధారణ బీమాకు సంబంధించి 70 యూఎస్ డాలర్స్‌గా ఉంది. కొవిడ్ అనంతరం కొంతమేరకు స్థిమితపడిన సాధారణ బీమాపరిశ్రమ 2023 ఆర్థికసంవత్సరానికి 7.7శాతం వృద్ధిరేటుకు పరిమితమైంది. తక్కువ ఆదాయం ఉన్నవారు ఆదాయఖర్చులలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ పెరుగుతున్న మధ్యతరగతి, అవసరాలనుగుణంగా ఖర్చుపెట్టే పద్ధతులలో వస్తున్నమార్పులు, ఆయుష్మాన్ భారత్ వంటి ప్రభుత్వ పథకాల ద్వారా 34.2 కోట్ల మంది ప్రజానీకానికి హెల్త్‌కార్డులు జారీచేయడం వంటి వాటి వలన ఆరోగ్యబీమా ప్రీమియం వృద్ధిరేటు సాధ్యపడింది. సాధారణ బీమా మార్కెట్‌లో 12శాతం మేరకు ప్రీమియం ఆదాయం వ్యవసాయ బీమా మార్కెట్‌దే. 2024 నుండి సరాసరి 2.5శాతం మేరకు పెరుగుదల ఉంటుందని అంచనా. పంటల బీమాకు సంబంధించి వివిధరకాల పథకాలను ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, శాటిలైట్ ఆధారిత సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి పంటల బీమాను విస్తృతంగా వర్తింపచేస్తామని కూడా ఆర్థిక సర్వేలో ప్రతిపాదించారు. 2047 నాటికి అందరికీ బీమా సౌకర్యం అనే నినాదంతో ప్రభుత్వం, ఐఆర్‌డిఎఐ అందరికీ బీమాసౌకర్యాన్ని వర్తింపచేసేందుకు అనేక చర్యలు తీసుకుంటోందని నివేదికలో ఉటంకించారు. దీనిలో భాగంగానే బీమా సుగమ్, బీమా వాహక్, బీమా విస్తార్ వంటి వివిధ పథకాలను గ్రామీణ,



పట్టణ ప్రజానీకానికి ఇన్సూరెన్స్‌సౌకర్యాన్ని అందించేందుకు ప్రత్యేకంగా రూపొందించామని పేర్కొన్నారు.అయితే పడిపోతున్న ప్రజల నిజఆదాయస్థాయి,క్షీణిస్తున్న ప్రజలకొనుగోలు శక్తి వంటి అంశాలను పరిగణనలోకి తీసుకోలేదు. భారతదేశ బీమా వ్యాపారాన్ని అంతర్జాతీయ విపణిలో విస్తరించేందుకు రీ ఇన్సూరెన్స్ రంగంలో అనేకమార్పులు చేపట్టారు. విదేశీ రీ ఇన్సూరెన్స్ బ్రాంచ్‌ల పెట్టుబడి మొత్తాన్ని 12.2 మిలియన్ డాలర్ల నుంచి 6.1మిలియన్ డాలర్లకు కుదించామని, అంతర్జాతీయ విపణిలో పోటీకితట్టుకుని నిలబడేలా అంతర్జాతీయ ఆర్థిక సేవలను అందించే ఇన్సూరెన్స్ కార్యాలయాల విధి విధానాలను సులభతరం చేశామని, దీనిలో భాగంగా 167 సర్క్యులర్‌లను రూపొందించడంతోపాటుగా 78నిబంధనలలో మార్పులుచేసి 28గా ఏకీకృతం చేశామని పేర్కొన్నారు. వివిధ ఇన్సూరెన్స్ కంపెనీలకు నిబంధనలను సులభతరం చేయడంలో భాగంగా నూతన పథకాలను ప్రవేశపెట్టేటప్పుడు ముందు అనుమతులు తీసుకుని తర్వాత ప్రవేశపెట్టే పద్ధతి నుండి ముందు ప్రవేశపెట్టి తర్వాత అనుమతులు తీసుకునే విధంగా మార్పులు చేశారు. ఫలితంగా మార్కెట్‌లో వస్తున్న మార్పులకనుగుణంగా వివిధ ఇన్సూరెన్స్ కంపెనీలు తమ పథకాలను త్వరితగతిన ప్రవేశపెట్టడానికి అవకాశం ఏర్పడుతుందని పేర్కొన్నారు.బీమా నియంత్రణా సంస్థ చేస్తున్న అనేక మార్పులు ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు అనుకూలంగా ఉన్నాయనే విమర్శను తోసిపుచ్చలేం. ఆరోగ్యబీమా వంటి పథకాలలో ఉన్న కఠిన నిబంధనలను తొలగించి పాలసీదారులు తమ ప్రయోజనాలకి అనుగుణంగా పథకాలను ఎంపిక చేసుకునే విధంగా సులభతరం చేయడం జరిగిందని పేర్కొన్నప్పటికీ ఆరోగ్యబీమా ప్రీమియంపై 18శాతం జిఎస్టీని విధించడం ప్రభుత్వ బాధ్యతారాహిత్యం. పట్టాదారుడు తాను చేసిన ఇన్సూరెన్స్ పాలసీ కవరేజికిసంబంధించిన వివరాలను తెలుసుకునేందుకు వీలుగా ఖాతాదారుల సమాచారపత్రం ఇచ్చేలా నూతన నిబంధనలు రూపొందించడమైనది. 2024 స్విస్‌రీ సంస్థ నివేదిక ప్రకారం 2024-2028 రాబోయే ఐదు సంవత్సరాలలో భారతదేశం మొత్తం ఇన్సూరెన్స్ ప్రీమియం ఆదాయం 7.1 శాతానికి పెరుగుతుందని, ఇది అంతర్జాతీయంగా చూసినప్పుడు 2.4శాతంగా ఉంటుందని ఆర్థికసర్వేలో పేర్కొన్నారు. జి-20 దేశాలుగా చూసినప్పుడు భారతదేశ బీమా పరిశ్రమ అత్యంత వేగవంతంగా అభివృద్ధి చెందుతున్నది. 2023 సంవత్సరం నాటికి భారతదేశ జిడిపిలో 3.8 శాతంగా ఉన్న బీమా వ్యాప్తి 2035 నాటికి 4.3 శాతానికి చేరుతుందని నివేదికలో పొందుపరిచారు. లైఫ్ ఇన్సూరెన్స్ వ్యాపార అభివృద్ధికి పెరుగుతున్న మధ్యతరగతి, యువతరం వారుతీసుకుంటున్న టర్మ్ ఇన్సూరెన్స్ పాలసీలవంటివి ప్రధాన కారణంగా భావించవచ్చు.సాధారణ బీమాప్రీమియం ఆదాయం 2024-25 సంవత్సరాల మధ్యకాలంలో సరాసరి 8.3 శాతంగా పెరుగుతుందని,ఆర్థిక వృద్ధిరేటు, బీమా ఉత్పత్తులపంపిణీ విధానాలలో వచ్చినమెరుగుదలలు నియంత్రణా వ్యవస్థల అనుకూల ధోరణులు, ఇస్తున్న మద్దతు దీనికి దోహదం చేస్తుందని సర్వేపేర్కొంది.రాబోయే దశాబ్దానికి ప్రీమియం ఆదాయం రెట్టింపు అవుతుందని బీమా వ్యాప్తి 4.5 శాతానికి చేరుతుందని అంచనా. ఈ విధంగా ఇన్సూరెన్స్‌వ్యాప్తిలో మెరుగుదల జరగాలంటే బీమా పాలసీదారునికి అనువుగా, స్నేహపూర్వకంగా సేవలందించాలి. 2023లో ఐఆర్‌డిఎఐకు రెండులక్షల కంప్లయింట్స్‌చేరాయి. వీటిలో 50శాతం మేర ఫిర్యాదులు పాలసీదారుల అవసరాలకు అనువైన పాలసీలను అమ్మకపోవడం, అనైతికవ్యాపార పద్ధతులకు సంబంధించినవే. సాధారణ బీమా రంగానికి సంబంధించి వచ్చిన ఫిర్యాదులలో 66 శాతం క్లయిమ్‌లు పరిష్కారానికి సంబంధించి జరుగుతున్న జాప్యం, క్లయిమ్స్‌ను నిరాకరించడం వంటివి. పాలసీదారుల ప్రయోజనాలకి భంగం కలిగిస్తున్న ఇన్సూరెన్స్ ప్రీమియంపై జిఎస్టీను రద్దు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఎంతైనా ఉంది. ఇన్సూ రెన్స్ పాలసీల ప్రీమియంకు ఇన్‌కమ్‌టాక్స్ రాయితీ ఇచ్చేలా ప్రత్యేక చట్టం చేయాలి. ●

# అసెంబ్లీ ఎన్నికల్లోను మనదే విజయం



## అతివిశ్వాసానికి పోవద్దు.. ఎన్డీయే వైఫల్యాలు ఎండగడదాం

### పార్లమెంటరీ పార్టీ సమావేశంలో సోనియాగాంధీ

**న్యూఢిల్లీ,జులై 31:** ప్రధానమైన రాష్ట్రాలకు అసెంబ్లీ ఎన్నికలు వస్తున్నందునపార్టీ కేడర్‌ను క్షేత్రస్థాయినుంచి చైతన్యం చేసేందుకు ఇప్పటి నుంచే ప్రణాళికలు అవసరమని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీచైర్‌పర్సన్‌సోనియా గాంధీ అభిప్రాయపడ్డారు. ప్రజల మద్దతు మనవైపే ఉందని, మనకు వాతావరణం సానుకూలంగా ఉందని అలా అని మితిమీరిన విశ్వాసం వద్దని ఆమె నాయకులకు సూచించారు. లోక్‌సభ ఎన్నికల్లోనే మనపట్ల ప్రజలకు ఉన్న అభిమానం ద్యోతమకమయందని అలాగని అతివిశ్వాసంతో వెళ్లవద్దన్నారు. క్షేత్రస్థాయినుంచి మళ్లీ పార్టీని బలోపేతం చేసుకోవాల్సిన అవసరాన్ని నొక్కి చెపుతూ అధికార పార్టీ వైఫల్యాలను కూడా ఆయా రాష్ట్రాల్లో ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు. మనం కష్టపడి పనిచేస్తే అసెంబ్లీ ఎన్నికల్లో కూడా విజయం మనదేనని ఆమె ధృఢంగా పలికారు. పార్టీఅనేక స్థానాల్లో ఓటమి చెందినప్పటికీ నరేంద్రమోడీ ప్రభుత్వం, ఆపార్టీ ఇప్పటికీ పాఠాలు నేర్చుకోలేదని లోక్‌సభ ఎన్నికల్లో వారి క్షీణత ఇందుకు నిదర్శనమని సోనియా అన్నారు. మతాలను విభజించి విద్వేషాలను రెచ్చగొట్టడం, విభిన్న మతాలను వేరుచేసి విద్వేషాలు రగిలించడం ఆపార్టీప్రధాన లక్ష్యం అన్నారు.

అదృష్టం కొద్దీ సుప్రీంకోర్టు సరైన సమయంలో జోక్యంచేసుకుందని ఆమె అన్నారు. ఉత్తరప్రదేశ్; ఉత్తరాఖండ్‌ప్రభుత్వాలు కన్వర్ యాత్రపరంగా జారీచేసి ఉత్తర్వులను సుప్రీం అడ్డుకోవడం కొంత ఊరటనిచ్చిందని అన్నారు. అయితే ఇది కేవలం తాత్కాలికం మాత్రమేనని ఇపుడు నిబంధనలు ఎలా ఆకస్మికంగా మారాయో చూడాలని ఆమె సూచించారు. ప్రభుత్వంలో పనిచేస్తున్న ఉద్యోగులుసైతం ఆర్‌ఎస్‌ఎస్ కార్యకలాపాల్లో పాల్గొనవచ్చన్న సరళీకృత ఉత్తర్వులు జారీ చేయడం వెనుక మతపరమైన ఆర్‌ఎస్‌ఎస్ సిద్ధాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడమే లక్ష్యంగా ఉందన్నారు. నాలుగు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్నాయని పార్టీ నాయకులు లోక్‌సభ ఎన్నికల్లో పార్టీకి లభించిన ప్రతిష్టను మరింత ఇనుమడింపచేస్తే కచ్చితంగా గెలుపు మనదేనన్నారు.

హర్యానా, మహారాష్ట్ర, జార్ఖండ్ అసెంబ్లీలతో పాటు జమ్ముకాశ్మీర్‌లకు కూడా ఎన్నికలు జరిగే అవకాశం ఉన్నందున రాష్ట్ర పార్టీ యూనిట్‌లను మరింతగా పటిష్టంచేయాలన్నారు. కేంద్ర బడ్జెట్‌ను ఆమె నిశితంగా విమర్శించారు. రైతులు, యువత డిమాండ్లను నిర్లక్ష్యంచేసిందని, వారి ఆశలనుపూర్తిగా నిరాశపరిచిందన్నారు. దేశం మొత్తం లక్షలాది మంది ప్రజలు నిరుద్యోగం,ధరల పెరుగుదలతో సతమతం అవుతుంటే ప్రధానిమోడీ, ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌లు మాత్రం బడ్జెట్ భేషుగ్గా ఉందని, అన్నివర్గాలప్రజల సంక్షేమానికి రూపొందించామని గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటుగా ఉందన్నారు.

# విషాదం జరిగిన తర్వాతనే రెడ్‌అలర్ట్



## అమిత్‌షా వ్యాఖ్యలపై కేరళ సిఎం విజయన్ కౌంటర్

**తిరువనంతపురం, జులై 31:** కేరళలో భారీ వర్షాలు కొండచరియలు విరిగిపడటం గురించి ముందుగానే రెడ్ అలర్ట్ పంపించామని ఆరాష్ట్రం పట్టించుకోలేదని కేంద్రహోంమంత్రి అమిత్‌షా ప్రకటించడంపై కేరళముఖ్యమంత్రి పినరయి విజయన్ ఖండించారు. వయనాడు దుర్ఘటన జరిగిన కొన్ని గంటల తర్వాత రెడ్ అలర్ట్‌లు వచ్చాయని తెలిపారు. అయితే రెస్క్యూవర్క్ కొనసాగుతున్న తరుణంలో ఇది నిందించుకునే సమయం కాదని ఆయన హితవు పలికారు. వయనాడులో 115 నుంచి 204 మిల్లీమీటర్ల వర్షాలు కురుస్తాయని కేంద్ర ప్రభుత్వ వాతావరణ శాఖ హెచ్చరిక జారీచేసిందని విజయన్ తెలిపారు.

తర్వాత 48 గంటల్లో 572 మిల్లీమీటర్ల వర్షం కురిసిందన్నారు. కొండచరి యలు విరిగిపడిన రోజు కేవలం ఆరెంజ్ అలర్ట్ మాత్రమే జారీచేసారన్నారు.విషాదం సంభవించే ముందు ఆప్రాంతంలో ఒక్కసారి కూడా రెడ్ అలర్ట్ ప్రకటించలేదని, కొండచరియలు విరిగి పడిన తర్వాత మాత్రమే ఉదయం ఆరు గంట లకు వారు రెడ్ అలర్ట్‌ప్రకటించారన్నారు. ఈనెల 30,31 తేదీల్లోనే గ్రీన్‌అలర్ట్‌ను జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా ఈనెల 29న జారీ చేసిందన్నారు. చిన్నపాటి కొండచరియలు విరిగిపడటం రాళ్లపేలుళ్లు సంభవించే అవకాశం ఉందని చెప్పిందన్నారు.

అయితే అప్పటికే భారీ వర్షం కురిసిందని, కొండచరియలు విరిగిపడ్డాయన్నారు. 23నుంచి 29వరకూ వరద హెచ్చరికలు జారీచేసే బాధ్యత ఉన్న కేంద్ర జలసంఘం, ఎలాంటి హెచ్చరికలు జారీచేయలేదని ఈ వాస్తవాలకు విరుద్ధంగా కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పార్లమెంటుకు సమాచారం ఇచ్చారని విజయన్ విమర్శించారు. కాగా ఈప్రమాదంలో ఇప్పటివరకూ 144 మందిమృతదేహాలు వెలికితీసామని, 191 మంది ఆచూకీ లభించలేదని అన్నారు. 5500 మందిని రక్షించామన్నారు 8వేలమందికిపైగా బాధితులను 82 శిబిరాలకు తరలించినట్లు వెల్లడించారు.

# ఇరాన్‌లో హమాస్ ఛీఫ్ హనియా హత్య!



**టెహ్రాన్, జులై 31 :** హమాస్‌కు భారీ ఎదురు దెబ్బ తలింది. ఆ సంస్థ ఇస్మాయిల్ హనియా ఇరాన్ టెహ్రాన్‌లో జరిగిన దాడిలో మరణించాడు. గత కొన్ని నెలలుగా ఇజ్రాయెల్‌తో పోరాటం చేస్తున్న హమాస్‌కు భారీ ఎదురు దెబ్బ తగిలింది. ఈ సంస్థ చీఫ్ ఇస్మాయిల్ హనియా ఇరాన్‌లో హత్యకు గురయ్యాడు. ఈ విషయాన్ని ఇరాన్ ప్రభుత్వం మీడియా సంస్థ ప్రెస్ టీవీ బుధవారం ప్రకటించింది. ఇస్లామిక్ కూడా ఈ విషయాన్ని ధ్రువీకరించింది. దీనిని ఇజ్రాయెల్ దాడిగా అభివర్ణించింది. టెహ్రాన్‌లోని ఇంటి వద్ద జరిగిన దాడిలో హనియా, ఆయన బాడీగార్డ్ మృతి చెందినట్లు పేర్కొంది. ఆయన ఇరాన్ నూతన అధ్యక్షుడు మసూద్ పెజిష్కియాన్ ప్రమాన స్వీకార కార్యక్రమానికి హాజరై ఇంటికి వచ్చిన తర్వాత దాడి జరిగినట్లు చెబుతున్నారు. ఈ ఘటనపై దర్యాప్తు మొదలైంది. హనియా మరణంపై హమాస్ పొలిటికల్ బ్యూరో సభ్యుడు ముసా అబు మర్జుక్ ఓ ప్రకటన విడుదల చేశారు. 'ఇది కుట్రపూరితమైన చర్య. దీనికి బదులు తప్పదు' అంటూ ఇజ్రాయెల్‌పై ప్రతీకార హెచ్చరికలు చేశాడు.

ఇజ్రాయెల్ వైమానిక దాడిలో తమ చీఫ్ మృతి చెందాడని హమాస్ ఆరోపించింది. అటు ఈ హత్య ఘటనను పాలస్తీనా అధ్యక్షుడు అబ్బాస్ తీవ్రంగా ఖండించారు. హనియా మృతి వార్తల కథనాలను అమెరికా అధ్యక్ష భవనం వైట్ హౌస్ తెలుసుకుంది. అయితే వాటిపై స్పందించేందుకు మాత్రం శ్వేతసౌధం అధికారి ప్రతినిధి నిరాకరించారు. మరోవైపు ఇజ్రాయెల్ మాత్రం ఈ ఘటనపై ఎటువంటి ప్రకటన చేయలేదు. హనియా 1963లో గాజా సిటీకి సమీపంలో ఓ శరణార్థి శిబిరంలో జన్మించాడు.1980ల చివర్లో తొలి ఇంతిఫాదా సమయంలో హమాస్‌లో చేరాడు. 1990 తొలిసారి హనియా పేరు వెలుగులోకి వచ్చింది. హమాస్ వ్యవస్థాపకుడు అహ్మద్ యాసిన్‌కు ఇతడు అత్యంత సన్నిహితుడు. రాజకీయ పరమైన సలహాలిస్తూ ఆయనకు కుడిభుజంగా మారాడు. అంచెలంచెలుగా ఎదుగుతూ సంస్థలో అనేక ర్యాంక్‌లు చేపట్టాడు. 2004లో ఇజ్రాయెల్ దాడుల్లో అహ్మద్ యాసిన్ హతమైన తర్వాత హమాస్‌లో కీలక పాత్ర పోషించాడు. 2006లో పాలస్తీనాస్టేట్ ప్రధానిగా ఎంపికైన గాజా పట్టిని పాలించాడు. అయితే, 2007 జూన్ పాలస్తీనా నేషనల్ అథారిటీ అధ్యక్షుడు మహమూద్ అబ్బాస్ అతడిని పదవి నుంచి తొలగించారు.

# పూజా ఖేద్కర్‌పై యుపిఎస్‌సి వేటు



## పరీక్షలకు హాజరుకాకుండా జీవితకాలం నిషేధం

**న్యూఢిల్లీ,జులై 31:** మహారాష్ట్ర పూణెకు చెందిన పూజా ఖేద్కర్‌ను ఐఎఎస్‌గా ఎంపికచేయడాన్ని కేంద్రయూనియన్ పబ్లిక్‌సర్వీస్ కమిషన్ రద్దుచేసింది. అంతేకాకుండా జీవిత కాలం పాటు ఆమె యుపిఎస్‌సి పరీక్షలు రాయకుండా నిషేధం విధించింది. ఇప్పటికే ఆమె అనేకసార్లు బోగస్ గుర్తింపుతో పరీక్షలురాయడంతో యుపిఎస్‌సి తీవ్రంగా పరిగణించింది. యుపిఎస్‌సి ఇందుకు సంబంధించి ఒక ప్రకటన విడుదలచేసింది. సివిల్ సర్వీస్ పరీక్షల నియమనిబంధనలను పూజా ఉల్లంఘించిందని ఇందుకు సంబంధించి షోకాజ్ నోటీసును కూడా జారీచేసామని యుపిఎస్‌సి వెల్లడించింది. పూజా మనోరమా, దిలీప్ ఖేద్కర్‌లు సివిల్‌సర్వీస్‌పరీక్షలు 2022లో ఈ అభ్యర్థిని సిఫారసుచేసారని ఇందుకు సంబంధించి ఆమె అక్రమమార్గాల్లోనే లబ్దిపొందినట్లు విచారణలో రుజువయిందని అన్నారు. బోగస్ గుర్తింపు ధృవీకరణను జతచేసినట్లు విచారణలో తేలిందని యుపిఎస్‌సి వెల్లడించింది. 34 ఏళ్ల పూజాఖేద్కర్ ఈనెల 25వ తేదీ నోటీసుకు వివరణ పంపించారని అయితే ఆగస్టు 4వ తేదీవరకూ తనకు గడువు కోరారని యుపిఎస్‌సి ఇందుకు సంబంధించి ఆమెకు ఈనెల 30వ తేదీవరకూ మాత్రమే గడువు ఇచ్చినట్లు కూడా వెల్లడించింది. ఇదే చివరి అవకాశమని,ఎలాంటి గడువు పొడిగింపు ఉండదని కూడా స్పష్టంచేసినట్లు తెలిపారు. గడువులోపు స్పందన రానిపక్షంలో యుపిఎస్‌సి చర్యలు తీసుకుంటుందని కూడా తెలిపింది. గడువులోపు ఆమె తన సంజాయిషీ ఇవ్వడంలో విఫలం అయ్యారని ఇందుకు సంబంధించి నియమించిన ప్యానెల్ వివరించింది. యుపిఎస్‌సి వద్ద అందుబాటులో ఉన్న రికార్డులను జాగ్రత్తగా పరీక్షించిందని, సిఎస్‌ఇ 2022 నిబంధనలు పూర్తిగా ఉల్లంఘించారని యుపిఎస్‌సి వెల్లడించింది. అన్ని అంశాలను పరిశీలించిన తర్వాత సిఎస్‌ఇ2022లో ఆమె అభ్యర్థిత్వాన్ని రద్దుచేస్తున్నట్లు ప్రకటించారు. అలాగే యుపిఎస్‌సి పరీక్షలకు హాజరుకాకుండా ఆమెను శాశ్వతంగా డీబార్‌చేసినట్లు ప్రకటించింది.

పూజాఖేద్కర్ వ్యవహారంతో మొత్తం 15వేల మంది అభ్యర్థుల డేటాను పరిశీలించింది. 2009 నుంచి 2023వరకూ ఎంపికయిన ఐఎఎస్ అభ్యర్థుల డేటాను మొత్తం పరిశీలించారు. పూజా మనోరమ దిలీప్ ఖేద్కర్ తప్ప మరే ఇతర అభ్యర్థులు కూడా సిఎస్‌ఇ నిబంధనలప్రకారం అనేకసార్లు పరీక్షలకు హాజరుకాలేదని అన్నారు. పూజా మనోరమ దిలీప్ ఖేద్కర్ వ్యవహారంలో యుపిఎస్‌సి వద్ద ఉన్న ప్రామాణిక విధానం ప్రకారం ఆమె అనేకసార్లు పరీక్షలకు వచ్చినట్లు గుర్తించలేక పోయిందని ఆమె పేరును మార్చుకోవడమే కాకుండా ఆమె తల్లితండ్రుల పేర్లుకూడా మార్చివేసిందని యుపిఎస్‌సి గుర్తించింది. ఈ ప్రామాణిక స్క్రీనింగ్ వ్యవస్థను పరీక్షించేందుకు మరింత కట్టుదిట్టం చేసినట్లు తేలింది. ప్రతి ఏటా అభ్యర్థులు సమర్పించే వేలాది సర్టిఫికేట్లు సమగ్ర తనిఖీ చేయడం కూడా కష్టమేనని వాటి సహేతుకతను నిర్ధారించడం కూడా సంక్లిష్ట వ్యవహారమని వెల్లడించింది.

# కేరళ సిఎం సహాయ నిధికి అదానీ, విక్రమ్ భారీ విరాళాలు

**తిరువనంతపురం, జులై 31:** వయనాడ్‌లో కొండచరియలు విరిగిపడిన ఘటనలో దాదాపు 180 మందికిపైగా మృతిచెందినఘటన యావత్ దేశాన్ని కలిచి వేస్తోంది. ఈ క్రమంలో బాధిత కుటుంబాలను ఆదుకునేందుకు ప్రభుత్వంతో పాటు దేశవ్యాప్తంగా పలువురు ప్రముఖులు ముందుకు వస్తున్నారు. వయనాడ్ విషాదంపై అదానీ గ్రూప్ తీవ్ర విచారం వ్యక్తం చేసింది. ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు ప్రముఖ పారిశ్రామిక వేత్త గౌతమ్ అదానీ ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. ఇలాంటి సమయంలో కేరళ ప్రజలకు అదానీ గ్రూప్ అండగా నిలబడుతుందని అన్నారు. బాధిత కుటుంబాలను ఆదుకునేందుకు రూ.5 కోట్ల విరాళం ప్రకటించారు. అదానీ గ్రూప్‌తో పాటు, ఆర్పీ గ్రూప్ రవి పిళ్లై, లూలు గ్రూప్ ఇంటర్నేషనల్ ఛైర్మన్ ఎంఎయూసఫ్, అలీ, కల్యాణ్ జువెలర్స్ ఛైర్మన్ ఎండి టిఎస్ కల్యాణ రామన్‌లు కూడా ఒక్కొక్కరూ రూ.5 కోట్ల విరాళాన్ని సిఎం సహాయనిధికి అందిస్తున్నట్లు ప్రకటించారు. వయనాడ్ ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలను ఆదుకునేందుకు సిఎం రిలీఫ్ ఫండ్‌కు రూ.20లక్షలు విరాళంగా ఇస్తున్నట్లు నటుడు విక్రమ్ ప్రకటించారు.



## వీధికుక్కల ఏరివేతకోసం
# టర్కీలో కొత్త చట్టం
### ప్రతిపక్షాలు, జంతుప్రేమికుల నిరసన

**అంకారా, జులై 31:** టర్కీ వీధుల్లో మిలియన్ల కొద్దీపెరిగిపోతున్న వీధి కుక్కలను తొలగించేందుకు టర్కీ ప్రభుత్వం కొత్త చట్టం అమలుకు తెచ్చింది. టర్కిష్ గ్రాండ్ నేషనల్ అసెంబ్లీ ఈ చట్టాన్ని యుద్ధప్రాతిపదికన ఆమోదించింది. వచ్చే వేసవిలోపే ఈ చట్టం అమలుకు తీసుకు వచ్చే లక్ష్యంతో టర్కీ అధికార ప్రభుత్వం ఈ జాగిలాల తొలగింపు చట్టాన్ని ఆమోదించింది. దీనిపై జంతుప్రేమికులు, హక్కుల కార్యకర్తలు భారీ ఎత్తున నిరసన ప్రకటించారు. ఈ చట్టం అమలుకువస్తే వీధి శునకాలను తొలగించడం లేదా చంపడం నిర్మూలించడం వంటిపనులు విధిగాచేస్తారని అందుకు ప్రభుత్వం మూల్యం చెల్లించాల్సి ఉంటుందంటూ నిరసన తెలిపారు. ఈచట్టాన్ని వెంటనే రద్దుచేయాలని లేనిపక్షంలో ప్రభుత్వం అందుకు మూల్యం చెల్లించుకుంటుందని హెచ్చరించారు.అధ్యక్షుడు ఎర్డొగాన్ మాట్లాడుతూ దేశంలో పెచ్చుమీరుతున్న వీధి కుక్కల బెడదను నివారించేందుకు ఈ కొత్తచట్టం అనివార్యం అవుతున్నదని పేర్కొన్నారు. అయితే వీధి కుక్కల పెరుగుదల అంశం మాత్రం ఈ బిల్లులోప్రస్తావన చేయలేదు. ఇస్తాంబుల్‌లోని ఇసపేన్ స్క్వేర్‌లో వందలాదిమంది గుమికూడి ప్రభుత్వానికి నిరసన తెలిపారు. ఈ చట్టాన్ని మేం వీధుల్లో రాస్తామని, వీధి జాగిలాలపట్ల సానుభూతి ప్రజల్లో పెంచుతామని అన్నారు. అలాగే రాజధాని అంకారా నగరంలో జంతుప్రేమికులు మున్సిపల్ కార్యాలయాల ఎదుట భారీ స్థాయిలో నిరసన ప్రదర్శించారు.



# బీరుట్‌పై ఇజ్రాయెల్ దాడి!

**టెల్‌అవీవ్, జులై 31 :** హెచ్‌బొల్లాపై ప్రతీకార దాడులు తప్పవని మూడురోజులుగా హెచ్చరిస్తున్న ఇజ్రాయెల్ లెబనాన్ రాజధాని బీరుట్‌పై క్షిపణులు ప్రయోగించింది. తమ దేశంపై ఇటీవల రాకెట్ దాడికి పాల్పడి 12 మంది చిన్నారులు, యువత మృతికి కారణమైన హెజ్‌బొల్లా ఉగ్రవాద సంస్థ కమాండర్ ఫాద్ షుక్ర్ లక్ష్యంగా ఈ దాడి జరిపింది. ఈ దాడిలో పలు భవనాలు ధ్వంసమయ్యాయి.

ఓ గుర్తు తెలియని వ్యక్తి మరణించారని, షుక్ర్‌కు ఎలాంటి ప్రాణహాని జరగలేదని హెజ్‌బొల్లా వర్గాలు పేర్కొన్నట్లు సమాచారం. ఫాద్‌ను అంతమొందించడానికి ఇజ్రాయెల్ చేసిన ప్రయత్నం విఫలమైందని అతడు ప్రాణాలతో బయటపడ్డాని లెబనాన్ పలు వార్తసంస్థలు పేర్కొంటున్నాయి. ఓ డ్రోన్ ద్వారా ఇజ్రాయెల్ లక్ష మూడు మిస్సైళ్లను ప్రయోగించిందని లెబనాన్ ఆధ్వర్యంలోని వార్తా సంస్థ ఎన్ఎన్ఏ వెల్లడించింది. రాజధాని దక్షిణ ప్రాంతంలో శక్తిమంతమైన పేలుడు శబ్దాలు వినిపించాయంది.

ఇరాన్ మద్దతుగల ఉగ్రవాదులకు అది గట్టి పట్టున్న ప్రదేశం. అయితే ఇజ్రాయెల్ ఆక్రమిత గోలన్ హైట్స్‌లో దాడితో తమకు ఎటువంటి సంబంధం లేదని లెబనాన్ హెజ్‌బొల్లా ఉగ్రవాద సంస్థలో దీర్ఘకాలికంగా ఫాద్ షుక్ర్ పనిచేస్తున్నాడు. సంస్థ ప్రధాన కార్యదర్శి హసన్ నస్రల్లాకు సలహాదారుగా వ్యవహరిస్తున్నాడు. 1983లో బీరుట్‌లోని అమెరికా మైరైన్ కార్ప్స్ బ్యారక్స్‌పై దాడిలో కీలక పాత్ర పోషించాడు. అనాటి ఘటనలో 24 మంది అమెరికా సైనిక సిబ్బంది మృతి చెందారు. షుక్ర్ గురించి సమాచారం అందించిన వారికి అయిదు మిలియన్ల రివార్డు అందిస్తామని అమెరికా ప్రకటించింది.



## కేరళకు కొండచరియల ముప్పు
# ముందే హెచ్చరించాం
### రాజ్యసభలో హోంశాఖ వివరణ

**న్యూఢిల్లీ,జులై 31:** భారీ వర్షాలు వరదల కారణంగా కేరళలో కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉందని ఈనెల 23వ తేదీనే కేరళ ప్రభుత్వాన్ని హెచ్చరించామని రాజ్యసభలో కేంద్ర హోంశాఖమంత్రి అమిత్‌షా వెల్లడించారు. కేరళ ప్రభుత్వాన్ని వారం క్రితమే కేంద్రం హెచ్చరించిందని వాయనాడు వంటిప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉందని తెలిపారు. ఈ ముందస్తుహెచ్చరికలతోనే కేంద్రం ఎన్డీఆర్‌ఎఫ్ బృందాలను కేరళకు పంపించిందని దక్షిణాది రాష్ట్రంలో భారీ వర్షాలు కురిసే ప్రమాదం ఉందన్న వాతావరణ హెచ్చరికలు కూడా తెలియజేసినట్లు తెలిపారు. కేరళకు ముందుగానే తొమ్మిది ఎన్డీఆర్‌ఎఫ్ బృందాలను పంపించినట్లు తెలిపారు. కేరళ ప్రభుత్వం సకాలంలో అక్కడి జనావాసాలనుంచి ప్రజలను ఖాళీ చేయించడంలో విఫలం అయిందని అమిత్‌షా రాజ్యసభలో తెలిపారు. ప్రపంచంలో నాలుగు దేశాల్లోనే ఎప్పటికప్పుడు ప్రకృతి వైపరీత్యాల ముప్పును ముందుగానే గుర్తించే వ్యవస్థలున్నాయని, కనీసం వారం రోజులు ముందుగానే సమాచారం తెలుసుకునే వ్యవస్థలు మనకు ఉన్నాయని, ఆ నాలుగుదేశాల్లో భారత్‌కూడా ఒకటని కేంద్రమంత్రి వివరించారు. ఎన్డీఆర్‌ఎఫ్ బృందాలు వచ్చిన వెంటనే కేరళప్రభుత్వం ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకుని ఉండి ఉంటే భారీస్థాయి ప్రాణాపాయంనుంచి తప్పుకునే అవకాశం ఉండదని అమిత్‌షా వివరించారు. కేరళ ప్రభుత్వానికి నరేంద్రమోడీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని, వయనాడు ప్రమాదంనుంచి బయటపడేందుకు అన్ని విధాలుగా సహకరిస్తామని సాయం అందిస్తామని తెలిపారు. కేంద్ర మంత్రి జార్జికురియన్ ఇప్పటికే వాయనాడును సందర్శించారని, ప్రధానిమోడీ వాయనాడు పరిస్థితిపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నారని హోంమంత్రి తెలిపారు.


ఉన్నతస్థాయిలో కేంద్ర ప్రభుత్వం పర్యవేక్షణ చేస్తోందని, ప్రధానిమోడీ స్వయంగా సమీక్షిస్తున్నారని, అంతేకాకుండా ముప్పు, ముంపు ప్రాంతాలకువెళ్లాలని ఆదేశం చారని హోంశాఖలో రెండు కంట్రోల్‌రూమ్‌లు కూడా ఏర్పాటు చేసామని, నిరంతరం పనిచేస్తుం టాయని ఆయన ఆన్నారు. ఆర్మీ, ఎయిర్‌ఫోర్స్ సహాయక చర్యల్లో నిమగ్నంఅయ్యాయని, ఆర్మీ సిబ్బంది ఎక్కువ సంఖ్యలోపంపించారని, రెండు ఎయిర్‌ఫోర్స్ హెలికాప్టర్లు కూడా అక్కడకు చేరుకుని సహాయ చర్యల్లో పాల్గొన్నట్లు తెలిపారు.

# వయనాడులో పోర్టబుల్ వంతెనలు
### రెండో ప్రపంచ యుద్ధంలో వాడిన బెల్లీ బ్రిడ్జిలు



**న్యూఢిల్లీ, జులై 31:** భారీ వర్షాలకు కొండచరియలు విరిగిపడి భీభత్సం సృష్టించడంతో కేరళలోని వయనాడు అతలాకుతలం అయింది. కొండ చరియలు విరిగిపడిన ప్రాంతాలనుంచి ప్రజలను రక్షించేందుకు సహాయక బృందం తాత్కాలిక వంతెనలను ఉపయోగిస్తోంది. రోడ్డు మార్గాలు ధ్వంసమై రాకపోకలకు వీలులేని ప్రాంతాల నుంచి వీటిద్వారా ప్రజలను తరలిస్తున్నారు. రెండో ప్రపంచ యుద్ధం సమయంలో ఉపయోగించిన వీటిని బేలీ వంతెనలు అని పిలిచేవారు. వయనాడులోని ప్రభావితప్రాంతాలకు ఈపోర్టబుల్ వంతెన నిర్మాణానికి కావాల్సిన పరికరాలను ఢిల్లీ, బెంగళూరులనుంచి రప్పించారు. ఆర్మీబృందం బ్రిడ్జల నిర్మాణంచయేపట్టిందని కేరళ మంత్రి కె రాజన్‌మీడియాకు తెలిపారు. సహాయక చర్యలకు ఇవి ఎంతో కీలకమన్నారు. కొండచరియలు విరిగిపడటంతో రోడ్డుమార్గాలు ధ్వంసమైన ప్రాంతాల్లో చిక్కుకున్న ప్రజలను తరలించేందుకు పోర్టబుల్‌బ్రిడ్జలను వాడిన దృశ్యాలు కూడా ఆర్మీ ఇపుడు సోషల్ మీడియాలో పోస్టుచేసింది. రెండోప్రపంచ యుద్ధంలో బ్రిటిషన్లు ఈ పోర్టబుల్ వంతెనలను అభివృద్ధిచేసారు. వీటిలో ఉపయోగించే పరికరాలను ఒక ప్రాంతంనుంచి మరొక ప్రాంతానికి సులువగా సరఫరాచేయవచ్చు. వాటిని అసెంబుల్‌చేసేందుకు ప్రత్యేక టూల్స్ అవసరం ఉండదు. ప్రకృతి విపత్తు సమయంలో తాత్కాలిక నడక మార్గాలుగా ఉపయోగిస్తున్నారు. యుద్ధం సమయంలో ఈ వంతెనలను రూపొందించడంలో కీలకంగా వ్యవహరించిన బ్రిటిష్ వార్ ఆఫీస్‌లోని సివిల్ షర్వెంట్ డొనాల్డ్ బెలీపేరుమీదుగా వాటిని అలా పిలుస్తున్నారు. అప్పుడు నిర్మించిన ఈ వంతెనలు ట్యాంకుల బరువును కూడా మోయగలిగే సామర్థ్యంతో ఉన్నాయని అవిలేకపోతే మనంయుద్ధం గెలిచే వారమే కాదని బ్రిటన్ ఫీల్డ్ మార్షల్ విస్కౌంట్ బెర్నార్డ్ మోంటహ్‌గొమెరీ అభిప్రాయం వ్యక్తంచేసారు.

# హారిస్‌తో చర్చిస్తానో.. లేదో



### అమెరికా మాజీ అధ్యక్షుడు ట్రంప్

**న్యూయార్క్, జులై 31:** అధ్యక్ష ఎన్నికల బరిలో ప్రత్యర్థి కమలా హారిస్‌తో చర్చిస్తానో లేనో చెప్పలేనని రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి, అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఒక వార్త ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. ఈ భేటీకి ఉన్న విలువెంత అని ఆయన ప్రశ్నించారు. 'చర్చిస్తే చర్చిస్తాను. లేదంటే అలా చేయకుండా ఉండటానికి కారణాన్ని చెబుతాను' అని అన్నారు. విలేకరి పదే పదే నొక్కి అడిగినప్పుడు ఆయన ఈ మేరకు స్పందించారు. తానెవరో, హారిస్ ఏమిటో అందరికీ తెలుసునన్నారు. రాష్ట్రాల్లో ఓటింగ్ మొదలయ్యేందుకు ముందే ఎలాంటి ముఖాముఖి అయినా జరగాల్సిన అవసరం ఉందని చెప్పారు. కమలా ముఖాముఖి చర్చకు ట్రంప్ భయపడుతున్నారని ఆమె ఎద్దేవా చేస్తోంది. ఈ సారి తాను ఎన్నికైన తర్వాత క్రైస్తవులు ఇకపై ఎంతమాత్రం ఓటు వేయడానికి వెళ్లాల్సిన అవసరం ఉండదని ఒక కార్యక్రమంలో చేసిన వ్యాఖ్యలపై ట్రంప్ సమాధానం చెప్పాల్సి రావడం కూడా మరో కారణమని పేర్కొంటోంది. తనపై జరిగిన హత్యాయత్నాన్ని టీవీలో ప్రత్యక్ష ప్రసారంలోచూపితన సతీమణి మెలనియా ఆందోళనక గురయ్యారని, కాసేపు ఏమీ మాట్లాడలేకపోయారని ట్రంప్ చెప్పారు. ఆ ఘటన తర్వాత కూడా తాను బహిరంగ ర్యాలీల విషయంలో వెనకడుగు వేయనని స్పష్టం చేశారు.పౌరహక్కుల కోసం ఉద్యమించడంలో అగ్రగణ్యురాలైన ఉపాధ్యక్షురాలు కమలాహారిస్ స్ఫూర్తిదాయక నేత అని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ పేర్కొన్నారు.

# పాలస్తీనాను పోలియో మహమ్మారి ప్రాంతంగా ప్రకటించిన గాజా!

**గాజా, జులై31:** పాలస్తీనా ప్రాంతలో పోలియో మహమ్మారి కలకలం రేపుతోంది. పాలస్తీనా ప్రాంతాన్ని పోలియో మహమ్మారి ప్రాంతంగా గాజా ఆరోగ్యశాఖ ప్రకటించింది. ఇజ్రాయెల్ సైనిక చర్య వల్ల ఇక్కడ ఆరోగ్య మౌలిక సదుపాయాలు దెబ్బతిన్నాయని.. ఈ పరిస్థితులు వైరస్ పునరుజ్జీవానికి దారి తీశాయిని ఆరోపించింది. దక్షిణ ఖాన్ యూనిస్ ప్రాంతంలో సేకరించిన మురుగు నీటి నమూనాల్లో సిపివి2 రకం కనిపించిందని ఆరోగ్యశాఖ ప్రకటించింది. ఏవైనా పోలియో కేసులు నమోదయ్యాయా అనే వివరాలను వెల్లడించలేదు. అయితే వైరస్ ఉనికి, గాజా స్ట్రిప్ సహా పొరుగు దేశాల్లోని నివాసితులకు ఆరోగ్యముప్పు. ప్రపంచ పోలియో నిర్మూలన కార్యక్రమానికి ఎదురుదెబ్బ అని పేర్కొంది.



రాజధాని నిర్మాణానికి సీఎం చంద్రబాబుకు విరాళం అందిస్తున్న ఎన్ఆర్ఐ తుమ్మల మధుస్మిత

# రాజధాని అమరావతికి రూ.4 లక్షల విరాళం

**విజయవాడ,జూలై 31,ప్రభాతవార్త ప్రతినిధి:** అమరావతి రాజధాని నిర్మాణానికి భారీగా విరాళాలు వస్తున్నాయి,సామాన్యులనుంచి అన్ని స్థాయిల వారు అమరావతి పునర్నిర్మాణానికి తమ వంతు సాయం అందిస్తున్నారు. ఈ నేపథ్యంలో రాజధాని అమరావతికి అమెరికాలోని న్యూజెర్సీలో పనిచేస్తున్న తుమ్మల మధుస్మిత అనే మహిళ రూ. 4లక్షలు విరాళంగా అందించారు. సచివాలయంలో ఆమె సీఎం చంద్రబాబును కలిసి ఈ మేరకు చెక్ అందించారు. మధుస్మిత మీడియాతో మాట్లాడుతూ అమరావతి అభివృద్ధి చెందితే యువతకు ఉపాధి అవకాశాలు మెరుగవుతాయన్నారు. విద్యాసంస్థలు, వాణిజ్యవ్యవస్థ బాగుపడుతుందన్నారు. రాజధాని నిర్మాణానికి తన వంతు స హకారంగా ఈ విరాళాన్ని అందించినట్టు ఆమె తెలిపారు. ఈ సందరభంగా మధుస్మితను ముఖ్యమంత్రి అభినందించారు. ప్రతి ఒక్కరూ రాజధాని నిర్మాణంలో భాగస్వాములవ్వాలని సీఎం పిలుపునిచ్చారు. రాష్ట్రాభివృద్ధిలో ప్రజాభాగస్వామ్యం అత్యావసరమన్నారు.

# టిబి నిర్మూలనకు పటిష్టమైన చర్యలు

## పెద్దలకు టిబి, బిసిజి టీకాల లక్ష్యాన్ని చేరుకోవాలి

## ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ సి.హరికిరణ్

**సచివాలయం. జూలై 31. ప్రభాతవార్త.** పెద్దలకు టీబీ బిసిజి టీకాలు వేయడంలో నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకోవాలని అధికారులను ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ సి.హరికిరణ్ ఆదేశించారు. బుధవారం మంగళగిరిలోని ఎపిఐఐసి టవర్స్ లోని వైద్య ఆరోగ్య శాఖ ప్రధాన కార్యాలయంలో బుధవారం జాతీయ టీబీ నిర్మూలనా కార్యక్రమంపై అధికారులతో కమీషనర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ సి.హరికిరణ్ మాట్లాడుతూ ఇప్పటి వరకు 17.78 లక్షల మందికి టీబీ బిసిజి టీకాలు వేశారని, 50 లక్షల మందికి టీకాలు వేయాలన్న లక్ష్యాన్ని చేరుకునేందుకు మరింత కృషి చేయాలని సూచించారు. టీబీ పెషెంట్లకు అదనపు పోషకాహారాన్ని పంపిణి చేసేందుకు గాను పలు పారిశ్రామిక వేత్తల్ని సంప్రదించాలన్నారు. జిల్లా పరిశ్రమ అధికారుల సహాయాన్ని తీసుకోవడం ద్వారా మరింత విస్తృతంగా దీన్ని అమలు చేయాలన్నారు. సబ్ సెంటర్లో కూడా టీబీ శాంపిల్లను సేకరించాలన్నారు. టీబీ పరీక్షలు నిర్వహించేందుకు ఇప్పటికే ఉన్న ల్యాబ్ లతో పాటు ఇంకా అవసరమైన ల్యాబ్ ల విషయమై ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. రాష్ట్రంలో టీబీ నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. టీకాలు వేసేటప్పుడు ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ గుర్తింపు సంఖ్యను కూడా ఎఎన్ఎంలు క్రియేట్ చేయాలన్నారు. ప్రాథమిక దశలోనే టీబీని గుర్తించడం ద్వారా మరింత సమర్థవంతంగా టీబీని నిర్మూలించవచ్చని అభిప్రాయపడ్డారు. టీబీ రోగులకు సరిపడా మందుల్ని అందుబాటులో ఉంచాలన్నారు. ఎక్కడా మందుల కొరత రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. దేశ వ్యాప్తంగా 35 నుండి 40 శాతం వరకు టీబీ బారిన పడుతున్నారన్నారు. 2025 నాటికి టీబీ రహిత రాష్ట్రంగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దేంకు అన్ని విధాల చర్యలు తీసుకోవాలన్నారు. టీబీ విభాగంలో ఖాళీ పోస్టుల భర్తీకి ప్రదిపాదనల్ని సిద్ధం చేయాలన్నారు. గత ఏడాది 84 వేల టీబీ కేసుల్ని గుర్తించగా, ఈ ఏడాది జనవరి నుండి జూన్ వరకు 43 కేసుల్ని గుర్తించామని, రాష్ట్ర టీబీ అధికారి జేడీ డాక్టర్ టి.రమేష్ వివరించారు. 94 శాతం మంది టీబీ రోగులకు విజయవంతంగా చికిత్స అందించి స్వస్థత చేకూర్చామన్నారు. స్టేట్ కన్సల్టెంట్లు, ఐటి నిపుణులు తదితర అధికారులు ఈ సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు.

# వంద రోజుల్లో స్నేహపూర్వక పారిశ్రామిక విధానం

**- రాష్ట్ర పారిశ్రామిక,వాణిజ్య,ఆహారశుద్ధి శాఖమంత్రి టి.జి.భరత్**



పబ్లిసిటీ సెల్లో మాట్లాడుతున్న పరిశ్రమల శాఖ మంత్రి టిజి భరత్

**సచివాలయం,జూలై 31,ప్రభాతవార్త :** రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు అవసరమైన పెట్టుబడులను పెద్దఎత్తున ఆకర్షించి తద్వారా నిరుదో ్యగ యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో రానున్న వందరోజుల్లో స్నేహపూర్వక పారిశ్రామిక విదానాన్ని రూపొందించనున్నట్లు రాష్ట్ర పారిశ్రామిక,వాణిజ్య,ఆహార శుద్ధిశాఖ మంత్రి టి.జి.భరత్ తెలిపారు.బుధవారం రాష్ట్ర సచివాలయం 4వ బ్లాకు పబ్లిసిటిసెల్లో పాత్రికేయులతో ఆయన మాట్లాడుతూ నేటి ఉదయం సీఎం చంద్రబాబునాయుడు పరి శ్రమల శాఖాధికారులతో సుదీర్ఘంగా చర్చించి రాష్ట్రంలో నూతన పరిశ్రమల ఏర్పాటుకు తీసుకురావాల్సిన నూతన పాలసీలపై పలు అదేశాలు జారీచేసినట్లు తెలిపారు.డ్రాఫ్టు పాలసీలను రానున 15రోజుల్లో రూపొందించి ఆ డ్రాఫ్టు పాలసీలపై స్టేక్ హోల్డర్లు అందరితో పూర్తిస్థాయిలో చర్చించి దేశంలోనే ఉత్తమమైన పాలసీలను రూపొందించడం జరుగుతుందని మంత్రి తెలిపారు.రాష్ట్రానికి సీఎం నారా చంద్రబాబునాయుడే పెద్ద బ్రాండ్ అని ఆయన మీదున్న అపారమైన విశ్వాసంతో రాష్ట్రానికి పెద్దఎత్తున పెట్టుబడులు తరలి వస్తాయనే ఆశాభావాన్ని మంత్రి వ్యక్తంచేశారు.రాష్ట్ర రాజధాని అమరావతికి దగ్గర్లో ఉన్న కృష్ణాజిల్లా మల్లవల్లి పారిశ్రామిక వాడలో తమ ప్రభుత్వ హాయాంలో ఎకరం రూ.8నుంచి 16లక్షల వరకు ఉంటే,గత ప్రభుత్వం ఆ ధరను రూ.85నుంచి 90లక్షల వరకు పెంచడం జరిగిందన్నారు.పారిశ్రామిక వాడలో భూముల రేట్లు తగ్గించి, పెట్టుబడులకు ఊతం ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశించారని ,అందుకు తగ్గట్టుగా కూడా తగు చర్యలు తీసు కుంటామన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో ఓర్వకల్లు, కృష్ణపట్నం,ఏపి బల్క్ డ్రగ్ పార్క్,కొప్పర్తి క్లస్టర్లు ఉన్నాయని వాటికి అదనంగా నూతనంగా మరో నాలుగు పారిశ్రామిక క్లస్టర్లను కుప్పం,లేపాక్షి సత్యసాయి జిల్లా,శ్రీకాకుళం జిల్లా మూలపేట, ప్రకాశం జిల్లాలోని దొనకొండల్లో అభివృద్ధి పర్చాలని ముఖ్యమంత్రి ఆదేశించారని,రానున్న రోజుల్లో వాటిని కూడా అభివృద్ధి పర్చనున్నట్లు తెలిపారు.రానున్న ఏడాదిలో రూ.1350కోట్లతో చిత్తూరు రోడ్డును అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు.రూ.75వేల కోట్లతో పెట్టుబడులతో బిపిసీఎల్ రాష్ట్రానికి రాబోతుందని,అయితే దాన్ని ఎక్కడ పెట్టాలనే విషయాన్ని ముఖ్యమంత్రి 90రోజుల్లో నిర్ణయించనున్నట్లు తెలిపారు.గత పదేళ్ళ కాలంలో ఎంఎస్ఎంఈలకు ప్రోత్సాహకాలను అందజేసే విషయాన్ని పరిశీలిస్తే 2014-19మధ్యకాలంలో 66శాతం మేర ప్రోత్సాహకాలను విడుదల చేయడం జరిగితే,గత ప్రభుత్వ హాయాంలో కేవలం 34శాతం ప్రోత్సాహకాలనే విడుదల చేయడం జరిగిందన్నారు.ఎం.ఎస్.ఎం.ఈ, టెక్స్టైల్ రంగాలకు సంబంధించి దాదాపు రూ.5వేల కోట్లు మేర ప్రోత్సాహకాలను చెల్లించాలి ్స ఉందని,వచ్చే ఐదేళ్ళకు మరో రూ.5వేల కోట్లు చెల్లించాల్సి ఉందన్నారు.ఈ ప్రోత్సాహకాలను అన్నింటిని ఏ విధంగా అయినా చెల్లించేందుకు తగు చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారన్నారు.రాష్ట్ర పరిశ్రమల శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ ఎన్.యువరాజ్ ఈ

# రిటైరైన ఉద్యోగులకు ఘన సత్కారం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జూలై 31,ప్రభాతవార్త :** వర్సిటీలో వివిధ హోదాల్లో విధులు నిర్వర్తించి ఉద్యోగ విరమణ చేసిన 24మంది అధ్యాపకేతర సిబ్బందికి బుధవారం ఇన్చార్జ్ విసి ప్రొఫెసర్ గంగాధరరావు ఘన సత్కారం చేశారు.బుధవారం వికాస ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో అధ్యాపక ఇతర సిబ్బంది ఉద్యోగ విరమణ వేడుకను డైట్మన్ ఆడిటోరియంలో నిర్వహించారు.ఈ సందర్భంగా విసి మాట్లాడుతూ వర్సిటీ అభివృద్ధికి అధ్యాపకులతో పాటు అధ్యాపకేతర సిబ్బంది సహకారం ఎంతో అవసరం అన్నారు.రెక్టార్ ప్రొఫెసర్ కె.రత్న షీలా మణి మాట్లాడుతూ ఉద్యోగ విరమణ చేసిన అధ్యాపకేతర సిబ్బంది భావి జీవితం సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు.రిజిస్ట్రార్ సింహాచలం మాట్లాడుతూ ఉదో ్యగులు సహకారంతో వర్సిటీ అభివృద్ధి వేగంగా పెరిగిందని ఒకేసారి ఇంతమంది ఉద్యోగులు ఉద్యోగ విరమణ చేయడం లోటుగానే భావిస్తున్నట్లు పేర్కొన్నారు.వికాస,అధ్యక్ష కార్యదర్శులు టి.అనిల్కుమార్,కావూరి శ్రీనివాసరావులు మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు.చాలామంది ఉద్యోగులు సర్వీస్ విషయంలో న్యాయస్థానాల్లో కేసులు పెండింగ్ ఉన్నాయని అవి క్లియర్ అవగానే వారికి పెండింగ్లో ఉన్న వాటిని పరిష్కరించాలని విన్నవించారు.



చిలుక వాహనంపై సుబ్రమణ్య స్వామి దివ్యదర్శనం

# చిలుక వాహనంపై దేవేరితో చిద్విలాసం

**శ్రీకాళహస్తి,జూలై 31 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వ రాలయంలోని చెంగల్వరాయస్వామి ఆలయం, విజ్ఞానగిరిపై వెలసిన కుమారస్వామి ఆలయంలో జరుగుతున్న ఆడికృత్తిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం వల్లిదేవసేన సమేత సుబ్రమణ్యం స్వామి చిలుక వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయంలోని అలంకార మండపంలో వల్లిదేవసేన సమేత సుబ్రమణ్యం స్వామిని చక్కగా రాజేష్ గురుకుల్, సూరిగురుకుల్స్ ముస్తాబు చేసారు. మంగళవారం రాత్రి తెప్పోత్సవానికి తీర్చి దిద్దిన శూలం అలంకారంలో తీర్చి దిద్దారు. ఉదయం ఆలయంలోని అలంకార మండపంలో స్వామి అమ్మవార్లను చక్కగా అలంకరించారు. ఆలయ ఇఓ ఎన్వియస్ఎన్ మూర్తి హాజరై హార తులివ్వగా ఉత్సవ మూర్తులను బోయిలు మోసుకొని వచ్చి వాహనాల మండపం వద్ద చిలుక వాహనంపై స్వామి అమ్మవార్ల ప్రతి ష్టించారు. ఆలయాధికారి టెంపుల్ ఇన్సెపెక్టర్ హరి యాదవ్, దఫేదార్ రాజా వెంటరాగా ఉత్సవం మేళ తాళాలతో ముందుకు సాగింది. బుధవారం కావటంతో స్థానిక భక్తులతో పాటు తమిళనాడు,కర్నాటకల నుంచి వచ్చిన భక్తులు దర్శించుకున్నారు.

ఉత్సవం తేరువీధి, నె హ్రూ వీధి, సినిమావీధి, బాబు అగ్రహారం, నగరి వీధి, బజారువీధుల మీదుగా సాగి ఆలయానికి చేరింది. బిక్షాల గాలిగోపురం వద్ద నాయి బ్రాహ్మ ణుల సంగీత నీరాజనం భక్తుల్ని ఆకట్టుకుంది.

# పాడేరులో అతిసార విజృంభణ

## మంత్రి ఆనం చొరవతో గ్రామంలో మెడికల్ క్యాంప్

**చేజర్ల జులై 31 ప్రభాతవార్త :** చేజర్ల మండలం పాడేరు గ్రామంలో అతిసార విజృంభణతో విలవిలలాడుతున్నారు. అతిసారా వ్యాధి గత వారం రోజులుగా ఈగ్రామాన్ని పట్టి పీడిస్తుంది. అతిసార కారణంగా గ్రామానికి చెందిన షేక్.ఖాజంబీ అనే వృద్దురాలు మృతి చెందింది. మరో 50 మంది వ్యాధి బారిన పడి బాదపడుతున్నారు. వీరంతా ఆత్మకూరు, పొదలకూరు, నెల్లూరు ప్రభుత్వ వైద్యశాలలు, ప్రవేటు వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. గ్రామంలో అతిసార సోకి గ్రామస్తులు బాధ పడుతున్నట్లు బుధవారం రాష్ట్ర దేవాదాయ ధర్మదాయశాక మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి దృష్టికి తీసుకొని వెళ్ళడంతో వెంటనే ఆయన అధికారులతో మాట్లాడుతు గ్రామంలో వైద్యధికారులతో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు.గ్రామంలో మెడికల్ క్యాంపు ఏర్పాటుచేసి బాధితులకు చికిత్స చేస్తున్నారు. అతి సార సోకిన వారికి సెలైన్లు కట్టడంతోపాటు, అవసరమైన మందులు అందజేస్తు న్నారు. చిత్తలూరు ప్రాథమిక వైద్యధికారి నవీన్,చేజర్ల వైద్యాధికారణి మొహతాబ్ పర్యవేక్షణలో మెడికల్ సిబ్బంది మెడికల్ క్యాంపు నిర్వహించారు. అలాగే గ్రామంలో ప్రతి ఇల్లు తిరిగి అతి సారకు సంబందించిన వివరాలు స్వీకరించారు. అతిసార సోకి సీరియస్గా ఉన్న వారిని నెల్లూరు జిజిహెచ్ ప్రభుత్వ వైద్యశాలకు పంపిస్తున్నారు. అలాగే మిగిలిన వారికి మందులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నెల్లూరు వైద్యశాలలో చికిత్స పొందుతున్నవారు కోలుకుంటున్నారని తెలిపారు. ఇది ఇలా ఉండగా గ్రామస్తులు మాత్రం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.తాము పెద్దవాళ్ళం కాబటి కోలుకుంటున్నామని పిల్లలకు వస్తే ఏలా అని భయాందోళనకు గురౌతున్నారు.తమకు మెరుగైన వైద్యసౌకర్యాలు అందించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు. గ్రామంలో మరుగుదొడ్లు లేకపోవడం వల్ల గ్రామస్తులు ఆరు బయట మలవిసర్జన చేయడం వల్ల అతిసార విజృంబిస్తుందని వైద్యాధికారులు తెలిపారు. అంతే కాకుండా గ్రామంలో ఒక వ్యక్తి చేపల కూర తినడంతో అతి సార సోకిందని వైద్యాధికారులు తెలిపారు.

# రవాణాశాఖ అక్రమాలపై సమగ్ర దర్యాప్తు చేపట్టాలి: జెసి ప్రభాకర్ రెడ్డి ఫిర్యాదు

**విజయవాడ, జులై 31, ప్రభాతవార్త :** రవాణాశాఖలో నెలకొన్న అక్రమాలపై సమగ్ర దర్యాప్తు చేపట్టి అందుకు బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని టిడిపి నేత మాజీ ఎమ్మెల్యే జెసి ప్రభాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆ మేరకు బుధవారం రవాణాశాఖ మంత్రి మండిపల్లి రామ్ప్రసాద్రెడ్డికి ఒక లేఖ రాశారు. రాష్ట్ర రవాణా శాఖలో అక్రమాలకు అంతేలేదని, రవాణాశాఖ ప్రధాన కార్యాలయం నియామకంలో జూనియర్ అసిస్టెంట్ మనోజ్ అనే వ్యక్తి ఉద్యోగంలో చేరి, పరీక్ష రాయకుండానే డిగ్రీ ధృవీకరణం సంపాదించి పదోన్నతి పొందారని లేఖలో ఫిర్యాదు చేశ్వారు. దీనికి అప్పటి అసిస్టెంట్ సెక్రటరీ మణికుమార్, జాయింట్ ట్రాన్స్పోర్టు కమీషనర్ రమాశ్రీ, అడిషనల్ ట్రాన్స్పోర్టు కమీషనర్ ప్రసాదరావు మాజీ రవాణా కమీషనర్ పిఎస్ఆర్ ఆంజనేయులు అనుంగు శిష్యులు ఒకే సామాజిక వర్గానికి చెందినవారని పేర్కొన్నారు. వారంతా ప్రలోభాలకు అడ్డగోలుగా పదోన్నతులు కల్పించారన్నారు. గతంలోనే ఈ సమస్యను అధికారులు దృష్టికి తీసుకెళ్లినా స్పందించలేదన్నారు. ఈ ఫిర్యాదుపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా కాలయాపన చేసుంటే మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లినట్లు జెసి ప్రభాకర్రెడ్డి గుర్తుచేశారు. ఎక్కడైనా చిన్న అధికారి తప్పు చేస్తే వారిపైన ఉన్నతాధికారిని విచారణాధికారిగా వేస్తారని వివరించారు. ఈ విషయంలో జాయింటు ట్రాన్సుపోర్టు కమీషనర్పై కిందస్థాయి అధికారిని విద్యారణాధికారిగా నిర్వహించడంఒ అర్థరహితమన్నారు. తక్షణమే అవినీతి వ్యవహారంలో బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# గంజాయి రవాణా చేస్తున్న ముఠా అరెస్ట్

**- 8 మందిని అరెస్ట్ చేసిన సింగరాయకొండ పోలీసులు - 40 కేజీల గంజాయి స్వాధీనం**



**సింగరాయకొండ,జూలై 31,ప్రభాతవార్త** అక్రమంగా గంజాయి తరలిస్తున్న ఎనిమిది మంది ముఠా సభ్యులను బుధవారం సింగరాయకొండ పోలీసులు అదుపులోనికి తీసుకున్నట్లు ఒంగోలు డిఎస్పీ ఎం.కిషోర్బాబు తెలిపారు. బుధవారం సాయంత్రం స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో పత్రికా విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో డిఎస్పీ కిషోర్బాబు మాట్లాడుతూ కర్నూల్ జిల్లాకు చెందిన కోలా వినోద్కుమార్,నెల్లూరు జిల్లాకు చెందిన గోకుల రాజశేఖర్ ,తమిళనాడుకు చెందిన అరుజ్జున్ జెమినీలు ముఠాగా ఏర్పడి అక్రమంగా గంజాయిని తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. వీరు వైజాగ్కు చెందిన దినేష్ అనే అతని వద్ద గంజాయిని కొనుగోలు చేసి ఒంగోలు,నెల్లూరు ,తమిళనాడు తదితర ప్రాంతాల్లో ఏజెంట్లకు విక్రయిస్తుంటారు. అదే క్రమంలో బుధవారం వైజాగ్ నుండి 40 కిలోల గంజాయి వారు ప్రయాణిస్తున్న కారును స్వాధీనం చేసుకున్నారు. వీరు గత కొంతకాలంగా గంజాయిని సప్లై చేస్తున్న వివిధ ప్రాంతాలకు చెందిన మరో ఐదుగురు యువకులను అదుపులోనికి తీసుకొని కోర్టులో హాజరుపరచనున్నట్లు

డిఎస్పీ కిషోర్బాబు తెలిపారు. గంజాయి ముఠాను అదుపులోనికి తీసుకోవడంలో ప్రత్యేక ప్రతిభకనబరిచిన డిఎస్పీ ఎం.కిషోర్బాబు సింగరాయకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ డి.రంగనాథ్, ఎస్సై శ్రీరామ్ ,ఏఎస్ఐ శేషారెడ్డి ,కానిస్టేబుళ్లు తిరుపతిస్వామి,శ్రీనివాసరావు ,శ్రీమన్నారాయణ , శ్యాంసుందర్లను జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్

# తిరుమల సమాచారం

## బాలాజీనగర్లో రూ.50లక్షలతో సచివాలయం

**తిరుమల,జులై 31ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో స్థానికులు నివాసముంటున్న బాలాజీనగర్లో వారి సౌలభ్యంకోసం 50లక్షల రూపాయలతో సచివాలయం నిర్మిస్తున్నట్లు తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు.ఎన్నికల హామీల్లో భాగంగా తిరుమలవాసులకు సచివాలయంసేవలను మరింత చేరువ చేస్తామని చెప్పడంతో ఆ హామీని నెరవేరుస్తూ బుధవారం ఉదయం బాలాజీనగర్లో భూమిపూజ చేపట్టారు. తిరుమలనుండి ప్రక్షాళనలో భాగంగా సచివాలయం ఏర్పాటు, స్థానికుల సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి సారించారన్నారు. స్థానిక సమస్యలపై టిటిడి ఇఒ, అదనపు ఇఒల దృష్టికి తీసుకెళ్ళామన్నారు. ఆగస్టు 5వరకు జనసేన సభ్యత్వనమోదు జరుగుతోందన్నారు. తిరుమలలో స్థానికులకు అందుబాటులో ఉంటానని, వారికి చిన్న సమస్య వచ్చినా పరిష్కరించేందుకు సిద్దమన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి ఇన్ఛార్జి సుగుణమ్మ,



వట్టికుంట శంకరనారాయణ,శ్రీధర్వర్మ, నరసింహయాదవ్, మురళి ,రాజారెడ్డి స్థానికులు పాల్గొన్నారు.

## ఆగస్టు 27న కృష్ణాష్టమి -వేడుకగా ఉట్లోత్సవం



**తిరుమల,జులై 31ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలలో శ్రావణమాసంలో అష్టమిఘడియల్లో శ్రీకృష్ణాష్టమి వేడుకలు జరుగుతాయి. సాక్షాత్తు ద్వాపరయుగంలో శ్రీకృష్ణుడే కలియుగంలో శ్రీవేంకటేశ్వరస్వామి అవతారంగా భావించి కృష్ణాష్టమి ఆస్థానం నిర్వహించడం పరిపాటి. ఆగస్టు 27వతేదీ మంగళవారం ఈ వేడుకలు ఉదయం నుండి సాయంత్రం వరకు కన్నులపండువగా చేపడతారు. 27వతేదీ ఉదయం బంగారు వాకిలిలో ఈ ఆస్థానం జరుగుతుంది. అదేరోజు ఉదయం గోగర్భమ్డ్యామ్లోని కాళీయమర్ధన కృష్ణుడికి విశేష అబిషేకాలు జరిపిస్తారు. ఉదయం మహంతుల సంప్రదాయాలు, మలయప్పస్వామి ఉభయదేవేరులతో కలసి మాఢవీధుల్లో ఊరేగుతూ ఏర్పాటుచేసిన ఉట్లను భక్తుల చేత కొడుతూ ఆలయానికి చేరుకుంటారు.

## ఆగస్టు 15నుండి వెంకన్న పవిత్రోత్సవాలు -14న అంకురార్పణ

**తిరుమల,జులై 31ప్రభాతవార్తప్రతినిధి:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం తిరుమల శ్రీవేంక టేశ్వరస్వామి ఆలయంలో మూడు రోజులు పవిత్రోత్సవాలు వేడుకగా జరగనున్నాయి. ప్రతి ఏటా శ్రావణ మాసంలో శుక్లపక్షంలో వచ్చే ఏకాదశి, ద్వాదశి,త్రయోదశిరోజు మూడు రోజులు శ్రీవారి ఉత్సవ మూర్తులకు పవిత్రోత్సవాలను నిర్వ హిస్తారు. సంవత్సరంలో ప్రతిరోజూ స్వామివారి ఆలయంలో జరిగే పూజలు, అర్చనలు, ప్రత్యేక ఆరాధన సమయంలో భక్తుల నుండిగానీ, ఆలయ అర్చకులు, సిబ్బందివల్లగానీ కొన్ని పొరబాట్లు జరిగే అవకాశం ఉంటుంది. దీనివల్ల శ్రీవారి ఆలయానికి ఉన్న పవిత్రతకు ఏదైనా లోపం జరిగే అవకాశం ఉందని ప్రతి ఏటా ఈ పొరబాట్లు తొలగిపోవాలని ఆగమోక్తంగా నియమాలను అనుసరించి పవిత్రోత్సవాలు నిర్వహిస్తారు. ఈ పవిత్రోత్సవలకు ఆగస్టు 14వతేదీ బుధవారం సాయంత్రం శాస్త్రోక్తంగా అంకురార్పణ నిర్వహిస్తారు.



## ఆగస్టులో రెండు గరుడసేవలు - శ్రీవారి భక్తులకు శుభవార్త

**తిరుమల, జులై 31ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలలో ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తి మలయప్ప గరుడసేవకు ఎంతో విశిష్టత ఉంది. గరుడసేవలో స్వామివారు లక్ష్మీకాసులహారం, పచ్చలహారం, మరిన్ని అమూల్యమైన ఆభరణాలు ధరించి ఆలయ మాఢవీధుల్లో భక్తులకు కటాక్షిస్తారు. ఏటా బ్రహ్మోత్సవాల్లో గరుడసేవకు లక్షలాదిమంది భక్తులు ఆంధ్ర,తమిళనాడు,కర్నాటక రాష్ట్రాల నుండి భారీగా తరలిరావడం పరిపాటి. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని తిరుమలలో ప్రతినెలా పౌర్ణమిరోజున గరుడసేవ నిర్వహిస్తారు. ఆగస్టునెలలో రెండుసార్లు గరుడసేవ జరగనుంది. 108 వైష్ణవదివ్యదేశాలలో గరుడసేవకు విశిష్టత ఉంది. ఈ కారణంగా ఆగస్టులో 9వతేదీ శుక్రవారం గరుడపంచమి పర్వదినం కావడంతో ఆరోజు శేషాద్రివాసుడు గరుడవాహనంపై ఊరేగుతారు. ఆరోజు సాయంత్రం 7గంటలకు మలయప్ప వాహనంపై అధిరోహించి భక్తులకు అభయమిస్తారు. అలాగే ఆగస్టు 19వతేదీశ్రావణపౌర్ణమి పర్వదినం సందర్భంగా ఆరోజు రాత్రి గరుడసేవ జరుగుతుంది. భక్తులు ఈ విషయం తెలుసుకుని గరుడసేవ వీక్షించాలని టిటిడి విజ్ఞప్తి చేసింది. వ్యాసపూర్ణిమ సందర్భంగా ఆదివారంరాత్రి ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తి మలయప్పస్వామికి గరుడవాహనసేవ వేడుకగా నిర్వహించారు. సాయంత్రం నిత్యకైంకర్యాలు ముగించుకున్న స్వామివారిని వాహనమండపం వద్ద గరుడవాహనంపై ఆలయ అర్చకులు వేంచేపుచేశారు. అక్కడ వేదమంత్రాలు, కర్పూరహారతులు సమర్పించిన అనంతరం భక్తుల గోవిందనామస్మరణల మధ్య స్వామివారి వాహనం ఊరేగింది. ఆలయ మాఢవీధుల్లో భక్తులు అడుగడుగునా కర్పూర హారతులిచ్చారు. ప్రతినెలా పౌర్ణమిన విశేషాభరణాల అలంకృతుడై మలయప్ప భక్తులకు కటాక్షించడం పరిపాటి. ఈ వాహనసేవలో టిటిడి ఇఒ జె.శ్యామలరావు, జెఇఒ వీరబ్రహ్మం, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, అర్చకులు పాల్గొన్నారు.



## ఆగస్టు 2న డయల్ యువర్ 'టిటిడి ఇఒ'



**తిరుమల,జులై 31 ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరు పతి దేవస్థానం ఇఒగా బాద్యతలు చేపట్టిన జె.శ్యామల రావు ఆగస్టు 2వతేదీ (రేపు) ఉద యం తొలిసారిగా "డయల్ యువర్ ఇఒ"కార్యక్రమం నిర్వ హిస్తున్నారు. ఇఒగా బాద్యతలు చేపట్టిన తరువాత పూర్తిస్థాయిలో తిరుమలలో భక్తుల సౌకర్యాలు, భక్తులకు అందుతున్న సదుపాయాలు తదితర వాటిపై పూర్తిస్థాయిలో అధ్యయనం చేశారు. దీంతో నెలరోజుల తరువాత ఇఒ శ్యామలరావు రేపు ఉదయం తిరుమలలో "డయల్ యువర్ ఇఒ"కార్యక్రమం చేపడుతున్నారు. శుక్రవారం ఉదయం 9నుంచి 10గంటల వరకు 0877-2263261 ఫోన్ద్వారా దేశవిదేశాల్లోని భక్తులు తమతమ ఫిర్యాదులు, సూచనలను ఇఒకు నేరుగా తెలియజేయవచ్చు.

తిరుమలకు వచ్చిన భక్తులకు వెంకన్న దర్శనంలోగానీ, వసతి కల్పనలో ఎదురైన అనుభవాలు, ఇబ్బందులు, తమతమ సూచనలు,సలహాలు తెలిపే అవకాశం కలుగుతుంది.

# దుర్గమ్మకు నిత్యాన్న విభాగం ఆషాఢం సారె



**ఇంద్రకీలాద్రి, జులై 31, ప్రభాతవార్త :** దుర్గమ్మవారికి ఆలయ నిరతాన్నదాన విభాగం వారు బుధవారం ఆషాడం సారె అందించారు. ముందుగా ఆషాడం సారె సమర్పించడానికి వచ్చిన అన్నదాన విభాగం వారిని ఈవో కెఎస్ రామారావు మంగళ వాయిద్యాలు, మేళతాళాలు, మంత్రపఠనాల నడుమ ఘన స్వాగతం పలికి దుర్గమ్మ వారి దర్శనానికి ఏర్పాట్లు చేశారు. అన్నదాన విభాగం వారు ఆలయ ఈవోకు సత్కరించి, వారి చేతుల మీదుగా సారె సమర్పించారు. అనంతరం సారెను 6వ అంతస్తులోని దుర్గమ్మవారి వద్ద వుంచి పూజించారు. అన్నదాన విభాగము వారికి వేదాశీస్సులు, ప్రసాదములు, శేషవస్త్రము, చిత్రపటం అందించారు.

వీరితో ఆలయ ఉప కార్యనిర్వాహణాధికారి లీలా కుమార్, ఈఈ లింగం రమాదేవి, ఏఈవో పి.చంద్రశేఖర్, ఎన్.రమేష్, అన్నదాన పర్యవేక్షకులు హేమ, వైదిక సిబ్బంది మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

**- నిత్యాన్నదాన పథకానికి విరాళం:** కనకదుర్గమ్మ ఆలయంలో నిర్వహించబడుతున్న నిరతాన్న పథకమునకు కాకినాడ జగన్నాథపురంకు



చెందిన తేజోమూర్తుల సూర్యకుమార్ మరియు కుటుంబసభ్యులు 1166 యుఎస్ డాలర్లు మరియు నగదుగా రు.2350/-లను విరాళాన్ని బుధవారం ఆలయాధికారులకు అందించారు. దాతలకు దుర్గమ్మ వారి దర్శన ఏర్పాట్లు చేసిన అధికారులు, ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

**- పలు ప్రాంతాల నుండి పవిత్ర ఆషాఢం సారె :** దుర్గమ్మవారికి భక్తిశ్రద్ధలతో భక్తబృందాలు బుధవారం ఆషాడం సారెను సమర్పించారు. చిట్టినగర్ కుండల మార్కెట్ గంగ దుర్గ మారెమ్మ విశ్వేశ్వర స్వామి వారి దేవస్థానం నుండి 500 మంది, వర్మ బృందం 100 మంది, రాణి బృందం 70మంది వివిధ ప్రాంతాలకు చెందిన మొత్తం 22 బృందాలవారు కలిపి మొత్తం 1250 మందికి పైగా బృంద సభ్యులకు ఆలయ ఈవో కెఎస్ రామారావు మరియు అధికారులు స్వాగతం పలికి శ్రీ అమ్మవారి దర్శనం ఏర్పాటు చేయడం జరిగినది.

# సాదాసీదాగా చంద్రబాబు పర్యటన

- నేడే గుండుమలకు రాక - ప్రజా వేదికలో పింఛన్ దారులతో ముఖాముఖి
- కరియమ్మ దేవి ఆలయం సందర్శన - ఎలాంటి ఆర్భాటం లేకుండా సీఎం సభ

**అనంతపురం, జులై 31 ప్రభాతవార్త బ్యూరో** రాష్ట్రముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు గురువారం శ్రీ సత్యసాయి జిల్లా మడకశిర నియోజకవర్గం గుండుమల గ్రామానికి వస్తున్నారు. వృద్దులకు పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని అక్కడ ఏర్పాటు చేసే ప్రజా వేదికలో వృద్దులతో ముచ్చటించనున్నారు. గుండుమలలోని కరియమ్మ దేవాలయాన్ని కూడా సందర్శించనున్నారు. టీడీపీ సీనియర్‌నేత మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి స్వగ్రామమైన గుండుమల గ్రామానికి సీఎం చంద్రబాబు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఉమ్మడి అనంతపురం జిల్లాకు కొత్తగా సీఎం అయిన తర్వాత మొదటిసారి వస్తున్నారు. గతానికి బిన్నంగా సాదాసీదాగా సీఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తుండటం విశేషం. ఎలాంటి ఆర్భాటాలు వద్దని ఫ్లెక్సీలు కూడా వద్దని ప్రజా వేదికకు తక్కువ సంఖ్యలో హాజరయ్యే విధంగా చూడాలని సీఎం కార్యాలయం ముఖ్యులు చెప్పినట్లు తెలిసింది. ఎలాంటి సమస్యలు లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో సీఎం కార్యక్రమాన్ని నిర్వహజంచేందుకు గుండుమల గ్రామాన్ని ఎంపిక చేశారు. సీఎం కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తదితర నాయకులు సన్నాహాలు చేస్తున్నారు. శ్రీ సత్యసాయి జిల్లా చేతన్, జిల్లా ఎస్పీ రత్న నేతృత్వంలో అధికార యంత్రాంగం కూడా ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గురువారం ఉదయం 10:30 గంటలకు ప్రత్యేక హెలీక్యాప్టర్‌లో నంద్యాల జిల్లాలోని శ్రీశైలం చేరుకుని శ్రీశైలం దేవస్థానంలో మల్లికార్జున స్వామిని దర్శనం చేసుకున్నారు. ఆ తర్వాత శ్రీశైలం డ్యాంను పరిశీలించి అక్కడే జలహారతి కార్యక్రమంలో పాల్గొంటారు. అదే సమయంలో అధికారులు టిబి డ్యాం వద్ద ఏర్పాటు చేసిన ప్రజా వేదికలో పాల్గొని వృద్దులకు పింఛన్లు పంపిణీ చేసి అక్కడ కొద్దిసేపు ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 12:30 గంటల వరకు శ్రీశైలం వద్ద వివిధ కార్యక్రమాల్లో పాల్గొని మధ్యాహ్నం 1:45గంటలకు శ్రీ సత్యసాయి జిల్లా మడకశిర మండలం గుండుమల గ్రామానికి ముఖ్యమంత్రి చేరుకుంటారు.


2:30 గంటల ప్రాంతంలో ఎన్టీఆర్ భరోసా కార్యక్రమం కింద లబ్దిదారులకు పింఛన్లు పంపిణీ చేసి ప్రజా వేదిక కార్యక్రమంలో ముఖాముఖి నిర్వహిస్తారు. ఆ తర్వాత 3:20గంటలకు మడకశిరలోని ప్రముఖ దేవాలయం కరియమ్మ దేవి ఆలయాన్ని సీఎం చంద్రబాబు సందర్శించి దర్శనం చేసుకుంటారు. సాయంత్రం 4:35 గంటలకు మడకశిర నుంచి హెలీక్యాప్టర్‌లో పుట్టపర్తికి వచ్చి సాయంత్రం 5 గంటల ప్రాంతంలో ప్రత్యేక విమానంలో బయల్దేరి వెళ్తారు. ఇదిలా ఉండగా ఉమ్మడి అనంతపురం జిల్లాకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మొదటిసారి వస్తుండటంతో పలువురు ప్రజా ప్రతినిధులు తమతమ నియోజకవర్గాలకు సంబంధించి విజ్ఞప్తులు అందజేయాలని సీఎం దృష్టికి తీసుకెళ్లాలని యోచిస్తున్నారు. ఇదే సమయంలో ఉమ్మడి అనంతపురంజిలా ్లకు సంబంధించి ప్రధాన సమస్యలు ఎన్నో ఉన్నాయి.

హంద్రీనీవా సుజల స్రవంతి పథకం ప్రధాన కాలువ వెడల్పు, హంద్రీనీవా కింద మడకశిర ప్రాంతం వరకు నీరు తీసుకెళ్లేందుకు కాలువ పనులు పూర్తి ఇతర నియోజకవర్గాల్లో హంద్రీనీవా కాలువ పనులు కళ్యాణదుర్గం, రాయదుర్గం నియోజకవర్గాలకు సంబంధించి బైరవాని తిప్ప ప్రాజెక్టు చేపట్టే విషయం, రాప్తాడు నియోజకవర్గానికి సంబంధించి పేరూరు ప్రాజెక్టును చేపట్టే విషయం, ఈ విధంగా సాగునీటి సమస్యతోపాటు జిల్లాకు సంబంధించి వివిధ అభివృద్ధి పనులపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఏ విధంగా స్పందిస్తాడా అని ప్రజలు ఆశతో ఎదురు చూస్తున్నారు.

ఉమ్మడి అనంతపురం జిల్లాకు సంబంధించి కోరికల అనంతం నెరవేరేది ఎప్పుడో అన్నది చర్చనీయాంశంగా మారింది.

# ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌లు భేటీ

**విజయవాడ,జూలై31,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌లు బుధవారం రాష్ట్ర సచివాలయంలో బేటీ అయ్యారు.సీఎం చంద్ర బాబు ఈ రోజు వివిధ శాఖలపై సమీక్షలు నిర్వహించారు.దాదాపు అదే సమయంలో అటవీశాఖ అధికారులతో సమావేశం నిర్వ హించారు, ఇవి ముగిసిన తరువాత ఉపముఖ్య మంత్రి పవన్ కల్యాణ్, సీఎం చంద్రబాబులు ఇద్దరు సమావేశం అయ్యారు. సమావేశంలో వారు ఓటాన్ బడ్జెట్‌ను ఆర్డినెన్స్‌గా జారీ చేయడం,ఏడు శ్వేత పత్రాలుపై వారు కీలకం చర్చించారు. అమరావతి, పోల వరం, ఇంధన శాఖ, రెవెన్యూ, ఆర్ధిక శాఖలు, ఎక్సైజ్,శాంతి భద్రతల అంశాలపై వారు చర్చించినట్లు సమాచారం. పలు శాఖలో తీసుకుని రావాల్సిన మార్పులు ఇతరం శాలపై పవన్, చంద్రబాబులు ప్రధానంగా సంభాషిం చినట్లు తెలిపారు.



ప్రభుత్వంలో తెలుగుదేశం, జనసేన, భారతీయజనతా పార్టీలు కూటమిగా ఉన్నా ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయానికే ప్రాధాన్యతను ఇస్తామని చంద్రబాబు ఈ సమావేశంలో స్పష్టం చేసారు.అయిదేళ్ళలో జగన్ ప్రభుత్వం చేసినట్లు వచ్చిన అక్రమాల ఆరోపణలు పై ఇరువురు చర్చించారు. ఈ విషయంలో ప్రతి అంశాన్ని ప్రజలకు వివరించాల్సి ఉంది,అధికార యంత్రాంగంలోను అలసత్వం లేకుండా వారికి అవసరమైన మార్గదర్శనం చేయాలని ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి నిర్ణయించినట్లు సమాచారం. అన్నా క్యాంటీన్లు, నూతన మద్యం పాలసీ,బస్సుల్లో స్త్రీలకు ఉచిత ప్రయాణం తదితరంశాలపై ఇరువురు నాయకుల మధ్య ప్రస్తావన వచ్చిందంటున్నారు.

# మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రైవేటీకరించొద్దు

## చలో అసెంబ్లీ ప్రదర్శనకు వచ్చిన కార్మికుల అరెస్టు

**హైదరాబాద్ (సైఫాబాద్), జులై 31 ప్రభాతవార్త:** మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రైవేటు పరం చేయ రాదని, కార్మికుల డిమాండ్లను అమలు చేయా లని కోరుతూ బుధవారం 'చలో అసెంబ్లీ ప్రద ర్శన'కు బయలుదేరిన వందలాది మంది కార్మికు లను బుధవారం పోలీసులు అడ్డుకుని హిమా యత్‌నగర్‌లో అరెస్టుచేశారు. తెలంగాణ మధ్యా హ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఇచ్చిన పిలుపు మేరకు వివిధజిల్లాల నుంచి వచ్చిన కార్మి కులు హిమాయత్‌నగర్‌లోని ఎఐటియుసి కార్యాల యంకు చేరుకుని ప్రదర్శన ప్రారంభించారు. దీం తో పోలీసులు అడ్డుకుని బలవంతంగా వందలాది మందిని అరెస్టు చేయగా వారి మధ్య వాగ్వివా దం, తోక్కిసలాట జరిగింది. అంతకు ముందు సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని, ఈ పథకాన్ని ప్రైవేటు పరం చేయరాదని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు వంటలు చేసి పెడుతున్న కార్మికులకు బిల్లులు చెల్లించడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నా యని విమర్శించారు. అఖిల భారత మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు డా.బి.వి.విజయలక్ష్మి మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకం కార్మికులను వివిధ ప్రాంతాలలో అరెస్టులు చేయడం దారుణమన్నారు. దీనిని తక్ష ణమే విరమించుకుని కార్మికుల డిమాండ్లను అమ లు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాల్‌రాజ్, గౌరవఅధ్యక్షురాలు డి.కమలారెడ్డి, రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.ప్రేమ్‌పావని, జంపాల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎప్ సెట్-2024 ఇంజనీరింగ్ రెండో విడతలో 81,490 సీట్ల కేటాయింపు

**మరో 5019 సీట్లు ఖాళీ, 87 కాలేజీల్లో 100 శాతం సీట్ల కేటాయింపు**

**ఆప్షన్లు ఇచ్చిన వారిలో సీటు రానివారు 9,084 మంది**

**కంప్యూటర్ సైన్స్ కోర్సుల్లో 98 శాతం సీట్ల కేటాయింపు**

**మొత్తం సీట్లలో 94 శాతం సీట్ల కేటాయింపు**

**సీటు పొందిన వారు 2 లోపు సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలి**

**సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ శ్రీదేవసేన**

**హైదరాబాద్, జులై 31, ప్రభాతవార్త:** తెంగాణ ఎప్ సెట్-2024 కౌన్సెలింగ్‌లో భాగంగా రెండో విడ త సీట్ల కేటాయింపును బుధవారం చేపట్టారు. మొత్తం కన్వీనర్ కోటా సీట్లలో 94.20 శాతం సీట్లను రెండో విడతలో కేటాయించారు. రాష్ట్రం లోని 7 యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీల తోపాటు, 80 ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో 100 శాతం సీట్ల కేటాయింపు చేశారు. రాష్ట్రం లో 175 ఇంజనీరింగ్ కాలేజీల్లో 86,509 సీట్లు కన్వీనర్ కోటాలో అందుబాటులో ఉండగా.. వాటిలో 81,490 సీట్లను రెండో విడతలో కేటాయించినట్టు సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ శ్రీదేవసేన ఒక ప్రకటనలో తెలిపారు. మరో 5019 సీట్లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. మొత్తం సీట్లలో 94.20 శాతం సీట్లను రెండు విడతల్లో కేటాయించినట్టు తెలిపారు. రాష్ట్రంలో 98,435 మంది సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజర య్యారు. వారిలో రెండో విడతలో 70,129 మంది వెబ్ ఆప్షన్లనుఇచ్చారు. మొత్తం 81,490 మందికి సీట్ల కేటాయింపుచేశారు. రెండో విడతలో 2788 మందికి సీట్ల కేటాయింపు చేయగా.. 22,848 మందికి స్లైడింగ్‌కి అనుమతించారు. రాష్ట్రంలో 18 యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలే జీలు ఉండగా వాటిలో 5907 సీట్లకు గానూ 5014సీట్లనుకేటాయించారు. మరో 893 సీట్లు ఖాళీగా ఉన్నాయి. మొత్తం సీట్లలో 84.88 శాతం సీట్లు కేటాయించారు. కోస్గిలో కొత్తగా ప్రారంభించిన ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీలో 197 సీట్లు అందుబాటులో ఉండగా.. వాటిలో 129 సీట్లను కేటాయించారు. మరో 68 సీట్లు ఖాళీగా ఉన్నాయి. మొత్త సీట్లలో 65.48 శాతం సీట్లను కేటాయించారు. 2 ప్రైవేటు యూని వర్సిటీల్లో 1380 సీట్లు అందుబాటులో ఉం డగా.. వాటిలో 1365 సీట్లను కేటాయించారు. మరో 15 సీట్లు మాత్రమే ఖాళీగా ఉన్నాయి. మొత్తం సీట్లలో 98.91 శాతం సీట్లను కేటా యించారు. ఇక రాష్ట్రంలో ఉన్న 154 ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో కన్వీనర్ కోటాలో 79,025 సీట్లకు గానూ 74,982 సీట్లను కేటాయించారు. మరో 4043 సీట్లు ఖాళీగా ఉన్నాయి. మొత్తం సీట్లలో 94.88 సీట్లను కేటాయించారు. మొత్తంగా రాష్ట్రంలో ఉన్న 175 ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో 86,509 కన్వీనర్ కోటా సీట్లకు గానూ.. 81,490 సీట్లను కేటాయించారు. వెబ్ ఆప్షన్లు ఇచ్చిన వారిలో 9084 మందికి సీట్ల కేటాయింపు చేయలేదు. రెండో విడత సీట్ల కేటాయింపులో 6476 సీట్లు ఈడబ్ల్యూఎస్ కోటా సీట్లు ఉన్నాయి. సీట్లు పొందిన విద్యార్థులు ఈ నెల 2 లోపుగా ఫీజు చెల్లించి ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలని సూచించారు. సీటు పొందిన విద్యా ర్థులు ఫైనల్ ఫేజ్ సీట్ల కేటాయింపు పూర్తయ్యే లోపు ఆగస్టు 16, 17 తేదిల్లోపు ఆయా కాలేజీల్లో చేరాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. కాలేజీల్లో చేరకపోతే సీటునరద్దు అవుతుందని ప్రకటించారు.

### కోర్సుల వారీగా సీట్ల కేటాయింపులు..

కంప్యూటర్ సైన్స్ విభాగంలో మొత్తం 61,329 సీట్లు ఉండగా వాటిలో రెండు విడతల్లో 60,173 సీట్ల కేటాయింపు చేశారు. మరో 1156 సీట్లు మాత్రమే ఖాళీగా ఉన్నాయి. మొత్తం కంప్యూటర్ సైన్స్‌లో 98.12 శాతం సీట్లు కేటాయించారు. ఎలక్ట్రానిక్స్ అండ్ ఎలక్ట్రికల్స్‌లో 16,573 సీట్లు ఉండగా.. వాటిలో 14,895 సీట్లు కేటాయించారు. మరో 1678 సీట్లు ఖాళీగా ఉన్నాయి. మొత్తం సీట్లలో 89.88 శాతం సీట్లను కేటాయించారు. ఇక కోర్ కోర్సులైన సివిల్, మెకానికల్ ఇంజనీరింగ్‌కు సంబంధించి 7429 సీట్లు ఉండగా.. వాటిలో 5591 సీట్లను కేటాయించారు. మరో 1838 సీట్లు ఖాళీగా ఉన్నాయి. ఈ కోర్సుల్లో 75.26 శాతం సీట్లను కేటాయించారు. ఇతర ఇంజనీరింగ్ కోర్సుల్లో 1178 సీట్లు ఉండగా.. వాటిలో 831 సీట్లను కేటాయించారు. మరో 347 సీట్లు ఖాళీగా ఉన్నాయి. మొత్తం సీట్లలో 70.54 శాతం సీట్లను కేటాయించారు. ఓవరాల్‌గా రాష్ట్రంలో కన్వీనర్ కోటాలో 86,509 సీట్లకు గానూ 81,490 సీట్లను కేటాయించారు. మొత్తం సీట్లలో 94.20 శాతం సీట్లను కేటాయించారు.

## అనుమతి లేకుండా మద్యం పార్టీ నిర్వహిస్తున్న రిసార్ట్‌పై

# ఎక్సైజ్ పోలీసుల దాడి, 37 మద్యం బాటిళ్లు స్వాధీనం, ఇద్దరిపై కేసు నమోదు



**ఘట్‌కేసర్ రూరల్, జూలై 31, ప్రభాత వార్త:** ఎక్సైజ్ పోలీసుల అనుమతి లేకుండా మద్యం పార్టీ నిర్వ హిస్తున్న బుల్లి తెర నటీనటుల బర్త్ డే పార్టీని ఘట్‌కేసర్ ఎక్సైజ్ పోలీసులు దాడి చేసి భగ్నం చేశారు. ఈ సంఘటనలో మద్యాన్ని స్వాధీనం చేసుకుని పార్టీ నిర్వహకులు ఇద్దరిపై కేసు నమోదు చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. ఘట్‌కేసర్ మండలం అంకుశాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో వరంగల్ జాతీయ రహదారికి దగ్గరలో గల ది కాంటినెంటల్ రిసార్ట్స్‌లో అనుమతి లేకుండా బుల్లితెర నటుడు బిగ్‌బాస్ ఫేమ్ మహబూబ్ బర్త్‌డే పార్టీ నిర్వహిస్తున్నారని పోలీసులకు విశ్వసనీయ సమా చారం అందింది. ఈ మేరకు మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ పోలీ సులు, స్థానిక ఎక్సైజ్ పోలీసులతో కలిసి సం యుక్తంగా రిసార్ట్స్‌పై దాడి చేసినట్లు తెలిపారు. బర్త్ డే పార్టీకి 20 మందికిపైగా బుల్లి తెర నటినటులు మరి కొందరు వీఐపీలు హాజరు కాగా పోలీసుల దాడిలోదాడిలో 37 బాటిళ్ల లభ్యం.

# భూ వినియోగ పాలసీ చట్టాన్ని ఉపసంహరించుకోవాలి

## కేంద్రాన్ని డిమాండ్ చేసిన సీపీఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ

**హైదరాబాద్, జులై 31, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభు త్వం తీసుకొచ్చిన భూ వినియోగ పాలసీ చట్టా న్ని వెంటనే ఉపసంహరించుకోవాలని సీపీఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ చట్టంతో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరుగుతుందని పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఆందోళన వ్యక్తం చేశారు. భూ వినియోగ పాలసీ చట్టాన్ని సవరణ చేస్తూ కేంద్ర ప్రభుత్వం చట్టం చేయ డాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్టు తెలిపారు. ఈ సవరణ ద్వారా ప్రభుత్వ భూములు, ప్రభుత్వ రంగ సంస్థల భూములను కేంద్ర బొగ్గు గనుల శాఖ ద్వారా ప్రైవేటు సంస్థలకి లీజుకి ఇచ్చి ఆ భూమిలో మైనింగ్ చేసేందుకు చట్టంలో అవకా శం కల్పించిందని మండిపడ్డారు. ఈ చట్టం తెలంగాణ రాష్ట్రంలో సింగరేణికి, రాష్ట్ర ప్రజానీ కానికి ద్రోహం చేస్తున్నందున తక్షణం ఈ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం ఉపసంహారిం చుకోవాలని తమ్మినేని వీరభద్రం కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సత్తుపల్లి, కోయ గూడెం బ్లాకులను ప్రైవేటు సంస్థలకి ఇప్పటికే కేటాయించినప్పటికీ పాలసీ ఆటంకాల వల్ల తవ్వకాలు నిలిచిపోయాయని తెలిపారు. ఆ రెండు బ్లాకులు కూడా సింగరేణికి కేటాయిం చాలని తమ్మినేని డిమాండ్ చేశారు. శ్రావణపల్లి బ్లాకును వేలంపాట పెట్టకుండా సింగరేణికే ఇవ్వాలన్నారు.

తెలంగాణ బిడ్డ కిషన్ రెడ్డి కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కావడంతో సింగరేణికి భద్రత ఏర్పడుతుందని తెలంగాణ ప్రజలు, సిం గరేణి కార్మికులు ఆశించారన్నారు. కానీ బీజేపీ నాయకత్వం మోసం చేసిందన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంశాసనసభలో తక్షణమే తీర్మా నం చేయాలని తమ్మినేని డిమాండ్ చేశారు.

# రవాణా శాఖలో ప్రజలకు పారదర్శక సేవలు

**వాహనదారులు నేరుగా రాకుండా 3.22 లక్షల ఆన్‌లైన్ కార్యకలాపాలు**

**ఎం గవర్నెన్స్ ద్వారా ఎక్కడి నుంచైనా ఆర్‌టిఏ సర్వీసులు**

**మార్చి నాటికి రవాణా శాఖకు రూ.6990.28 కోట్ల ఆదాయం**

**కాలుష్య నియంత్రణకు ఎలక్ట్రిక్ వాహనాల వినియోగానికి ప్రోత్సాహం**

**అసెంబ్లీలో రవాణా ఫలితాల బడ్జెట్**

**హైదరాబాద్, జులై 31, ప్రభాతవార్త:** రవాణా శాఖలో ఎలాంటి ఆస్కారం లేకుండా ప్రజలకు పారద ర్శకంగా సేవలు అందిస్తున్నామని తెలంగాణ ప్రభుత్వం పేర్కొంది. వాహనదారులు నేరుగా కార్యాలయాలకు రాకుండా 3.22 లక్షల కార్యక లాపాలు నిర్వహించినట్లు వెల్లడించింది. 2024 25 వార్షిక బడ్జెట్ సందర్భంగా శాసనసభ ముం దు ఉంచిన ఫలితాల బడ్జెట్‌లో రవాణా శాఖ ప్రజలకు అందిస్తున్న సేవలను విశదీకరించారు. ఆర్‌టిఏ సర్వీసులను వినియోగించుకోవాలని అనుకునే పౌరుడికి రవాణా శాఖలో ఎక్కడైనా ఎప్పుడైనఆ ఆన్‌లైన్ సర్వీసుగా పిలువబడే ఒక ప్రాజెక్టు ద్వారా రవాణా శాఖ ఎం.గవర్నెన్స్‌పై ఎక్కువగా ఆధారపడాలని నిర్ణయించింది. 2020 ఆగస్టులో ప్రారంభించిన ఈ ప్రాజెక్టు ద్వారా లైసెన్సులు, రిజిస్ట్రేషన్లు, పర్మిట్లకు సంబంధించిన మొత్తం 18 సేవలు ఈ ప్రాజెక్టులో లభ్యమ వుతున్నాయని వివరించింది. ద్విచక్ర, భారీ వాహనాలు, కార్ల డ్రైవర్లకు లైసెన్సులను జారీ చేయడం, వాహనాల రిజిస్ట్రేషన్లు, పర్మిట్లు జారీ, పన్నువసూలు చేయడం, వాహనాల ఉల్లంఘనలు నియంత్రించడంలో రవాణా శాఖ కీలక పాత్రను పోషిస్తుందని పేర్కొన్నారు. తెలంగాణలో రిజిస్టర్డ్ అయిన మొత్తం 1.66 కోట్ల వాహనాల ద్వారా 2023 24 ఆర్థిక సంవత్సరానికి, 2024 మార్చి నెలవరకు రవాణాశాఖకు మొత్తంగా రూ. 6990.28కోట్ల మేర ఆదాయాన్ని సముపార్జిం చడం జరిగింది. కాగా, రాష్ట్రంలో వాహన కాలుష్యాన్ని నియంత్రించడంలో భాగంగా ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు గాను రవాణా శాఖ వివిధ కేటగిరీలలోని ఎలక్ట్రిక్ వాహనాలపై రిజిస్ట్రేషన్ రుసుము, రోడ్డు టాక్స్‌ను నూటికి నూరు శాతం మినహాయిం చడమైంది. వీటిలో ద్విచక్ర వాహనాలు 1,70,000, నాలుగు చక్రాల ప్రైవేటు కార్లు 8000, నాలుగు చక్రాల కమర్షియల్ ప్యాసింజర్ వాహనాలు 2000, జీహెచ్‌ఎంసి ప్రాంతంలో ఆటో రిక్షాలు 3,500, జీహెచ్‌ఎంసి వెలువల ఆటో రిక్షాలు 16,500, లైట్ గూడ్స్ వెహికిల్స్ 10,000, బస్సులు 500 ఉన్నట్లు రవాణా శాఖ బడ్జెట్‌లో పేర్కొంది. ఇక వాహనదారులు ట్రాఫిక్ ఉల్లంఘనలకు సంబంధించి మెరుగైన అమలు కోసం రవాణా శాఖ పోలీస్ శాఖతో ఆన్‌లైన్‌లో సమచారాన్ని పంచుకోవడం జరుగుతోందని ప్రభుత్వం పేర్కొంది. వాహన బీమా వివరాలకు సంబంధించి ఇన్సూరెన్స్ ఇన్ఫర్మేషన్ బ్యూరో ఆఫ్ ఇండియాతో ఏకీకరణ సాధించిందనీ, పౌరులకు వారి యొక్క ఆర్థిక లావాదేవీల స్థితిని తెలపడానికి, డ్రైవింగ్ లైసెన్సుల స్థిరీకరణకు, పన్ను చెల్లింపులు, ఇతర వాహనదారులకు సం బంధించి లావాదేవీలు పునరుద్ధరణను గుర్తు చేయడం జరిగిందని పేర్కొంది.

# పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో రాష్ట్రం నాశనమైంది

## రూ.7లక్షల కోట్ల అప్పును ఎక్కడ ఖర్చు చేశారో చెప్పాలి: అసెంబ్లీలో కాంగ్రెస్ ఎమ్మెల్యే వివేక్

**హైదరాబాద్, జులై 31, ప్రభాతవార్త :** బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో తెలంగాణను నాశనం చేసిందని కాంగ్రెస్ ఎమ్మెల్యే జి.వివేక్ విమర్శిం చారు. రాష్ట్ర అభివృద్ధికి రూ.లక్షల కోట్లు అప్పు చేశామంటున్న ఆ పార్టీ నేతలు ఎక్కడ ఖర్చు చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. బుధవారం అసెంబ్లీలో ద్రవ్యవినిమయ బిల్లుపై ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమ యంలో హామీ ఇచ్చిన విధంగా రెండు విడుతల్లో రుణమాఫీ చేశామనీ, ఆగస్టు 15 వరకు రూ.2 లక్షల రుణమాఫీ చేశామనీ, ఆగస్టు 15 వరకు రూ.2 లక్షల రుణమాఫీ చేసి తీరుతామని స్పష్టం చేశారు. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో చేసిన సంస్కరణలే దేశాభివృద్ధికి తోడ్పడు తున్నా యన్నారు. సోనియా గాంధీ ఇచ్చిన మాట ప్రకారం 2014లో తెలంగాణ ఇచ్చారనీ, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం సందర్భంగా రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం రైతు రుణమాఫీ చేశామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఐదేళ్లలో రుణమాఫీ అంటూ రైతులను అంటూ రైతులను ఇబ్బంది పెట్టిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన రుణమాఫీ వడ్డీకే సరిపోలే దన్నారు. తెలంగాణ రైతులను ఆదుకోవడానికి రైతు భరోసా కార్యక్రమం ఇంప్లిమెంట్ కోసం రైతుల నుంచి సలహాలు స్వీకరిస్తుందన్నారు. రైతుల అభిప్రా యం మేరకే రైతు భరోసా అమలు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వ అడుగులు వేస్తోందన్నారు. పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం కౌలు రైతులను పట్టించుకోలేదనీ, కౌలు రైతులను ఆదుకునేందుకు రూ.12 వేలు, కౌలు రైతులకు రూ.15 వేలు



ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని పేర్కొ న్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంచిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వైద్యం కోసం భార్యల మీద పుస్తెలు అమ్ముకోవాల్సి వచ్చిందని ఈ సందర్భంగా వివేక్ విమర్శించారు.

# శాసనమండలిలోనూ ఆమోదం పొందిన ద్రవ్య వినిమయ బిల్లు

**బిల్లును ప్రవేశ పెట్టిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**

**ఉదయం పిటిషన్లు, స్పెషల్ మెన్షన్లతో కొనసాగిన సభ**

**హైదరాబాద్, జులై 31, ప్రభాతవార్త:** తెలంగాణ శాసనమండలిలోనూ ద్రవ్య వినిమయ బిల్లు ఆమోదం పొందింది. ఉదయం 10 గంటలకు శాసనమండలి సమావేశాలు ప్రారంభం కాగానే.. స్పెషల్ మెన్షన్స్, పిటిషన్లను స్వీకరించనున్నట్టు మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రక



టించారు. దీంతో మండలిలో ఉన్న శాసనమండలి సభ్యులు పలువురు తమ పిటిషన్లను, స్పెషలన మెన్షన్లను సభ ముందుంచారు. ఇందుకు సంబం ధించిన పిటిషన్లు, స్పెషల్ మెన్షన్లను నోట్ చేసుకున్నట్టు మంత్రులు తుమ్మల నాగేశ్వరావు తెలిపారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి పిటషన్‌తోపాటు, స్పెషల్ మెన్షన్‌ను సభ ముందుంచారు. బీజేపీ ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి, కాంగ్రెస్ సభ్యుడు టి జీవన్ రెడ్డి, బల్మూరి వెంకట్, తీన్మార్ మల్లన్న, బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు వాణి దేవి, ఎంఎస్ ప్రభాకర్, రాజేశ్వరరావు, తాతా మధు, షేర్ సుభాష్ రెడ్డి, సత్యవతి రాథోడ్, మహమూద్ అలీ, ఎల్ రమణ, ఎంఐఎం మీర్జా తదితరులు తమ పిటి షన్లు, స్పెషల్ మెన్షన్లను సభ ముందుంచారు. పిటిషన్లు, స్పెషల్ మెన్షన్లు ముగిసిన అనం తరం ఉదయం 11.20 నిమిషాలకు సభను వాయిదా వేస్తున్నట్టు ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రకటించారు. అనంతరం అసెంబ్లీలో ద్రవ్య వినిమయ బిల్లు ఆమోదం పొందిన తరువాత ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క సాయంత్రం శాసనమండలిలో ద్రవ్య వినిమయ బిల్లును ప్రవేశ పెట్టారు. అనం తరం ద్రవ్యవినిమయ బిల్లు ఆమోదం పొందింది.

# 'యావరేజ్ స్టూడెంట్ నాని' ప్రి రిలీజ్

మెరిసె మెరిసే సినిమాతో దర్శకుడిగా సక్సెస్ అందుకున్న పవన్‌కుమార్ కొత్తూరి ఈ సారి 'యావరేజ్ స్టూడెంట్ నాని' అంటూ దర్శకుడిగా, హీరోగా ఆడియెన్స్ ముందుకురాబోతున్నారు. శ్రీ నీలకంఠ మహదేవ ఎంటర్‌టైన్‌మెంట్స్ ఎల్ఎల్‌పి బ్యానర్‌పై పవన్‌కుమార్ ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ సినిమా ఆగస్ట్ 2న విడుదల కాబోతోంది. పీవీఆర్ ఐనాక్స్ పిక్చర్స్ ద్వారా ఈ చిత్రం థియేటర్లోకి రానుంది. ఈ క్రమంలో ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో.. పవన్‌కుమార్ మాట్లాడుతూ, రెండేళ్లుగా ఈకథతో ప్రయాణం చేశాను. కాలేజ్ అంటే రకరకాల క్యారెక్టర్లు కనిపిస్తాయి. నాని పాత్రలో జెన్యూటీ ఉంటుంది. కాలేజీ కుర్రాడంటే జాలీగా వుంటాడని అనుకుంటారు. కానీ అదేఛాలెంజింగ్ ఫేజ్, పిల్లలు, తల్లిదండ్రుల పడే బాధ, ఆవేదన ఇలా అన్నీ చూపించాను. ఫాదర్ అండ్ సన్ రిలేషన్ షిప్ చూపించాను. ఆడియెన్స్‌ను ఎంటర్టైన్ చేసేందుకు ఆగస్టు2న రాబోతున్నాం. అందరూ చూసి సక్సెస్ చేయండి అని అన్నారు. హీరోయిన్ సాహిబ భాసిన్ మాట్లాడుతూ, ఈ చిత్రం టాలీవుడ్‌లో మొదటి చిత్రం నన్ను నమ్మి ఇంతమంచి అవకాశం ఇచ్చి పవన్‌కి థాంక్స్. ఆగస్టు 2న రాబోతోంది. అందరూ చూసి సక్సెస్ చేయండని అన్నారు. హీరోయిన్ స్నేహా మాల్వియ మాట్లాడుతూ, ఈ చిత్రంలో నాకు మంచి పాత్ర ఇచ్చిన హీరో, డైరెక్టర్, నిర్మాత పవన్‌కి థాంక్స్ సినిమా పని చేసిన ప్రతి ఒక్కరికీ, సపోర్ట్‌గా నిలిచిన అందరికీ థాంక్స్. అందరికీ ఈ మూవీ నచ్చుతుందనే భావిస్తున్నాను. ఆగస్టు 2న చిత్రంరాబోతోందనిఅన్నారు. నటి ఝాన్సీ మాట్లాడుతూ, 'యావరేజ్ స్టూడెంట్ నాని' పెద్ద హిట్ అవ్వాలని కోరుకుంటున్నాను. సినిమా చూసిన తరువాత నాని కథ, పవన్ గురించి అందరికీ అర్థ అవుతుంది. ఆగస్ట్ 2న ఈ చిత్రం రాబోతోంది అందరూ చూడండి అని అన్నారు. మ్యూజిక్‌డైరెక్టర్ కార్తీక్ బి కొండకండ్ల మాట్లాడుతూ, 'వప్ ఇదివరకు నేను మెరిసే మెరిసే చిత్రానికి పనిచేశాను. అందరూ అద్భుతంగా నటించారు. సినిమా పెద్ద విజయం అవుతుందని ఆశిస్తున్నాను' అని అన్నారు. ఎడిటర్ ఉద్ధవ్ మాట్లాడుతూ, విజువల్స్ అద్భుతంగా ఉన్నాయి. హీరో, హీరోయిన్లు అద్భుతంగా నటించేశారు. సాంగ్స్ బాగా వచ్చాయి.



# 'కాలం రాసిన కథలు' రిలీజ్ డేట్ పోస్టర్

యమ్ ఎన్ వి సాగర్ స్వీయ దర్శకత్వంలో నిర్మించిన ఆసక్తికరమైన చిత్రం కాలం రాసిన కథలు. ఈ చిత్రం రిలీజ్ డేట్ పోస్టర్ని హీరో శివాజీ విడుదల చేశారు. పోస్టర్ విడుదల చేసిన అనంతరం, శివాజీ మాట్లాడుతూ, ఈ చిత్రం టైటిల్, కాన్సెప్ట్ చాలా బాగున్నాయి. ఈచిత్రం ఘనవిజయం సాధిస్తుంది అని అభిలాషిస్తూ టామ్ అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. దర్శక నిర్మాతలు ఎమ్ఎన్‌వి సాగర్ మాట్లాడుతూ, మచిలీపట్నం పెడన పరిసర ప్రాంతాల్లో ఈ చిత్ర సింహ భాగం షూటింగ్ జరిగిది. యూత్ ఫుల్ లవ్, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపొందిన మా చిత్రం ద్వారా నూతన నటీనటులు చిత్ర పరిశ్రమకు పరిచయం అవుతున్నారు. ముఖ్యంగా ఐదు జంటల మధ్య జరిగే అద్భుతమైన సంఘర్షణలతో అన్ని వర్గాల ప్రేక్షకుల్ని మెప్పించే ట్విస్టులు ఈ సినిమాలో ఉన్నాయి.అంతేకాకుండా, సెకర్ హాఫ్‌లో శివుడి మీద ఉండే సన్నివేశాలు ప్రేక్షకులని రక్తి కట్టిస్తాయి. ఇప్పటికే రిలీజ్ అయిన టీజర్, సాంగ్స్ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. ఈ చిత్రం ఆగస్టు 29న థియేటర్లలో ప్రేక్షకుల ముందుకు వస్తుంది అని తెలిపారు. తారాగణం: యమ్ఎన్‌వి సాగర్, శృతి శంకర్,



వికాస్, విహారికా చౌదరి, అభిలాష్ గోగుబోయిన, ఉమా రేచర్ల, రోహిత్ కొండ, హాన్విక శ్రీనివాస్, రవితేజ బోనాల, పల్లవి రాథోడ్, రేష్మ, బ్యానర్: యస్‌యమ్ 4 ఫిలిమ్స్, నిర్మాత-రచయిత -దర్శకుడు: యమ్‌యన్‌వి సాగర్, సినిమాటోగ్రఫి: ఎస్.ప్రసాద్. ఎడిటింగ్: ప్రదీప్.జె, సంగీతం: మేరుగు అరమాన్, మోషన్ గ్రాఫిక్స్: శరత్ జోస్యభట్ల, డి.ఐ: పివిబి భూషణ్, పబ్లిసిటీ డిజైనింగ్: ఎం.పి.ఆర్ సినిమా స్టూడియో, యమ్ కె యస్ మనోజ్, పిఆర్ఓ: బి.వీరబాబు, ధీరజ్: ప్రసాద్ లింగం.

# 'ఇండియా ఫైల్స్' సినిమాలో జై ఇండియా సాంగ్


హైదరాబాద్ బొమ్మకు మురళి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఇండియా ఫైల్స్ అనే సినిమా నుండి జై ఇండియా సాంగ్ విడుదల చేస్తారు చిత్ర యూనిట్. ఈ సినిమాలో ప్రముఖ రాజకీయ నేత అద్దంకి దయాకర్, సితార, ఇంద్రజ, సుమన్. శుభలేఖ సుధాకర్, హిమజ, రవిప్రకాష్, జీవన్‌కుమార్ వంటి నటీనటులు నటిస్తుండగా బొమ్మకు క్రియేషన్స్ బ్యాగర్‌పై ఈ సినిమాను బొమ్మకు మురళి నిర్మిస్తున్నారు. ఈ సినిమాకు ఆస్కార్ అవార్డు విన్నర్ ఎమ్ఎమ్ కీరవాణి సంగీతం అందిస్తుండగా, జై ఇండియా అనే సాంగ్‌కి మాత్రం ప్రముఖ సంగీత దర్శకుడు రాజ్ కిరణ్ సంగీతం అందించి స్వరాన్ని సమకూర్చారు. ఈ వేడుకకి హాజరయిన అతిరథ మహారథులు ఈ చిత్ర యూనిట్‌కి తమ బెస్ట్ విషెస్ తెలిపి, పాట ఎంత పెద్ద హిట్టు అయింది. ఈ సినిమా కూడా అంత పెద్ద ఘన విజయం సాధించాలి అని అన్నారు. ముందుగా ఈ సినిమా కార్యనిర్వాహక కనక దుర్గ నాగులపల్లి మాట్లాడుతూ, జై ఇండియా సాంగ్ వింటూంటే గూస్బూమ్స్ వస్తున్నాయి. మాకు ఈ అదృష్టం కల్పించిన రాజ్‌కిరణ్‌కి ప్రత్యేక ధన్యవాదాలు. ఈ సినిమా కథ గద్దర్ అన్న 70ఏళ్ల రీసెర్చ్. బొమ్మన మురళి సమాజ మార్పు కోసం కన్న కల ఈ సినిమా. చాలా గొప్పగా వచ్చింది. ప్రతి ఒక్కరికి నచ్చుతుందని అన్నారు. సినిమాహీరో అద్దంకి దయాకర్ మాట్లాడుతూ, ముందుగా ఈ ఈవెంట్‌ని ఇంతప్రశాంతంగా జరిగేలా చూసినందుకు అందరికి ధన్యవాదాలు. జై ఇండియా సాంగ్ యొక్క ఔన్నత్యం తెలివాలి అనుకోని ఇలా ఈవెంట్ ప్లాన్ చేస్తాం అని అన్నారు. ఈ సినిమా చూస్తే అందరికీ మనం తెలుసుకోవాల్సిన మన చరిత్ర తెలుస్తుంది. మానవీయకోణం అంటే చూపించాం అందరికీ తప్పకుండా నచ్చుతుందని అన్నారు. ఈ సినిమా దర్శక నిర్మాత బొమ్మ మురళి మాట్లాడుతూ ఈ సాంగ్ చేసి ప్రతాని రామకృష్ణ గౌడ్‌కిప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ జై ఇండియా సాంగ్. కథ మాత్రం ప్రస్తుత సమాజానికి మన చరిత్ర తెలిపేలా ఉంటుంది. అందరికీ బాగా నచ్చుతుందని అన్నారు. ప్రముఖ సంగీత దర్శకుడు రాజ్ కిరణ్ మాట్లాడుతూ, ఈ సినిమాలో నాకు అవకాశం ఇచ్చి మరొక జన్మను ఇచ్చారు. ఈసినిమా రిలీజ్ తరువాత సూపర్‌హిట్టుగా నిలుస్తుంది అని ఆశాభావం వ్యక్తం చేసారు. ఈ సినిమా గేయరచయిత మౌనశ్రీ మల్లిక్ మాట్లాడుతూ, ఈ ఇండియా ఫైల్స్ సినిమాలో రాసిన పాటలు కీరవాణి సంగీత సారథ్యంలో ప్రాణం పోసుకోవడం నా జన్మను చరితార్థం చేసింది అని తెలిపారు. ఈ సినిమా గ్రాండ్ సక్సెస్ అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మరొక నిర్మాత,నటుడు అల్లబక్షు మాట్లాడుతూ, ఈసినిమా హీరో అద్దంకి దయాకర్ నటన చాలా బాగుంది. ఈసినిమా గొప్ప విజయాన్ని సాధించాలని కోరుకుంటున్నానని అన్నారు.



# 'బడ్డీ' ప్రి రిలీజ్ ప్రెస్‌మీట్

అల్లు శిరీష్ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'బడ్డీ'. గాయత్రి భరద్వాజ్, ప్రిషా రాజేశ్ సింగ్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని స్టూడియో గ్రీన్ ఫిలింస్ బ్యానర్‌పై కేఈ జ్ఞానవేల్ రాజా, అధన జ్ఞానవేల్ రాజా నిర్మిస్తున్నారు. శామ్ ఆంటోన్ దర్శకత్వం వహిస్తున్నారు. నేహ జ్ఞానవేల్ రాజా కో ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. అడ్వెంచరస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా తెరకెక్కింది. ఆగస్టు 2న బడ్డీ సినిమాగ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. బుధవారం ప్రిరిలీజ్ ప్రెస్‌మీట్‌ను నిర్వహించారు. ఈకార్యక్రమంలో నటుడు గోకుల్ మాట్లాడుతూ బడ్డీ సినిమాలో నటించే అవకాశం ఇచ్చిన దర్శకుడు శామ్‌కి థాంక్స్. టెడ్డీ బేర్ క్యారెక్టర్ చాలా వపర్‌ఫుల్‌గా ఉంటుంది. టీమ్ అంతా నాకు బాగా సపోర్ట్‌చేశారు అన్నారు. దర్శకుడు శామ్ ఆంటోన్ మాట్లాడుతూ, బడ్డీ సినిమా ఆగస్టు 2న థియేటర్స్‌లోకి వస్తోంది. ఈ సినిమా రిలీజ్‌కు సంబంధించిన పనులన్నీ పూర్తయ్యాయి. మేము చేసే మూవీస్‌కు మీడియా సపోర్ట్ ఎంత అవసరమో నాకు తెలుసు అన్నారు. హీరోయిన్ గాయత్రిభరద్వాజ్ మాట్లాడుతూ, బడ్డీ సినిమా తక్కువ టిక్కెట్ రేట్లతో మీ ముందుకు ఆగస్టు 2న వస్తోందిఅన్నారు. హీరోయిన్ ప్రిషా రాజేశ్ సింగ్ మాట్లాడుతూ, బడ్డీ రిలీజ్ కోసం మేమంతా వన్ ఇయర్ నుంచి వెయిట్ చేస్తున్నాం. రిలీజ్ ఎప్పుడు అని నేను మా డైరెక్టర్‌ను రెగ్యులర్ అడిగేదాన్ని. ఆయన త్వరలోనే అంటూ రిప్లై ఇచ్చేవారు. బడ్డీ మీ అందరికీ నచ్చుతుంది అన్నారు. నటుడు అలీ మాట్లాడుతూ, లవ్, యాక్షన్, కామెడీ అన్నీ ఉన్న సినిమా బడ్డీ. ఈ చిత్రానికి తక్కువ టిక్కెట్ రేట్స్ పెట్టారు. రిలీజ్ ముందు విజయవాడ, వైజాగ్, హైదరాబాద్‌లో వేసిన మూడూ షోస్‌కు మంచిరెస్పాన్స్ వచ్చిందన్నారు. హీరో అల్లు శిరీష్ మాట్లాడుతూ, బడ్డీ సినిమా రిలీజ్ ముందు వేసిన షోస్‌కు అన్నివర్గాల ఆడియెన్స్ నుంచి పిల్లలు, పెద్దలు అందరి దగ్గర నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది.





శ్రియ శరన్ న్యూ లుక్

# అన్ని తరాలకు నచ్చే మూవీ 'శివం భజే'

గంగా ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ మీద అప్సర్ దర్శకత్వంలో అశ్విన్‌బాబు హీరోగా, దిగంగనా సూర్యవంశీ హీరోయిన్‌గా నటించిన చిత్రం 'శివం భజే.' ఈ చిత్రం నేడు ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్ అయింది. ఈ క్రమంలో ప్రమోషన్స్ స్పీడ్ పెంచారు. ఇప్పటికే రిలీజ్ చేసిన ట్రైలర్ అందరిలోనూ అంచనాలను పెంచేసింది. తాజాగా చిత్ర నిర్మాత మహేశ్వర్ రెడ్డి నిర్మాత మూలి మీడియాతో ముచ్చటిస్తూ ఎన్నో విషయాలను పంచుకున్నారు. ఆయన చెప్పిన చిత్ర సంగతులివి..



నిర్మాత మహేశ్వర్ రెడ్డి

హీరో అశ్విన్‌బాబు పుట్టిన రోజు, నా పుట్టినరోజు ఒక రోజు అదే ఆగస్టు 1. కానీ ఆ కారణం వల్ల అదే రోజు రిలీజ్ చేయడం లేదు. అన్నిరకాలుగా ఆ రోజు అనుకూలంగా ఉంది. అనిపించడం వల్లే నిర్ణయించుకున్నాం. కథను పూర్తిగా రివీల్ చేయలేను. చాలా లేయర్స్ ఉంటాయి. ఇది ఒక జానర్ మాత్రమే పరిమితం అవుతుందని కూడా చెప్పలేను. ఐదారు జానర్లు కలిపి ఉంటుంది. అందరినీ ఆకట్టుకునేలా అంశాలు ఉంటాయి. ట్విస్టులను అయితే ఇప్పుడు రివీల్ చేయలేను. నేను శివుడి భక్తుడ్ని కాబట్టి ఈ సినిమా తీయలేదు, కథ చాలా బాగుంటుంది. శివం భజే చిత్ర విడుదలకు ఇదే సరైన సమయం అని భావించాను. డిస్ట్రిబ్యూటర్‌గానూ ఆలోచించాను. అందుకే ఈ డేట్‌ను ఫిక్స్ చేశాం. ఇక ముందు పెద్ద సినిమాలు రాబోతోన్నాయి. క్వాలిటీ, కంటెంట్ కోసం అనుకున్న దాని కంటే కాస్త ఎక్కువే బడ్జెట్ పెట్టాను. మ్యూజిక్ డైరెక్టరే ఈ చిత్రానికి హీరో. హిండింబ చూశాక ఆయన్ను తీసుకోవాలని అనుకున్నాం. ఈ చిత్రానికి అద్భుతమైన పాటలు ఆర్ఆర్ ఇచ్చారు. ఈ మూవీ హైదరాబాద్ చుట్టూనే తీశాం. కథ కూడా పూర్తిగా ఇక్కడే తిరుగుతుంది. విక్టరీ వెంకటేష్ ట్రైలర్ చూసి మెచ్చుకున్నారు. ఇంత వరకు ఈ చిత్రాన్ని ఎవ్వరికీ చూపించలేదు. అశ్విన్‌కి, వెంకటేష్‌కి క్రికెట్ వల్ల మంచి రిలేషన్ ఉంది. ట్రైలర్ చూడడంతో ఆయనకి నచ్చి అభినందించారు. కంటెంట్ బాగుంటే ఆడియన్స్ సినిమా చూస్తారు. టికెట్ తక్కువ పెట్టినా, ఎక్కువ పెట్టినా కూడా సినిమా బాగుందనే మౌత్ టాక్ వస్తేనే సినిమాను చూస్తారు. ఐఏటీ కృష్ణమూర్తి టీంతో ఓ సినిమాను ప్లాన్ చేస్తున్నా. కార్తికేయతో ఓ సినిమా చేయాలను కుంటున్నాం. మంచి కథ కోసం ఎదురుచూస్తున్నాం. శివం భజే హిట్ అయితే ఈ చిత్రాన్ని తమిళంలో రీమేక్ చేస్తాం. ఆల్రెడీ హిందీ డబ్బింగ్ రైట్స్ కూడా అమ్ముడు పోయాయి. ఈ చిత్రం హిట్ అయితే రెండో పార్ట్‌ని కూడా ప్లాన్ చేస్తాం అన్నారు.

# 'సంతాన ప్రాప్తిరస్తు' స్పెషల్ పోస్టర్ విడుదల

విక్రాంత్, చాందినీ చౌదరి హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా సంతాన ప్రాప్తిరస్తు. ఈ సినిమాను మధుర ఎంటర్‌టైన్‌మెంట్, నిర్వి, ఆర్ట్స్ బ్యానర్స్‌పై మధుర శ్రీధర్ రెడ్డి, నిర్వి హరిప్రసాద్ రెడ్డి నిర్మిస్తున్నారు. అల్లు శిరీష్ హీరోగా 'ఎబిసిడి' సినిమా, రాజ్ తరుణ్‌తో 'అహ నా పెళ్లంట' అనే వెబ్ సిరీస్ రూపొందించిన దర్శకుడు సంజీవ్ రెడ్డి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ఆయన రీసెంట్‌గా మెగాస్టార్ చిరంజీవి నటించిన తెలంగాణ ప్రభుత్వ యాంటీ డ్రగ్ యాడ్‌ను రూపొందించి ప్రశంసలు అందుకున్నారు. వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్, ఎక్స్‌ప్రెస్ రాజా, ఏక్ మినీ కథ లాంటి చిత్రాలకు స్క్రీన్ ప్లే అందించిన రచయిత షేక్ దావూద్ జి ఈ సినిమాకు స్క్రీన్ ప్లే రాస్తున్నారు. మ్యూజికల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా సంతాన ప్రాప్తిరస్తు సినిమా తెరకెక్కుతోంది. యంగ్ హీరో విక్రాంత్ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు బర్త్‌డే విశెస్ తెలియచేస్తూ సంతాన ప్రాప్తిరస్తు సినిమా నుంచి స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేశారు. స్పెర్మ్ కౌంట్ పెంచుకునేందుకు హెల్దీ డైట్, మెడిసిన్స్, వ్యాయామం, యోగా, స్ట్రెస్ తగ్గించుకోవడం, బుక్స్‌తో ఇన్ఫర్మేషన్ తెలుసుకోవడం ఇలా వివిధ రకాల ప్రయత్నాలు చేస్తున్న హీరో స్టిల్‌తో డిజైన్ చేసిన పోస్టర్ ఆకట్టుకుంటోంది. ఒక కాంటెంపరరీ ఇష్యూను కథలో చూపిస్తూ వినోదాత్మకంగా సంతాన ప్రాప్తిరస్తు సినిమాను రూపొందిస్తున్నారు దర్శకుడు సంజీవ్ రెడ్డి. ప్రస్తుతం ఈ సినిమా రెగ్యులర్ చిత్రీకరణ జరుపుకుంటోంది.

నటీనటులు: విక్రాంత్, చాందినీ చౌదరి, వెన్నెల కిషోర్, అభినవ్ గోమటం, మురళీధర్ గౌడ్, జీవన్ కుమార్, తాగుబోతు రమేష్, రచ్చ రవి తదితరులు. టెక్నికల్ టీమ్: కాస్ట్యూమ్ డిజైనర్స్: అశ్వత్ భైరి, కె ప్రతిభ రెడ్డి, ప్రొడక్షన్ డిజైనర్ శివ కుమార్ మచ్చ, సినిమాటోగ్రఫి: మహి రెడ్డి పండుగుల, మ్యూజిక్ డైరెక్టర్: సునీల్ కశ్యప్, డైలాగ్స్: కల్యాణ్‌రాఘవ్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఎ మధుసూదన్ రెడ్డి, స్టోరీ, స్క్రీన్ ప్లే: సంజీవ్ రెడ్డి, షేక్ దావూద్ జి, పబ్లిసిటీ డిజైన్: మాయాబజార్, పిఆర్ఓ: జీఎస్‌కె మీడియా, ప్రొడ్యూసర్స్: మధుర శ్రీధర్ రెడ్డి, నిర్వి హరిప్రసాద్ రెడ్డి, డైరెక్టర్: సంజీవ్ రెడ్డి.



# 'మిస్టర్ బచ్చన్'లో భాగ్యశ్రీ బోర్సే డబ్బింగ్ కంప్లీట్

మాస్ మహారాజా రవితేజ, మాస్ డైరెక్టర్ హరీష్‌శంకర్ మాస్ బ్లాక్ బస్టర్ కాంబినేషన్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ 'మిస్టర్ బచ్చన్' ప్రేక్షకులని అల్టిమేట్ ఎంటర్‌టైన్మెంట్ అందించడానికి రెడీగా ఉంది. ఈ చిత్రంలో భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తోంది. ఇప్పటికే విడుదల పాటలు, షో రీల్ టీజర్ ట్రెమండస్ రెస్పాన్స్‌తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి. తాజాగా హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సే డబ్బింగ్ కంప్లీట్ చేశారు. తన క్యారెక్టర్ సొంతంగా డబ్బింగ్ చెప్పారు. తెలుగు తన మాతృభాష కాకపోయినప్పటికీ కష్టపడి నేర్చుకొని తన పాత్రకు సొంతంగా డబ్బింగ్ చెప్పడం అందరినీ సర్‌ప్రైజ్ చేసింది. ఆమె డెడికేషన్, ప్రొఫెషనలిజం అందరూ ప్రశంసిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన సితార, రెప్పల్ డప్పుల్ సాంగ్స్, టీజర్‌లో తన బ్యూటీఫుల్ స్క్రీన్ ప్రజెన్స్‌తో ఆడియన్స్‌ని మెస్మరైజ్ చేశారు. భాగ్యశ్రీ ఇప్పుడు ఎక్కడ చూసిన బ్యాక్ష ఫొటోలే వైరల్ అవుతున్నాయి. ఆమె టాలీవుడ్ అప్ కమింగ్ క్రేజీ హీరోయిన్ అంటున్నారు. భాగ్యశ్రీ పెర్ఫార్మెన్స్‌ని బిగ్ స్క్రీన్‌పై చూడడానికి ఆడియన్స్ వెయిట్ చేస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టిజి విశ్వప్రసాద్ ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. వివేక్ కూచిభొట్ల సహ నిర్మాత. మిక్కి జే మేయర్ మ్యూజిక్ అందిస్తున్న ఈ చిత్రానికి అయాంక బోస్ సినిమాటోగ్రాఫర్ ప్రొడక్షన్ డిజైన్ బ్రహ్మకడలి. ఉజ్వల్ కులకర్ణి ఎడిటర్. మిస్టర్ బచ్చన్ ఆగస్ట్ 15న గ్రాండ్ విడుదల కానుంది. నటీనటులు: రవితేజ, భాగ్యశ్రీ బోర్సే, జగపతిబాబు, సచిన్‌ఖేడేకర్, నైనాహర్ష, నెల్లూరు సుదర్శన్ తదితరులు. సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: హరీష్‌శంకర్, నిర్మాత: టీజీ విశ్వప్రసాద్, సహ నిర్మాత: వివేక్ కూచిభొట్ల, బ్యానర్: పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, సమర్పణ: పనోరమ స్టూడియోస్ అండ్ టి - సిరీస్, సంగీతం: మిక్కి జె మేయర్, డీవోపీ: అయనంక బోస్, ప్రొడక్షన్ డిజైనర్: బ్రహ్మకడలి, ఎడిటింగ్: ఉజ్వల్ కులకర్ణి, పీఆర్వో: వంశీ - శేఖర్, మార్కెటింగ్: ఫస్ట్ షో, మేకప్ చీఫ్: ఐ శ్రీనివాస రాజు తదితరులు.



# 'తిరగబడరసామీ' కంటెంట్ చాలా బావుంటుంది

యంగ్ అండ్ ప్రామెసింగ్ హీరో రాజ్ తరుణ్ హీరోగా, సక్సెస్ ఫుల్ డైరెక్టర్ ఎఎస్ రవికుమార్ చౌదరి దర్శకత్వంలో రూపొందుతోన్న హోల్సమ్ ఎంటర్‌టైనర్ 'తిరగబడరసామీ'. మాల్వి మల్హోత్రా కథానాయికగా నటిస్తోంది. సురక్ష్ ఎంట్ టైన్‌మెంట్ మీడియా బ్యానర్ పై మల్కాపురం శివకుమార్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. యూత్‌ని ఆకట్టుకునే రోమాన్స్‌తోపాటు ఫ్యామిలీని ఆకర్షించే సెంటిమెంట్, మాస్‌ని అలరించే హై వోల్టేజ్ యాక్షన్, ఎమోషనల్ ఎలిమెంట్స్‌తో ఈ చిత్రాన్ని రూపొందించారు. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్, పాటలు మంచి బజ్ క్రియేట్ చేసిన సినిమాపై క్యూరియాటినీ పెంచాయి. ఈ చిత్రం ఆగస్టు 2న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్‌కానుంది. ఈ నేపథ్యంలో నిర్మాత మల్కాపురం శివ కుమార్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**'తిరగబడరసామీ' ప్రాజెక్ట్ ఎప్పుడు మొదలైంది?** ఈ ప్రాజెక్ట్ 2023లో స్టార్ట్ అయింది. డైరెక్టర్ ఎఎస్ రవికుమార్ కథ చెప్పగానే నచ్చింది. సింగిల్ సిట్టింగ్‌లో ఓకే చేశారు. **రాజ్‌తరుణ్ క్లాస్‌గా వుంటారు కదా.. ఇందులో వైలెన్స్ కనిపిస్తోంది?** ఎవరైనా సిట్యూయేషన్ బట్టే బిహేవ్ చేస్తారు. సైలెంట్‌గా వున్న పర్సన్‌ని వైలెంట్‌గా మార్చేది సిట్యుయేషనే. ఈ కథలో కూడా అలాంటి సిట్యుయేషన్ వుంటుంది. ఒక మామూలు మనిషిని తన లైఫ్‌లో వచ్చే సిట్యువేషన్స్ ఎలా మార్చాయనేది చాలా ఆసక్తికరంగా వుంటుంది. **మీ మూవీ జర్నీ గురించి?** శ్రీహరి ప్రోద్భలంతో భద్రాది సినిమాతో పరిశ్రమలోకి వచ్చాను. డైరెక్టర్ బాబీ కూడా ఆ సినిమాతోనే రైటర్‌గా ఇండస్ట్రీకి పరిచయం మయ్యారు. **'తిరగబడరాసామీ' ఎలా ఉండబోతుంది?** భార్యభర్తలు మూడు ముళ్ల బంధానికి ఏ విధంగా కట్టుబడి ఉండాలనడానికి నిదర్శనం ఈ సినిమా. **మన్నారా చోప్రా క్యారెక్టర్ ఎలా ఉంటుంది?** ఇందులో మన్నారా నెగిటీవ్ ఫీమేల్ లీడ్ చేస్తుంది. సినిమా అంతా వుంటుంది. **'తిరగబడరాసామీ' ఎలాంటి అనుభవాన్ని ఇచ్చింది?** ఈ సినిమా షూటింగ్ దాదాపు జహీరాబాద్‌లోనే చేశాం. అది నా నేటివ్ ప్లేస్. **డైరెక్టర్ ఎఎస్ రవికుమార్ వర్క్ చేయడం ఎలా అనిపించింది?** రవికుమార్ చాలా హార్డ్‌వర్క్ చేశారు. **సినిమా చాలా లావిష్‌గా తీసినట్లుగా కనిపిస్తోంది. బిజినెస్ పరంగా వర్క్ అవుట్ అయ్యిందా?** చాలా బాగా వర్క్ అవుట్ అయ్యింది. అందుకే చాలా హ్యాపీగా రిలీజ్ చేస్తున్నాం. **నిర్మాతగా మీ జర్నీ చూసుకుంటే ఎలా అనిపిస్తుంది?** శ్రీహరి ద్వారా సినిమా అంటే ఇష్టంతో వచ్చాను నిర్మాతగా ఇక్కడ సంపాదించింది ఏమీ లేదనే చెప్పాలి. అయితే మనం బ్రతుకుతూ పదిమందిని బ్రతికించే ఏకైక పరిశ్రమ ఇది చాలా ఎంప్లాయిమెంట్‌ని క్రియేట్ చేయొచ్చు. సినిమాకి బ్రేక్ ఈవెన్ వస్తే మరో నలుగురికి అవకాశం ఇవ్వొచ్చు. అందుకే బ్రేక్ ఈవెన్‌ని ఆశిస్తాం.



నిర్మాత మల్కాపురం శివకుమార్

# సహజీవన కుంపట్లు

**ఈ మధ్యకాలంలో వరుసగా వెలుగు చూస్తున్న అకృత్యాలు చూస్తుంటే అవన్నీ మనిషి నైతిక పతనానికి నిదర్శనాలుగా కనిపిస్తున్నాయి.** మనిషి పేరులో ఉన్న పవిత్రత జీవితంలో కనిపించడం లేదు. పేరులో ఉన్న తేజస్సు, దివ్యత్వం బతుకులో ఉన్నట్లుగా అనిపించడం లేదు. నేటి సహజీవన విధానం కుటుంబాలను 'కొలిమి'గా మార్చేస్తున్నాయి. ప్రతి సమాజానికి కొన్ని నియమాలు, నిబంధనలు, ఆచారాలు, కట్టుబాట్లు, నీతి నియమాలు ఉంటాయి. సాంస్కృతిక వ్యవస్థలు, సామాజిక, రాజకీయ వ్యవహారాలు ఉంటాయి. వాటికి అనుగుణంగా ప్రజల జీవనం సాగాలి. అప్పుడే ఆ సమాజం సవ్యంగా ముందుకు వెళుతుంది. మన భారతీయ సమాజం విషయానికొస్తే, ఎప్పుడైతే సర్వోన్నత న్యాయస్థానం రకరకాలైన లైంగిక కార్యకలాపాలకు చట్టబద్ధత కల్పించిందో ఇక అప్పటి నుండి అంతవరకు చీకటి ముసుగులో సాగినవి, స్వేచ్ఛా సహజీవనానికి తెరతీసాయి. తద్వారా సంస్కృతి వెర్రితలలు వేయడం వేగవంతమైంది. ఈ సహజీవనం ముసుగులో ఎవరికి ఎంత లాభం ఒరిగిందో, ఒరుగుతుందో బేరీజు వేస్తే, ఏదో తాత్కాలిక శారీరక సుఖం, కొంత ఆర్థిక లాభం తప్ప ఒరిగేది ఏమీ లేదు. 'పవిత్ర జయరాం' సంఘటనలో చివరికి పవిత్ర పిల్లలకు తల్లి, చందు పిల్లలకు తండ్రి లేకుండా పోయారు. ఈ లోటు ఎవ్వరు కూడా పూడ్చలేనిది. ఇక ఆ పసిపిల్లల మానసిక సంఘర్షణ వర్ణనాతీతం, వెరసి ఇవన్నీ సుదీర్ఘకాలంలో సమాజంపై చెడు ప్రభావాన్ని చూపుతాయి అనడం కంటే విషాన్ని వెళ్లగక్కుతాయి అని నిస్సందేహంగా చెప్పొచ్చు. ఆ చీకటి పరిస్థితుల్లో వెలుగు చూసి బాల్య దశ ఏమౌతుంది. ఈ సర్ప పరిష్వంగాన్ని ఆరికట్టకపోతే సమాజంలో మరిన్ని అరాచకాలు, అకృత్యాలను మనమే పెంచి పోషించిన వారమౌతాము. ఈ మధ్య కాలంలో అన్న-చెలి, అక్క-తమ్ముడు, చుట్టాలమ్మాయి- చుట్టాలబ్బాయి, మా కజిన్ అనే పదాల పరదా వెనుక జరిగే వ్యభిచారానికి అంతే లేదు. ఆధునిక అనువాదకులు 'కజిన్' అనే పదానికి అర్థమేమిటో చెప్పండి నాయనా.. బాబూ అంటూ.. ఆంగ్లేజీ వాళ్ల దగ్గర అడిగే పరిస్థితి దాపురించింది. నిజానికి తెలుగు భాషలో బంధుత్వ సర్వనామాలు మెండుగా వున్నాయి. అవి వాడితే దొరికిపోయి, ఇరుక్కుపోతామని భావించే, సహజీవన జంటలు కజిన్ పేరుతో రెచ్చిపోయి, పుచ్చిపోతున్నారు. సభ్య సమాజాన్ని నమ్మబలకడం కోసం కులం, మతం, సమాజోద్ధారకులం,



అత్యాధునికులం..
ఇలా రకరకాల ట్యాగ్‌లు వేసుకుని రొచ్చులో బతికేస్తున్నారు. ఈ రకమైన వ్యక్తులు ఆయా సందర్భాలలో పవిత్రమైన ఉపాధ్యాల వృత్తిలో ఉండడం శోచనీయం. ఒకవేళ వారి బండారం బయట పడితే, ఇక వాల్లు ఎదురుదాడిగా, తప్పేంటి? అయితే ఏంటి? అనే మాటలతో అందరి నోరు మూయించేస్తున్నారు. వారు తాము సమాజానికి, భావితరాలకు జవాబుదారులు అనే విషయం విస్మరించడం విస్మయానికి గురిచేస్తుంది. ప్రకృతి ధర్మానికి, సృష్టి క్రమానికి వ్యతిరేకంగా ఏదైనా జరుగుతున్నప్పుడు, సమాజం కచ్చితంగా దానిమీద ఒక కన్నేసి వుంచాల్సి సమయం వచ్చేసింది. మిగిలిన దేశాలతో పోలిస్తే, భారతదేశ కుటుంబ వ్యవస్థ చాలా పటిష్టమైనది. ఇప్పుడు ఈ వ్యవస్థకు రకరకాల పేర్లతో, తూట్లుపొడుస్తున్నారు. దీనికి నివారణ ఒక్కటే మార్గం. దీనికి అందరు ఎంతో కొంత బాధ్యత తీసుకోవాలి. ఇలాంటి సంఘటనలను ఖండించాలి. బాధ్యత కలిగిన పౌరులు, రచయితలు, కవులు, కళాకారులు దీనికి ఒకింత సీరియస్‌గా తీసుకోవలసిన ఘడియ వచ్చేసింది.

- డా.ఉడుము ఝాన్సీ

# తల్లిపాలు శిశువుకు అమృత తుల్యం



**తల్లిపాల వల్ల కల్గే ప్రయోజనాలపై అవగాహన కల్గించాలని మనం ప్రతి సంవత్సరం ఆగస్టు 1-7వరకు 120 దేశల్లో అంతర్జాతీయ వారోత్సవాలు జరుపుకుంటారు. అవగాహన రాహిత్యం వల్ల చాలామంది తల్లులు తల్లి పాల ప్రాముఖ్యతను గుర్తించలేకపోతున్నారు. దీనికి కుటుంబ సభ్యుల సహకారం, డాక్టర్ల సలహాలు, నర్సింగ్ కేర్ అవసరం. గర్భధారణ, ప్రసవ సమయంలో ఎదురయ్యే సమస్యలు రాకుండా ముందే ఆరోగ్య సంరక్షణకు జాగ్రత్తలు తీసుకోవడం వల్ల, బ్రెస్ట్ ఫీడింగ్‌పైన ఉన్న అపోహల్ని దూరం చేయడమే ఈ రోజు ముఖ్య ఉద్దేశ్యం.**
సగానికి పైగా తల్లులు పిల్లలకి సరిగా పాలివ్వ లేకపోతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా 37% శిశువులే ఆరు నెలల వరకు పాలు త్రాగుతున్నారని అంచనా. డబ్ల్యుహెచ్‌ఓ ప్రకారం ఆరు నెలల వరకు తల్లిపాలు ఇవ్వాలి. అమెరికాలోని పిడియాట్రిక్స్ అకాడమీ, అమెరికన్ కాలేజ్ ఆఫ్ అబ్స్‌టెనట్రిషియన్స్ అండ్ గైనకాలజిస్ట్స్ సంవత్సరం వరకు వీలైతే 2 సంవత్సరాల వరకు పాలు




ఇవ్వడం వల్ల ఆనందకరమైన అనుభూతి తల్లి బిడ్డల మధ్య పెరిగి సెక్యూరిటీ ఫీలింగ్ కల్గుతుందని తెల్పారు. తల్లిపాలను సరిగా ఇవ్వగలిగితే ప్రతి సంవత్సరం 8-10 లక్షల మంది పిల్లల్ని 5 సంవత్సరాల లోపు స్త్రీలలో రొమ్ము కేన్సర్‌తో బాధపడే 20 వేల మందిని మరణించకుండా కాపాడవచ్చు. తల్లి పాలలో బిడ్డ ఎదుగుదలకు అవసరమైన, తేలికగా జీర్ణమయ్యే పోషకాలుండి వారి శారీరక, మానసిక అవసరాలకు తగినట్లుగా మారుతూ ఉంటుంది. బిడ్డకు అవసరమైన తొలి పోషణ, రక్షణ ఇవ్వాల్సిన తల్లి బాధ్యతని గుర్తు చేయడమే అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాల ముఖ్య ఉద్దేశం. ఇది సహజంగా జరిగే ప్రక్రియ కాని కొందరిలో కొన్ని సమస్యలు ఎదురవుతాయి. తల్లి బిడ్డకు పాలిచ్చే ప్రక్రియ 1-7 రోజులు పట్టవచ్చు. కంగారు పడనక్కరలేదు. తల్లిలోని ఆక్సిటోసిన్ హార్మోన్స్ వల్ల క్షీర గ్రంథుల్లోని డక్ట్స్ తెరుచుకోవడం వల్ల ప్రొలాక్టిన్ హార్మోన్ వల్ల ప్రతి ఒక్కలిలో పాలు పడతాయి. అందుకే ప్రసవానికి 3 నెలల ముందే పుట్టబోయే శిశువుకు ఏ విధంగా, ఎన్నిసార్లు, ఎలా పాలు పట్టాలి?ఎన్ని సార్లు మల, మూత్ర విసర్జన చేస్తారు? ఎక్కువ సేపు నిద్రపోవడం, ఎలా త్రాగాలో శిశువుకు తెలియకపోవడం, ఎంతసేపు వీలైతే అంతసేపు స్టిములేషన్ ఇవ్వడం వంటి అనేక సమస్యల్ని ఎలా ఎదుర్కోవాలి అని కౌన్సిలింగ్ సెషన్ తీసుకోవడం అన్ని విధాలా మంచిది. బ్రెస్ట్ ఫీడింగ్ టెక్నిక్స్‌ని ఓర్పు, నేర్పుతో తెలుసుకోవడం చాలా అవసరం. దీని వల్ల తల్లి బిడ్డ అనుబంధం బాగుంటుంది. నార్మల్ డెలీవరీ అయిన అరగంట గంట లోపు, సిజేరియన్ అయిన 4 గంటలు లోపు వీలైనంత త్వరగా బిడ్డకు తల్లిపాలని ఇవ్వడం ప్రారంభించాలి. చాలా మందిలో పుట్టిన వెంటనే కొన్ని చుక్కల నుండి 10మి.లీ పసుపుపచ్చవి ముర్రుపాలు పడతాయి. వీటిలో శిశువుకు కావలసిన ఇమ్యూనిటీని పెంపొందించే ఆంటిబాడీస్ ఉంటాయి. కాన్పు అయిన 2 నుంచి 4 రోజులకి 300-400 మి.లీ. 5వ రోజు నుంచి 500-800 మి.లీ పాలు ఉత్పత్తి అయి వేగంగా పెరిగే బిడ్డ శరీర అవసరాలకు తగినట్లుగా ఉండి శక్తిని అందిస్తాయి. వీటిలో లాక్టోజ్, క్రొవ్వు పదార్థాలు ఎక్కువగా ఉంటాయి. 5-14వ రోజు వరకు వచ్చే పాల్ని ట్రాన్సిషనల్ మిల్క్ అంటారు. కాన్పు అయిన 4 వారాల తర్వాత వచ్చే పాలలో 90% నీరు, పిండి పదార్థాలు, విటమిన్స్, మినరల్స్ 2% ప్రోటీన్స్, 8% క్రొవ్వులు, షుగర్స్, ఎంజైమ్స్, హార్మోన్స్, గ్రోత్ ఫ్యాక్టర్స్ ఉండి బిడ్డ సంపూర్ణ ఎదుగుదలకు సాయం చేస్తాయి. చాలా మంది తల్లులు తమ పిల్లలకు సరిపోయేన్ని పాలు ఇవ్వలేకపోతున్నాయని మథన పడిపోతుంటారు. కారణం అనారోగ్య సమస్యలు, ఒత్తిడి, బాడీ డీ హైడ్రేషన్, ప్రసవం తర్వాత ఎక్కువగా నిద్రపోవడం సరైన ఆహారం తీసుకోకపోవడం, పథ్యం ఉండడం కారణం. తల్లిపాలు పడడానికి మాత్రలు, మందులు మ్రింగడం కంటే ఆరోగ్యకరమైన సమతుల్య ఆహారం తీసుకుంటే చాలు. తల్లిపాలు సమృద్ధిగా పడతాయి. ఒక రొటీన్‌లో పడేంత వరకు ప్రయత్న లోపం లేకుండా నర్సింగ్ డిమాండ్‌ని బట్టి రోజుకి 8-10 సార్లు తల్లిపాలు ఇవ్వవచ్చు. తల్లి పాలు తాజాయైన సమతుల్య ఆహారం తలిపాలు శిశువుకి సురక్షితం. తల్లిపాల ఉత్పత్తి సరఫరా ప్రక్రియను ఇంగ్లీష్‌లో టైలర్ మేడ్ అంటారు. ప్రకృతి సిద్ధమైన పాలని నవజాత శిశువులకు ఎప్పుడు ఏది అవసరమో అది తల్లుల ద్వారా అందించడం చాలా అవసరం. ఇలా చాలా అంశాలపై అవగాహన కల్పించటానికే తల్లి పాల వారోత్సవాల్ని వారం రోజులు (మొదటి వారం చాలా ముఖ్య' ఆరోగ్య సిబ్బంది, స్వచ్ఛంద సంస్థలు, మహిళ సంఘులు కలిసికట్టుగా ప్రపంచవ్యాప్తంగా చేయడయే దీని ముఖ్య ఉద్దేశ్యం. మనం కూడా మన వంతు సాయంగా స్త్రీలలోనే అందరిలో అవగాహన కల్పిద్దాం.

డాక్టర్ కె.ఉమాదేవి

# అందమైన రాజ్వాదీ బ్యాంగిల్స్







మహిళల బీరువాలో నగలెన్ని ఉన్నా.. గాజులపై ఉండే మోజు మాత్రం ప్రత్యేకం. పండుగలూ, వేడుకలు ఉన్నాయంటే చాలు..కట్టే పట్టుచీరల అందాన్ని ఇవి రెట్టింపు చేస్తాయంటారు మహిళలు, అంతేనా, తమ అలంకరణ చేతికి గాజులు వేసుకోవడం అయ్యాకే పూర్తవుతుందని గొప్పగా చెబుతారు. వీటికి ఇంత ప్రాధాన్యం ఉండబట్టే ఎన్నెనో డిజైన్లు ఎప్పటికప్పుడు కొత్తందాలు చుట్టుకుని వచ్చేస్తుంటాయి. మరి ఇప్పుడేంటి అంటారా? అ రాయల్ 'రాజ్వాదీ కడా'లే హాటెస్ట్ ట్రెండ్. రాజస్థానీ హస్తకళా నైపుణ్యాన్ని ఇందులో ఇమిడ్చి చేస్తారు. సంప్రదాయ విధానాలకు ఆధునిక సొబగులు అద్ది వీటిని రూపొందిస్తారు. నక్షీ చిత్రణ, అక్కడక్కడా మెరిసే రాల్లూ, రత్నాలు, ముత్యాలు, పసిడి పూసలు.. ఒక వైపు మాత్రమే వేలాడుతూ మరింత వైభవంగా కనిపించేలా చేస్తాయి. ఈ రాజ్వాదీ బ్యాంగిల్స్‌ని వేరే వాటితో కలిపి వేసుకున్నా, ఇవొక్కటే ధరించినా ధగధగలాడిపోవడం ఖాయం. వాటినోసారి మీరూ చూసేయండి.









# క్యారెట్ రవ్వ లడ్డు



సాధారణ రవ్వలడ్డు, డ్రై ఫ్రైట్స్ లడ్డు చాలాసార్లే చేస్తుంటాం. ఈ రెంటినీ కలిపి చేస్తే.. అందులో క్యారెట్ కూడా జతచేస్తే.. భలే ఉంటుంది కదా అనిపించింది. ఎప్పుడూ పాతవే కాకుండా..కొంచెం ప్రయోగాలు చేసేనత ఇంట్లో అంతా ఇష్టంగా తింటారు. అందుకే ఇలా ప్రయత్నించాను. ఇంతకీ దీనెనలా చేయాలంటే.. ముందుగా అర కప్పు జీడిపప్పు, ఇంకో అర కప్పు బాదం పప్పులను నేతిలో వేయించి పొడి చేయాలి. కడాయిలో తగినంత నెయ్యి వేసి ఒక కప్పు రవ్వను వేయించి, అందులో కప్పు క్యారెట్ తురుము వేసి వేయించాలి. పచ్చివాసన పోయాక.. అర కప్పు కొబ్బరి, ఒకటిన్నర కప్పు పంచార, అర చెంచా యాలకుల పొడి, గ్రైండ్ చేసిన జీడిపప్పు, బాదం పొడి, పిస్తా కిస్‌మిస్‌లు వేయాలి. బాగా కలిపి, పావు కప్పు కాచి చల్లార్చిన పాలు పోయాలి. మధ్య మధ్యలో కలియ తిప్పుతూ సన్నసెగ మీద ఉడికించాలి. ఈ మిశ్రమం కొంచెం వెచ్చగా ఉండగానే నిమ్మకాయంత పరిమాణంలో ఉండలు చుట్టుకోవాలి. అంతే పావు గంటలో డ్రై ఫ్రైట్స్ క్యారెట్ రవ్వ లడ్డు సిద్ధం. ఇది బలమూ, రుచేకాదు.. పిల్లలకు ఆకర్షణీయంగానూ కనిపిస్తుంది.

## చెలి చిట్కా

కొందరికి నోటికి ఇరు వైపులా చర్మం పగిలి ముడుతలుపడి అసహ్యంగా వుంటుంది. ప్రతిరోజూ ఉదయం సాయంత్రం రెండు వేళలా కొద్దిగా వెన్న లేకనెయ్యి ముఖానికి రాసి నెమ్మదిగా ఒత్తుతూ మర్ధించి కొంత సేపయ్యాక సున్నిపిండితో స్నానం చేయాలి.

# వాదన మాని ప్రేమను పంచండి



ఎన్.బి.సుధాకర్‌రెడ్డి
సైకాలజిస్టు

**ప్రశ్న:** తరాలు మారినా ఆడవారి తలరాత మారలేదు అనిపిస్తోంది. డాలర్లు సంపాదించే భార్య అయినా భర్త కంటికి దాసీలాగా కనిపిస్తుంది. పురుషాహంకారం మహిళలకు శాపంగా మారుతున్నది. ఇది అందరికీ కాకున్నా కొందరి విషయంలో నిజమనిపిస్తుంది. అలాంటి దురదృష్టికర భార్యల్లో నేను ఒక దానిని. నేను బిటెక్ చదివాను. బెంగళూరులోని ఒక బహుళ జాతీయ కంపెనీలో ఉద్యోగం చేస్తున్న సమయంలో పెళ్లి చేసుకున్నాను. మా పెళ్లయి పదేళ్ళు కావస్తున్నది. నా భర్త కూడ ఒక పెద్ద కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగ చేస్తున్నారు. నెలకు రెండు లక్షలకు పైగా జీతం వస్తున్నది. నేను కూడ నెలకు లక్షకుపైగా జీతం సంపాదించేదానిని పెళ్లయిన ఏడాదికే ఒక పాప పుట్టింది. ఆమె కోసం ఉద్యోగం మానేశాను. మరో రెండేళ్ల తరవాత బాబు పుట్టాడు. దీనితో వారి పెంపకమే ప్రధానంగా భావించి ఇంటికే పరిమితం అయ్యాను. కొంత మంది పిల్లలను అత్త మామలు లేదా అమ్మ నాన్నలకు అప్పగించి ఉద్యోగం సాగిస్తుంటారు. అయితే నాకు ఆ అవకాశం లేదు. మా అమ్మ నాన్నలకు పొలం పనులు, ఆవుల పెంపకంతో సరిపోతుంది. మా అత్త గారికి నన్ను చూస్తేనే పడదు. అందరం ఒకే ఇంటిలో ఉంటే మాటా, మాటా అనుకోవడం వాదనలకు దిగడం తప్పడం లేదు. అందుకని స్వంతంగా ఒక ఇల్లు కొనుకుని ప్రత్యేకంగా కాపురం పెట్టాము. నేను ఎంత త్యాగం చేసినా నా భర్త దృష్టిలో పని పాట చేతకాని దానిని. ప్రతి చిన్న విషయానికి విమర్శించడం ఆయనకు అలవాటు ఒక వేళ నేను జవాబు చెప్పడానిక ప్రయత్నం చేస్తే అది వాదనకు దారితీస్తుంది. ఒక్కోసారి ఆయన చేతిలో దెబ్బలు తిని మూలకూర్చుని ఏడవవలసి వస్తోంది. ఆయన ఒత్తిడి నాపై చూపుతుంటారు. గత ఏడాది కాలంగా మా మధ్య శారీరక సంబంధాలు కూడ తగ్గిపోయాయి. ప్రేమ, అనురాగం, సుఖం, శాంతిని వెతుకుంటూ నిరాశ నిస్పృహ మధ్య బ్రతుకుతున్నాను. ఈ దశలో నా భర్తను మార్చుకునే మార్గం చెప్పండి. - ఒక సోదరి, నెల్లూరు.



**జబాబు :** అమ్మా మీ సమస్య అర్థం చేసుకున్నాను. మీరు ఇద్దరు కొంత ఆవేశపరులు అనిపిస్తోంది. మీ మధ్య సఖ్యత కొరవడినట్టు భావించాలి. ఆయన ఒత్తిడి మీ మీద చూపుతున్నారు. మీరు మీ అసహనాన్ని ఆయనపై చూపుతున్నారు సహనం, ఓర్పు వహించడం కంటే వాదించి, మాట నెగ్గించుకునే ప్రయత్నం చేస్తున్నారు అనిపిస్తోంది వాదనలో గెలిస్తే ఎదుటి వారిని కోల్పోతాము. అలా కాకుండా ఒకరిని ఒకరు అర్థం చేసుకుని చర్చించుకుంటే సఖ్యత పెరుగుతుంది. కాబట్టి వాదించడం మానండి. ఆయనలో మార్పు కోరుకోవడం కంటే ముందు మీరు మారండి. ఇద్దరు పిల్లలు ఉన్నారు కాబట్టి వారిపై దృష్టిపెట్టండి మీ వారు ఒత్తిడికి గురయ్యే అంశాలను గుర్తించండి. వాటి నుంచి ఉపశమనం కల్పించే మార్గాలు చూడండి. ఆయన నుంచి మీరు కోరుకునే ప్రేమ అనురాగం ప్రదర్శించండి. ఓర్పుతో నేర్పుగా ఆయన మనసు గెలవండి. ఇంటిని స్వర్గంగా మార్చుకోండి. ముందు ఆయన ప్రవర్తన, లక్ష్యాలు, దృక్పథం పట్ల అవగాహన పెంచుకోండి. ఆయన కోసం సమయం కేటాయించండి. సఖ్యతగా మాట్లాడండి. ఆదరించి అక్కున చేర్చుకోండి. ఆయన పిల్లలతో కలిసి గుళ్ళు, గోపురాలు, సినిమాలు, షికార్లుకు వెళ్ళడానికి ప్రయత్నించండి. ఆయనలో సరైనా లోపాలు ఉంటే క్షమించి, సహించండి. ఆయనలో తప్పక మార్పు వస్తుంది. అవిసరమైతే ఇద్దరు కలిసి కౌన్సెలింగ్ తీసుకోండి.


వ్యథ

# ఇల్లు మారుతున్నారా జాగ్రత్త !



**ఉద్యోగం కోసమో**, పిల్లలను మంచి స్కూల్లో వేయాలనో కారణాలేమైనా ఉన్న ఇంటిని వదిలేసి కొత ఇంట్లోకి మారే తల్లిదండ్రులు చాలామందే ఉన్నారు. అయితే, ఆ ఆలోచన మన పిల్లల మానసిక ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపిస్తుందని తెలుసా! పిల్లల బాల్యంలో కనుక.. తరచూ ఇళ్లు మారుతోంటే పెద్దయ్యాక వాళ్ల కుంగుబాటు బారినపడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని తాజాగా యూనివర్సిటీ ఆఫ్ ప్లైమౌత్ చేసిన పరిశోధనలు చెబుతున్నాయి. ఇందులో భాగంగా డెన్మార్క్‌లో 1981 నుంచి 2001 వరకూ జన్మించిన పదిలక్షల మందిని ఎంపికచేసుకుని వారి మొదటి 15 ఏళ్ల జీవితాన్ని పరిశీలించారు. వారికే పెద్దయ్యాక తిరిగి పరీక్షిస్తే, అందులో 35వేల మందికి పైగా డిప్రెషన్ బారిన పడినట్లు గుర్తించారు. ముఖ్యంగా 10 నుంచి 15 ఏళ్ల మధ్యలో ఒక్కసారి నివాసం మారిన వారిలో 41 శాతం కుంగుబాటుకు గురవగా, రెండు లేదా అంతకంటే ఎక్కువసార్లు మారిన వారిలో ఆ రిస్క్ 61 శాతానికి పెరిగిదట. ఇది దుర్భర జీవన పరిస్థితులు ఎదుర్కొనే పిల్లల్లో ఉన్న కుంగుబాటు శాతం కంటే అధికమట. ఇక వృత్తిరీత్యా అనేక ప్రాంతాలు మారాల్సి వచ్చే మిలిటరీ తల్లిదండ్రులూ పిల్లల మీద అత్యంత శ్రద్ధ చూపించాలంటున్నారు పరిశోధకులు. నిజానికి మానసిక అనారోగ్యాలకు కారణాలు అనేకం ఉన్నప్పటికీ, పెరిగే వయసులో పదేపదే వాతావరణాన్ని మార్చడమూ ఒక కారణమవుతుందంటున్నారు పరిశోధకులు. ఆటలూ, రకరకాల యాక్టివిటీలతో అప్పుడప్పుడే స్కూల్లో తోటి విద్యార్థులతో స్నేహ బంధాలు ఏర్పరచుకోవడంతో పాటు చుట్టూ ఉండే వాతావణానికీ అలవాటు పడుతుంటారు. ఇలాంటప్పుడు మన తరచూ నివాస ప్రాంతాన్ని మారుస్తుంటే వాళ్ల ఎదుగుదలకు అంతరాయం కలుగుతుంటుంది. కాబట్టి, పిల్లలకు చిన్నతనంలో స్థిరమైన బాల్యాన్ని అందించాల్సిన అవసరం ఉందని చెబుతున్నారు పరిశోధకులు.

# ఇంటింటికి సాయి



**సాయి సచ్చరిత్ర** పారాయణంతోనే సాయి సాహిత్యం సంపూర్ణం కాదు. సాయిపై భక్తి భావాన్ని అంకురింప చేయాలని, విస్తరింప చేయాలని, ఏకత్వాన్ని గ్రహించాలని అనేక ప్రక్రియలు ముందుకు వచ్చాయి. అందులో ఒకటి 'సాయి లీల' పత్రిక. ఇది అనేక విధాలుగా సాయి భక్తిని పెంపొందింపచేసింది. అలనాటి నుండి ఎందరో సంపాదకులు ఆ పత్రికను నడిపారు. అయితే మరాఠీ వారికే గాక ఇతరులకు అంటే ఆంగ్లము వచ్చిన వారి కోసం కూడా ఆ పత్రికను ప్రత్యేకంగా నడిపించి విశ్వ విఖ్యాతిని తెచ్చిన సంపాదకుడు శ్రీ డి.డి. పరుచూరి. ఏప్రిల్ 1973 నుండి ఆంగ్ల, హిందీ సాయిలీలను ప్రచురించారు ఆయన విశేష శీర్షికలతో. వృత్తి రీత్యా ఆయన గణిత శాస్త్రంలో ఆచార్యుడు. ప్రవృత్తి రీత్యా అధ్యాత్మికుడు, సాయి భక్తుడు. అనేక భజన గీతాలను సాయిపై వ్రాసి విఖ్యాతుడైనాడు. వయసు వచ్చిన వారికి, వయోవృద్ధులకు మాత్రమే కాదు. చిన్న పిల్లల సైతం సాయి లీలా మహత్యాన్ని గ్రహించి ముగ్ధులవ్వాలని ఆయన తపన. అందుకే ఆయన మరాఠీలో మూలాంచే సాయిబాబా అనే గ్రంథాన్ని తన మాతృ భాషలో రచించటమే కాక, ఆంగ్లములో 'చిల్డ్రన్స్ సాయిబాబా' రచించారు. ఇది అనేక భాషలలో (తెలుగులో సైతం)నికి అనువాదమైంది. సాయిబాబాను ఈయన తనదైన అరుదైన కోణం నుండి చూపారు.
**ఉదాహరణ:** రామదాసు, మార్క్సుల బోధలు శివాజీ, లెనిన్‌లను ప్రభావితం చేశాయి. తద్వారా ప్రజల జీవిత విధానాల్లో ఎన్నో మార్పులు వచ్చాయి. ఒక విధంగా బాబా కూడా ప్రజలలో చైతన్యం తెచ్చిన వారే. ఎన్నో పూర్వపు తత్వాల సజీవరూపంగా బాబా అవతరించారు. అంటే తమ జీవితం ద్వారాకొన్ని ధర్మాలకు ఆయన దారి చూపారు. ఎవరికి వారుతమ ఆలోచనలను అటువైపు మళ్ళించి సాయి తత్వ బోధను మరింత విస్తృతం చేతురు గాక. సాయి బాబా ఎన్నడూ ఎవరికి బోధింప ప్రయత్నించలేదు. నీతులు, నియమాలు చెప్పలేదు. వేల పుస్తకాల్లోని తత్వం కన్నా బాబా జీవిత విధానం ఎందరెందరినో ప్రభావితం చేసిందని చెప్పవచ్చునని పరుచూరి గారి అభిప్రాయం. ఆయన జూన్1, 1973న సాయిలో ఐక్యం అయ్యారు. ఆ సంపాదకునికి వందనాలు.

- యం.పి.సాయినాథ్

ఆధ్యాత్మికం

# ఒలింపిక్స్‌లో భారత్ జోరు




## పతకానికి అడుగు దూరంలో బాక్సర్ లవ్లీనా
## బ్యాడ్మింటన్‌లో ప్రీక్వార్టర్స్‌కు సింధు, లక్ష్యసేన్
## టేబుల్ టెన్నిస్‌లో శ్రీజ సంచలనం
## ఎయిర్ రైఫిల్‌లో ఫైనల్‌కు స్వప్నిల్

**ఢిల్లీ:** ప్యారిస్ ఒలింపిక్స్-2024లో భారత్ అథ్లెట్లు విజృంభిస్తున్నారు. వివిధ విభాగాల్లో తమ సత్తా చాటుతూ ఒక్కో మెట్టు ఎక్కుతూ పతకాల సాధన దిశగా ముందుకు దూసుకు వెళుతున్నారు. ఒలింపిక్స్ 5వ రోజు బుధవారం నాడు వివిధ విభాగాల్లో జరిగిన పోటీల్లో భారత్ క్రీడాకారులు అదరగొట్టారు. ఇందులో భాగంగా భారత్ మహిళా బాక్సర్ లవ్లీనా బొర్గొహెయిన్ ప్రత్యర్థులను పంచ్‌లతో మట్టి కరిపిస్తోంది. మహిళల 75 కేజీల విభాగంలో తన నార్వేకు చెందిన ప్రత్యర్థిని ముష్టిఘాతాలతో ఉక్కిరిబిక్కిరి చేసి క్వార్టర్ ఫైనల్‌కు చేరుకుంది. దీంతో రెండో విభాగంలో ఒలింపిక్ పతకానికి అడుగు దూరంలో నిలిచింది. రౌండ్ ఆఫ్‌లో భాగంగా బుధవారం నాటి మ్యాచ్‌లో లవ్లీనా నార్వే బాక్సర్ సునివ హక్షప్సా టడ్‌తో తలపడింది. ఆది నుండి ప్రత్యర్థిపై పంచుల వర్షం కురిపించింది. ఐదు రౌండ్లలోనూ 10 కి 9 పాయింట్లు చొప్పున సంపాదించింది.

ఈ క్రమంలో 5-0తో సునివను చిత్తు చేసి క్వార్టర్ ఫైనల్‌కు దూసుకెళ్లింది. తదుపరి బౌట్‌లో లవ్లీనా చైనాకు చెందిన లీ కియాన్‌తో అగస్టు 4వ తేదీన పోటీ పడనుంది. ఇక ఈ బౌట్‌లో గెలిస్తే సెమీ ఫైనల్స్‌కు చేరుకుంటుంది. అయితే నిబంధనల ప్రకారం సెమీస్ చేరుకోవాలంటే చాలు లవ్లీనా కనీసం కాంస్య పతకం ఖాయమవుతుంది. సెమీస్ చేరిన ఇద్దరు బాక్సర్లకు మరో మ్యాచ్ ఫలితంతో సంబంధం లేకుండా పతకం ఖాయమవుతుంది. బాక్సింగ్‌లో మూడో స్థానం కోసం పోటీ పడితే ప్రాణాల మీదకు వచ్చే అవకాశం ఉందని భావించిన ఒలింపిక్స్ నిర్వహకులు ఆ పోటీని రద్దు చేసి సెమీస్ చేరిన ఇద్దరికి కాంస్యాలు ఇస్తారు. దీంతో లవ్లీనా క్వార్టర్ ఫైనల్స్‌లో గెలిస్తే పతకం సాధించిన బాక్సర్‌గా రికార్డు సృష్టిస్తుంది.

**బ్యాడ్మింటన్‌లో భారత్ అథ్లెట్ల దూకుడు**

బ్యాడ్మింటన్‌లో భారత్ అథ్లెట్లు దూకుడు ప్రదర్శిస్తున్నారు. బ్యాడ్మింటన్ మహిళల సింగిల్స్‌లో పివీ సింధు ప్రీక్వార్టర్స్‌కు చేరగా, పురుషుల సింగిల్స్‌లో లక్ష్యసేన్ సైతం రౌండ్ ఆఫ్ 16కు అర్హత సాధించాడు. బుధవారం నాటి మ్యాచ్‌లో మహిళల సింగిల్స్ విభాగంలో గ్రూప్ ఎమ్ టాపర్‌గా రౌండ్ ఆఫ్ 16లో అడుగుపెట్టింది. గ్రూప్ దశలో జరిగిన ఈ మ్యాచ్‌లో ఎస్టోనియాకు చెందిన షట్లర్ క్రిస్టిన్ కౌటాను 21-5, 21-10తో ఓడించి ప్రీక్వార్టర్స్‌కు అర్హత సాధించింది. తొలి నుండీ ప్రత్యర్థిపై ఒత్తిడి పెంచుతూ ఆడుతూ పాడుతూ సింధు గెలుపొందింది ఏకపక్షంగా సాగిన ఈ మ్యాచ్ కేవలం 34 నిముషాల్లోనే ముగిసిపోవడం విశేషం. ఈ ప్రీక్వార్టర్స్‌లో గురువారం సింధు గ్రూప్ ఎన్ టాపర్, చైనాకు చెందిన హి బింగో జియావోను ఎదుర్కోనుంది. ఇక పురుషుల సింగిల్స్‌లో ఇండోనేషియా షట్లర్, మూడో సీడ్ జొనాథన్ క్రిస్టీని 21-18, 21-12తో ఓడించి లక్ష్యసేన్ ప్రీక్వార్టర్స్‌లో అడుగు పెట్టాడు. ఆరంభంలో క్రిస్టీ ఆధిపత్యం కనపరచినా, రెండో సెట్‌లో అన్‌సీడెడ్ లక్ష్యసేన్ ఊహించని రీతిలో తిరిగి పుంజుకున్నాడు. వరల్డ్ నంబర్ 3 క్రిస్టీపై పై చేయి సాధించిన 22 ఏళ్ల లక్ష్యసేన్‌కు ఇవే తొలి ఒలింపిక్స్ కావడం గమనార్హం.

**టేబుల్ టెన్నిస్‌లో చాటుతున్న శ్రీజ**

మరోవైపు ఉమెన్స్ టేబుల్ టెన్నిస్ సింగిల్స్ తెలుగు అమ్మాయి ఆకుల శ్రీజ సంచలనాలకు కేంద్ర బిందువు అవుతోంది. టేబుల్ టెన్నిస్ సింగిల్స్‌లో ప్రత్యర్థిని ముప్పుతిప్పలు పెట్టి రౌండ్ ఆఫ్ 16లోకి అడుగుపెట్టింది. విశ్వక్రీడల్లో పాల్గొన్న తొలి ప్రయత్నంలోనే ప్రీక్వార్టర్స్ చేరిన ప్లేయర్‌గా నిలిచింది. బుధవారం నాటి మ్యాచ్‌లో వరల్డ్ నంబర్ 16 శ్రీజ సింగపూర్‌కు చెందిన జియాన్ జెంగ్‌తో తలపడింది. తొలి గేమ్‌లో శ్రీజ వెనుకబడినా, ఆ తర్వాత అదరగొట్టింది ప్రత్యర్థిని 9-11, 12-10, 11-4, 11-5, 10-12, 12-10తో ఓడించి ప్రీక్వార్టర్స్ ఫైనల్‌కు దూసుకువెళ్లింది ఇక భారత్ నుండి మరో టేబుల్ టెన్నిస్ ప్లేయర్ మనికా బత్రా ఇప్పటికే ప్రీక్వార్టర్స్‌కు చేరుకున్న విషయం తెలిసిందే.

**రైఫిల్‌లో ఫైనల్‌కు స్వప్నిల్**

ఎయిర్ రైఫిల్ పోటీల్లో భారత్ షూటర్ స్వప్నిల్ కుసాలే పతకం సాధించే పట్టుదలతో వ్యూహాత్మకంగా ముందుకు దూసుకెళుతున్నాడు. ఈ నేపథ్యంలోనే 50 మీటర్ల ఎయిర్ రైఫిల్ 3 పొజిషన్స్‌లో స్వప్నిల్ ఫైనల్‌కు చేరుకున్నాడు. టాప్-8లో స్థానం సంపాదించాడు. మొత్తంగా 590 పాయింట్లు స్కోరు చేసి ఏడో స్థానంలో నిలిచాడు. తద్వారా మెడల్ ఈవెంటకు అర్హత సాధించాడు. ఇదే ఈవెంట్లో మరో భారత్ షూటర్ ఐశ్వరీ ప్రతాప్ సింగ్ మాత్రం ఈ అడ్డంకిని అధిగమించలేక ఫైనల్ రేసు నుంది నిష్క్రమించాడు.

**వివిధ విభాగాల్లో ముందంజలో భారత్ అథ్లెట్లు**

కాగా హాకీ క్రీడల్లో భారత పురుషుల జట్టు క్వార్టర్ ఫైనల్స్‌కు చేరింది. బెల్జియంపై ఆస్ట్రేలియా విజయంతో భారత్ బెర్తు ఖరారు చేసుకుంది. ఇక ట్రాప్ షూటింగ్‌లో రాజేశ్వరీ కుమారి, శ్రేయాన్షి సింగ్ భారత్‌ను నిరాశ పరిచారు. సింగిల్స్ విభాగంలో క్వాలిఫికేషన్‌లో షూటర్లు విఫలం అయ్యారు. రాజేశ్వరీ 22వ స్థానానికి, శ్రేయాన్షి 23వ స్థానానికి పరిమితం అయ్యారు. అలాగే ఆర్చరీలో దిపికా కుమారికి వరుసగా రెండో విజయం దక్కింది. అర్చరీ సింగిల్స్‌లో రౌండ్ 16కు దూసుకెళ్లింది. రౌండ్ 32లో క్వింటీరోషిన్‌పై 6-2తో విజయం సాధించింది. దీపిక అగస్టు 3వ తేదీన రౌండ్ 16 ఆడనుంది.




# విక్టరీ ప్లేయర్లకు నో ఔట్
## బెంగళూరు టీమ్‌లో 5 గురు రిటైనర్లు
## వీరిపైనే రాయల్ ఛాలెంజర్స్ గురి

**ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2025కు సంబంధించి త్వరలో వేలం జరిపేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇదే సమయంలో ఫ్రాంచైజీలు తమ టీమ్‌లో ఎవరిని వదులు కోవాలా లేక ఉంచుకోవాలనే దానిపై దృష్టిసారించాయి. మొదటి సీజను నుండి రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు ఫ్రాంచైజీ ఇండియన్ ప్రీమియర్ మెగా లీగ్‌లో భాగంగా ఉంది. కానీ ఇప్పటి వరకూ రాయల్ ఛాలెంజర్స్ జట్టు ఐపీఎల్ ట్రోఫీని మాత్రం సాధించ లేకపోయింది. అయినప్పటికీ ఈ జట్టుకు బలమై అభిమానుల సంఖ్య ఉంది. రానున్న ఐపీఎల్ 18వ సీజనుకు గాను మెగా వేలానికి సంబంధించి భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు కీలక నిర్ణయాలు తీసుకోనుంది. ఇందుకు అనుగుణంగానే ఈ వేలానికి ముందే ఫ్రాంచైజీలు తమ తమ జట్లలోని ఐదుగురు ప్లేయర్లను అంటిపెట్టుకునే ఛాన్స్ రానుంది. ఇందులో భాగంగా రాయల్ ఛాలెంజర్స్ ఫ్రాంచైజీ తమ టీమ్‌లోని కీలక ప్లేయర్లను రిటైన్ (ఉంచుకోవడం) చేసేందుకు ఆలోచన చేస్తోంది. రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు ఫ్రాంచైజీ తమ అత్యంత ముఖ్యమైన ఆటగాళ్లను నిలబెట్టుకునేందుకే ప్రాధాన్యతన నిస్తోంది. వీరిలో వెటరన్ బ్యాట్స్‌మెన్ విరాట్ కోహ్లీ ఐపీఎల్ మొదటి సీజన్ నుండి రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరుతో అనుబంధం కలిగి ఉన్నాడు. ఐపీఎల్-2025 మెగా వేలానికి ముందుకు అతనిని వదులుకునేందుకు ఏ మాత్రం ఇష్టపడడం లేదు. అతను ఐపీఎల్ చరిత్రలో పెద్ద ఆటగాళ్లలో ఒకడిగా పేరుగాంచాడు. అత్యధిక పరుగులు చేసిన పరంగా కూడా మొదటి స్థానంలో ఉన్నాడు. అలాగే ఈ జాబితాలో రెండో పేరు యువ తుఫాన్ బ్యాట్స్‌మెన్ రజత్ పాటిదార్. ఐపీఎల్ చివరి సీజన్‌లో అతడు అదరగొట్టే ప్రదర్శన చేశాడు. రజత్ 15మ్యాచ్‌ల్లో 30.38 సగటుతో 395 పరుగులు చేశాడు. ఇందులో ఐదు అర్థ సెంచరీ ఇన్నింగ్స్‌లు ఉన్నాయి. రాబోయే సీజన్‌లో పాటిదార్ జట్టుకు ఉపయోగకరమైన బ్యాట్స్‌మెన్ పాత్రను పోషిస్తాడనే బలమైన నమ్మకంతో ఈ ఫ్రాంచైజీ ఉంది. ఇక మహ్మద్ సిరాజ్ 2018 నుండి రాయల్ ఛాలెంజర్స్ ఫ్రాంచైజీలో భాగమైన కీలక ఆటగాళ్లలో ఒకడిగా ఉన్నాడు. ఐపీఎల్ 2024 సీజన్‌లో సిరాజ్ తన జట్టు తరపున ఎక్కువ వికెట్లు తీయలేకపోయినప్పటికీ, అతని సామర్థ్యంపై ఫ్రాంచైజీ పూర్తి నమ్మకంతో ఉంది. దీంతో సిరాజ్ జట్టులోనే ఉంచాలని భావిస్తోంది. కాగా స్టార్ ఆల్ రౌండర్ విల్ జాక్వెస్ గత సీజన్‌లో రాయల్ ఛాలెంజర్స్ తరపున ఐపీఎల్‌లో అరంగేట్రం చేశాడు. అతను తన అద్భుతమైన ఆల రౌండ్ ప్రదర్శన ద్వారా అందరి నమ్మకాలను నిలబెట్టాడు. బెంగుళూరు జట్టు ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించడంలోనూ జాక్వెస్ ముఖ్యమైన పాత్ర పోషించాడు. ఆర్సీబీ రిటైన్ చేసిన ఆటగాళ్ల జాబతాలో కచ్చితంగా జాక్వెస్ కూడా చేరనున్నాడు. ఇక ఆస్ట్రేలియాకు చెందిన ప్రముఖ ఆల్ రౌండర్ కామెరాన్ గ్రీన్‌ను వదులు కునే విషయంలో రాయల్ ఛాలెంజర్స్ తప్పు చేయదు. ఐపీఎల్ 2024 ప్రారంభానికి ముందు, ఫ్రాంచైజీ అతనిని ముంబై ఇండియన్స్‌కు భారీ మొత్తాన్ని ట్రేడ్ చేసింది. దీంతో అతడిని కూడా జట్టులో ఉంచుకునేందుకు రాయల్ ఛాలెంజర్స్ ఫ్రాంచైజీ ఆసక్తి కనపరుస్తోంది.

## టాప్ ర్యాంకింగ్స్‌లో దీప్తి, స్మృతి



**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) టీ 20కి సంబంధించిన బౌలర్ ర్యాంకింగ్స్‌లో దీప్తి శర్మ మూడో స్థానాన్ని నిలుపుకోగా, రేణుకా సింగ్ 722 పాయింట్లుతో నాలుగు స్థానాలు ఎగబాకి ఐదో స్థానానికి చేరుకుంది. ఈ జాబితాలో ఇంగ్లీష్ స్పిన్నర్ సోఫీ ఎక్లెస్టోన్ 772 పాయింట్లతో అగ్ర స్థానంలో ఉంది. ఇక టీ 20 టోర్నీ బ్యాటర్ ర్యాంకింగ్స్‌లో భారత్ మహిళా బ్యటర్ స్మృతి మంధాన టాప్‌లోకి దూసుకొచ్చింది. ర్యాంకింగ్స్ జాబతాలో టాప్-4లోకి చేరుకుంది. ఇటీవల జరిగిన మ్యాచ్‌ల్లో అద్భుత ప్రతిభను కనపరచినందుకు గాను బ్యాటర్స్ ర్యాంకింగ్స్ జాబితాలో 743 పాయింట్లతో నాలుగో స్థానంలో నిలిచింది. ఈ జాబితాలో ఆస్ట్రేలియా బ్యాటర్ బెత్ మూనీ 769 పాయింట్లతో అగ్ర స్థానంలో ఉండగా, అదే దేశానికి చెందిన తహ్లియా మెక్ గ్రాత్ 762 పాయింట్లతో రెండో స్థానంలోను, వెస్టిండీస్ బ్యాటర్ హేలీ మాథ్యూస్ 746 పాయింట్లతో మూడో స్థానంలో కొనసాగుతున్నారు. కాగా ఇటీవల ముగిసిన మహిళల ఆసియా కప్‌లో టీమిండియా టైటిల్ పోరులో పరాజయం పాలైనా, పలువురు తమ సత్తా చూపించారు. వీరిలో ఒకరైన మంధాన అద్భుతంగా రాణించింది. టోర్నీ మొత్తం 5 ఇన్నింగ్స్‌లలో 57.67 సగటు, 137.3 స్ట్రైట్ రేట్‌తో 173 పరుగులు చేసింది. తద్వారా ఒక స్థానం మెరుగు పరుచుకుని నాల్గవ స్థానానికి ఎగబాకింది. మరోవైపు వన్డే ర్యాంకింగ్స్‌లోనూ మంధాన నాలుగో స్థానంలో కొనసాగుతోంది.

# వాణిజ్యం

## జీవిత, వైద్య బీమాలపై జిఎస్‌టిని ఎత్తివేయండి: గడ్కరీ

**న్యూఢిల్లీ, జులై 31:** జీవిత, వైద్య బీమా ప్రీమియంలపై 18 శాతం వస్తు సేవల పన్ను (జిఎస్‌టి)ని ఉపసంహరించుకోవాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ కోరారు. నాగ్‌పూర్ డివిజనల్ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ నుంచి గడ్కరీకి జిఎస్‌టికి సంబంధించి విజ్ఞప్తులు వచ్చాయి. కుటుంబానికి కొంత రక్షణ కల్పించడానికి ఉద్దేశించిన జీవిత బీమా ప్రీమియంలపై పన్ను విధించకూడదని యూనియన్ గడ్కరీని కోరింది. అదేవిధంగా వైద్య బీమా ప్రీమియంపై 18శాతం జిఎస్‌టి సామాజికంగా అవసరమైన ఈ విభాగం వ్యాపార వృద్ధికి ప్రతిబంధకంగా ఉంటుందని వారు అన్నారు. దీంతో ఈ సమస్యలను ప్రస్తావిస్తూ, నితిన్ గడ్కరీ ఆర్థిక మంత్రికి లేఖ రాశారు. తనను కలిసిన యూనియన్ నాయకులు సీనియర్ సిటిజన్లకు ఇబ్బందికరంగా మారిన కొన్ని నిబంధనలను కూడా మార్చాలని కోరినట్లు ఆయన తెలిపారు. జీవిత, వైద్య బీమా ప్రీమియంపై జిఎస్‌టి చెల్లించడం సీనియర్ సిటిజన్లకు సవాలుతో కూడుకున్నదని, జీవిత బీమా ద్వారా సేవింగ్స్‌కు డిఫరెన్షియల్ ట్రీట్‌మెంట్, హెల్త్ ఇన్సూరెన్స్ ప్రీమియం కోసం ఐటి మినహాయింపును తిరిగి ప్రవేశపెట్టడంతో పాటు ప్రభుత్వ రంగ సాధారణ బీమా కంపెనీల ఏకీకరణ అంశాన్ని కూడా యూనియన్ లేవనెత్తిందని నితిన్ గడ్కరీ పేర్కొన్నారు. అయితే ఆరోగ్య బీమా ప్రీమియంలపై జిఎస్‌టిని పునఃపరిశీలించాలని నిర్మలా సీతారామన్‌ను అభ్యర్థించడం ఇదే మొదటిసారి కాదు. వ్యక్తిగత ఆరోగ్య పాలసీలపై జిఎస్‌టిని 18శాతం నుంచి 5శాతానికి తగ్గించాలని ఈ యేడాది జూన్‌లో కాన్ఫెడరేషన్ ఆఫ్ జనరల్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ అసోసియేషన్స్ ఆఫ్ ఇండియా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. కానీ తాజాగా ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో ఎలాంటి ఉపశమనం లభించలేదు.



## మంగళం ఇన్‌ఫ్రా లిస్టింగ్ జోష్

**ముంబై, జులై 31:** దేశీయ స్టాక్‌మార్కెట్లో మంగళం ఇన్‌ఫ్రా అండ్ ఇంజినీరింగ్ కంపెనీ ఐపిఒ ఇన్వెస్టర్ల ఆదరణతో బంపర్ లిస్టింగ్ నమోదు చేసింది. వాస్తవానికి చిన్న కంపెనీ అయినప్పటికీ, మార్కెట్లో బుధవారం గొప్ప లిస్టింగ్ నమోదు చేసింది. మంగళం ఇన్‌ఫ్రా అండ్ ఇంజినీరింగ్ షేర్లు 90శాతం ప్రీమియంతో రూ.106.40 వద్ద జాబితా అయ్యాయి. వాస్తవానికి కంపెనీ షేర్లను ఇష్యూసమయంలో ఒక్కోటి రూ.56 వద్ద లిస్టింగ్ చేసింది. రిటైల్ ఇన్వెస్టర్లు దరఖాస్తు చేసుకునేందుకు జులై 24, 2024 నుంచి తెరుచుకున్న ఐపిఒ జులై 26 వరకు సబ్‌స్క్రిప్షన్ కోసం తెరిచి ఉంది. మంగళంఇన్‌ఫ్రా అండ్ ఇంజినీరింగ్ పబ్లిక్ ఇష్యూ ప్రస్తుత ఐపిఒ ద్వారా దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి రూ.27.62 కోట్లను విజయవంతంగా సమీకరించింది. లిస్టింగ్ తర్వాత కంపెనీ షేర్లు 5శాతం అప్పర్ సర్క్యూట్ తాకడంతో షేర్లు రూ.111.70 ధరను అందుకున్నాయి. దీంతో ఇన్వెస్టర్ల సొమ్ము తొలిరోజే రెండింతలు అయింది. వాస్తవానికి 2010లో స్థాపించబడిన కంపెనీ దేశంలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టులను నిర్వహించడానికి కంపెనీ సహాయం చేస్తుంది. అలాగే కంపెనీ డిజైన్, ఇంజినీరింగ్, ప్రొక్యూర్‌మెంట్, నిర్మాణం అండ్ ఇంటిగ్రేటెడ్ ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ సేవలను అందిస్తోంది. మంగళం ఇన్‌ఫ్రా అండ్ ఇంజినీరింగ్ ఐపిఒ మొత్తం 394.42 సార్లు సబ్‌స్క్రైబ్ చేయబడింది. ఈ క్రమంలో




రిటైల్ ఇన్వెస్టర్ల కోటా 371.72, నాన్-ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్స్ విభాగంలో 756.73 సార్లు, క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ కొనుగోలుదారుల కోటా 163.04 రెట్లు సబ్‌స్క్రైబ్ చేయబడింది. ప్రస్తుతం కంపెనీకి యోగేంద్ర కుమార్ సింగ్, అజయ్ వర్మ, నిషా సింగ్, సీమా వర్మ ప్రమోటర్లుగా కొనసాగుతున్నారు. కంపెనీ తాజా ఐపిఒ నుంచి సేకరించిన నిధులను వర్కింగ్ కేపిటల్ అవసరాలతో పాటు సాధారణ కార్పొరేట్ ప్రయోజనాలకు వినియోగించాలని నిర్ణయించింది.

## వివో వాటా విక్రయానికి బ్రేక్!

**ముంబై, జులై 31:** దేశీయంగా తన వాటాను టాటా గ్రూపునకు విక్రయించాలని భావించిన చైనా మొబైల్ తయారీ కంపెనీ వివో ఆశలపై ఆపిల్ నీళ్లు చల్లింది. వాటాలు కొనుగోలుకు టాటా గ్రూప్ సుముఖత వ్యక్తం చేసినప్పటికీ, ఆ సంస్థ వ్యాపార భాగస్వామి ఆపిల్ మాత్రం సానుకూలంగా లేదు. దీంతో ఈ డీల్ నిలిచిపోయిందని సంబంధిత వర్గాలు తెలిపాయి. దేశీయ కార్యకలాపాలను టాటాలకు అప్పగించి ప్రభుత్వ ఒత్తిళ్ల నుంచి బయటపడదామని భావించిన వివోకు ఆశాభంగం ఎదురైంది. చాలా యేళ్లుగా దేశీయంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న వివో, వీటిల్లో 51శాతం వాటాను టాటా గ్రూప్‌నకు విక్రయించాలని నిర్ణయించింది. తద్వారా తన కార్యకలాపాలకు దేశీ టచ్ ఇవ్వాలని భావించింది. ఇందులో భాగంగా టాటాగ్రూప్‌తో చర్చలు జరిపింది. ప్రస్తుతం ఐఫోన్లను తయారు చేస్తున్న టాటా గ్రూప్‌నకు ఆపిల్ వ్యాపార భాగస్వామిగా ఉంది. ఈ డీల్ పట్ల ఆ సంస్థ సానుకూలంగా లేకపోవడంతో టాటా గ్రూప్‌నకు తన ప్రయత్నాలను విరమించుకుందని సంబంధిత వర్గాలను ఉటంకిస్తూ ఓ కథనం వెలువడింది. స్మార్ట్‌ఫోన్ మార్కెట్లో ఆపిల్‌కు వివో కూడా ఓ పోటీదారుగా ఉండడమే దీనికి కారణమని తెలుస్తోంది. ఇప్పటికైతే ఈ డీల్ ముందుకెళ్లే సూచనలేవీ కనిపించడం లేదని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. చైనా నుంచి వచ్చే పెట్టుబడులపై కేంద్రం నుంచి ఆంక్షలు ఉన్నాయి. భారత్‌లో కార్యకలాపాలు నిర్వహణలో నిర్వహించడంలో ఆ దేశ కంపెనీలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. నియంత్రణ సంస్థల నుంచి విచారణల రూపంలో ఒత్తిళ్లు ఎదురవుతున్నాయి. దీంతో ఆయా కంపెనీలు దేశీయ సంస్థలకు తమ వాటాలను విక్రయించే యోచనలో ఉన్నాయి. తద్వారా 'మేకిన్ ఇండియా'లో భాగస్వామ్యం అవ్వడమే కాకుండా ఫండింగ్, వీసాలు పొందడమూ సులువు అవుతుంది. ఈ క్రమంలోనే ఎంజీ మోటార్ మాతృసంస్థ సియాక్ మోటార్ మెజారిటీ వాటాలను జెఎస్‌డబ్ల్యూ గ్రూపునకు విక్రయించాలని నిర్ణయించింది. వివో కూడా అదే తరహా ప్లాన్ చేసినప్పటికీ, ఆపిల్ రూపంలో బ్రేక్ పడింది. మరోవైపు తైవాన్‌కు చెందిన విస్ట్రన్ ఫ్యాక్టరీలను కొనుగోలు చేయడం ద్వారా దేశీయంగా ఐఫోన్ల తయారీతో పాటు ఆ ఫోన్లను విదేశాలకూ టాటా గ్రూప్ ఎగుమతి చేస్తోంది.




## శాంసంగ్ నికర లాభం 15% జంప్

**సియోల్, జులై 31:** ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ (ఏఐ) వేగంగా దూసుకొస్తుండడమే కాదు, ఆయా కంపెనీలకు కాసుల వర్షం కురిపిస్తోంది. అమెరికా చిప్ తయారీ కంపెనీ అయిన ఎన్విడియా దీనివల్ల భారీగా లబ్ధిపొందగా, ఇప్పుడు శాంసంగ్ వంతు వచ్చింది. దక్షిణ కొరియాకు చెందిన ఈ ఎలక్ట్రానిక్ దిగ్గజం ఈ యేడాది రెండో త్రైమాసికంలో ఏకంగా 15 రెట్ల (1500శాతం) లాభాన్ని నమోదు చేసింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీ అంతకంతకూ విస్తరిస్తున్న నేపథ్యంలో మెమొరీ చిప్‌లకు ఏర్పడిన డిమాండే ఇందుకు కారణం. స్మార్ట్‌ఫోన్ తయారీతో పాటు సెమీకండక్టర్ తయారీ దిగ్గజమైన శాంసంగ్ ఏప్రిల్-జూన్ త్రైమాసికానికి 10.4 లక్షల కోట్ల వోన్ల (దక్షిణ కొరియా కరెన్సీ) ఆపరేటింగ్ లాభాలను ప్రకటించింది. అమెరికా కరెన్సీలో 7.5 బిలియన్ డాలర్లు, మన దేశీయ కరెన్సీ విలువ ప్రకారం సుమారు 62 వేల కోట్ల రూపాయలు అన్నమాట. ఇక కంపెనీ ఏకీకృత ఆదాయం 23శాతం వృద్ధితో 74 లక్షల కోట్ల వోన్లకు పెరిగి నట్లు కంపెనీ పేర్కొంది. అనుకూల మార్కెట్ పరిస్థితులు, ఒఎల్ఇడి ప్యానెల్స్ విక్రయాలు భారీ లాభాల ప్రకటనకు కారణమని శాంసంగ్ పేర్కొంది. దీంతోపాటు ఏఐ మీద పెట్టుబడులు పెరుగుతుండడంతో హై బ్యాండ్‌విడ్త్ మెమొరీ, సాలిడ్ స్టేట్ డ్రైవ్స్‌కు మంచి డిమాండ్ కూడా మెరుగైన త్రైమాసిక ఫలితాలకు కారణమని శాంసంగ్ తెలిపింది.




## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జులై 31:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం లాభాల్లో ముగిసాయి. మారుతి సుజుకి, భారతీఎయిర్‌టెల్ వంటి షేర్ల అండతో సరికొత్త గరిష్టాల వద్ద స్థిరపడ్డాయి. అంతర్జాతీయ మార్కెట్ల సానుకూల సంకేతాలూ కలిసొచ్చాయి. బ్యాంకు ఆఫ్ జపాన్ వడ్డీరేట్లను పెంచగా, అమెరికా ఫెడ్ నిర్ణయాలు వెలువడనున్నాయి. సెన్సెక్స్ ఉదయం 81,655.90 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమై రోజంతా లాభాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 81,828. 04 పాయింట్ల వద్ద గరిష్టానికి చేరిన సూచి చివరికి 285.94 పాయింట్లు పెరిగి 81,741.34 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 93.85 పాయింట్లు పుంజుకొని 24,951.15 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.76గా ఉంది. ఎన్ఎస్ఇలో మారుతి సుజుకి, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, హెచ్‌డిఎఫ్‌సి లైఫ్, ఏసియన్ పెయింట్స్, ఎన్‌టిపిసి, ఎస్‌బిఐ లైఫ్, హిండాల్కో, అదానీ పోర్ట్స్, భారతీఎయిర్‌టెల్, హీరోమోటార్స్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, అదానీ ఎంటర్‌ప్రైజెస్, బజాజ్ ఆటో, ఐటిసి, సిప్లా, సన్‌ఫార్మా, టెక్ మహీంద్రా, ఒఎన్‌జిసి, టాటా స్టీల్, బిపిసిఎల్ వంటి కంపెనీల షేర్లు లాభాల్లో ముగిసాయి. బ్రిటానియా, డాక్టర్ రెడ్డీస్, అపోలో హాస్పిటల్స్, టాటా కన్జూమర్, రిలయన్స్ ఇండ స్ట్రీస్, గ్రాసిమ్‌ఇండియా, మహీంద్రాఅండ్‌మహీంద్రా, ఇన్ఫోసిస్, టాటా మోటార్స్, బజాజ్ ఫైనాన్స్, యాక్సిస్ బ్యాంకు, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎల్‌టిఐఎమ్, ఇండస్ ఇండ్ బ్యాంకు, విప్రో, టైటాన్ కంపెనీల షేర్లు నష్టాల్లో ముగిసాయి.





### ధర సవరింపు ప్రకటన

బీడీల ఉత్పత్తి వ్యయం గణనీయంగా పెరగడం కారణంగా 01-08-2024 నుండి బీడీల రేట్లు సవరించక తప్పలేదని ఇందుమూలముగా తెలియజేస్తున్నాము. ఈ క్రింది విధంగా ఉంటాయి.

| బ్యాగ్ రేటు (46,000 బీడీలు) (23 బీడీలు X 20 = 460) (460 X 100 = 46,000) | రూ.50,000/- | |
|---|---|---|
| పరిమాణం | 920 బీడీలు | 460 బీడీలు |
| టోకు అమ్మకం రేటు | రూ.900/-* | రూ.450/-* |
| చిల్లర రేటు | రూ.1,000/-* | రూ.500/-* |
| 23 బీడీల కట్ట రేటు | రూ.25/-* | |

*28% GST కలుపుకొని

మంగళూరు గణేష్ బీడీ వర్క్స్
ప్రధాన కార్యాలయం, వినోబా రోడ్, మైసూర్ - 570 005
ఫోన్: 0821-2420241, 2427172
ఇ-మెయిల్: customercare@mgbw501.com


Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.